Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 04 Issue No :04 | శుక్రవారం Friday | డిసెంబర్ 5, 2025 5 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-


Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## కోట్లల్లో పెట్టుబడులు.. లక్షల్లో ఉద్యోగాలు

### శంకుస్థాపన బాటలో సగానికి పైగా ఎంఓయూలు

- ప్రాసెస్ లోకి వచ్చిన రూ.7.69 కోట్ల పెట్టుబడులు
- 45 రోజుల్లోగా మెజార్టీ ఎంఓయూలు గ్రౌండింగ్ కావాలి
- డ్వాక్రా మహిళల ద్వారా పశువుల దాణా తయారీ పరిశ్రమలు
- క్వాంటం వ్యాలీకి సలహా మండలి నియమించండి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయి
- 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ. 20,444 కోట్ల పెట్టుబడులకు... 56,278 ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికి పైగా ఆమోద ప్రక్రియలోకి వచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం సచివాలయంలో 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది. ఇందులో రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు 13వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

అలాగే విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖ సంస్థలు పెద్దఎత్తున ఏపీకి వస్తున్నాయి.

2లో



## సుప్రీంకోర్టులో రాహుల్‌గాంధీకి ఉపశమనం

న్యూఢిల్లీ : భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

2లో..



## రైతులను నట్టేట ముంచిన ఘనత జగన్‌ది

- రైతులను నట్టేట ముంచిన ఘనత జగన్‌ది
- అడపాదడపా వచ్చి విమర్శలు చేయడం కాదు
- అసెంబ్లీకి రాని వ్యక్తికి ప్రభుత్వ పనులు ఎలా కనిపిస్తాయి
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : అబద్దాల కు అంబాసిడర్‌గా వైఎస్ జగన్ వ్యవహరిస్తు న్నారని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపణలు గుప్పించారు.. రైతులను ఎవరు ఆదుకున్నారో చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

2 పేజీలో..

## రైతుల పరిస్థితి చూస్తుంటే 'సేవ్ ఏపీ' అనాల్సి వస్తోంది

### వైసీపీ అధినేత వైఎస్ జగన్

- రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్న జగన్
- చంద్రబాబు ప్రభుత్వం ఉచిత పంటల బీమాను నీరుగార్చిందని విమర్శ
- ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు, గిట్టుబాటు ధరపై స్పష్టత లేదని మండిపాటు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో రైతుల పరిస్థితిని చూస్తుంటే 'సేవ్ ఆంధ్రప్రదేశ్' అనాల్సిన దుస్థితి నెలకొందని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయని, పండుగలా ఉండాల్సిన వ్యవసాయం దండగలా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందని జగన్ అన్నారు.

2 పేజీలో..



## నాయకుల ఐక్యతే రాష్ట్రాభివృద్ధికి మూలం

- 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంది
- వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం
- క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారుదాం
- చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉంటే కలిసి మాట్లాడుకుందాం
- చిత్తూరులో కూటమి పార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్

ప్రజాభూమి బ్యూరో - చిత్తూరు :

"వర్షించని మేఘం... శ్రమించని మేధావి" ఉన్నా, లేకపోయినా ఒక్కటే. అలాగే కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకురావాలనే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులు ప్రారంభించామని, ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించగలిగామని అన్నారు.

2 పేజీలో..

## తీవ్ర అల్పపీడనంగా బలహీనపడిన వాయుగుండం

### జిల్లాల్లో భారీ వర్షాలు

- తమిళనాడులో మరో రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగుతాయన్న ఐఎండీ
- నేడు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : నైరుతి బంగాళాఖాతంలోని వాయుగుండం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడి పశ్చిమ దిశగా కదులుతోందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. ఇది ఈ రోజు అల్పపీడనంగా బలహీనపడుతుందని వెల్లడించింది.ఈ ప్రభావంతో తమిళనా డులో మరో రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగుతాయని వెల్లడించింది.

- మిగతా 2లో..

## భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్...

- స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- ఢిల్లీ సమీపంలోని పాలం ఎయిర్ స్టేషన్‌లో దిగిన పుతిన్
- పుతిన్, మోదీ ఆత్మీయ ఆలింగనం
- 23వ వార్షిక శిఖరాగ్ర భేటీ భాగంగా సమావేశం కానున్న మోదీ, పుతిన్



న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల భారత పర్యటన నిమిత్తం నేడు సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. ఆయన పాలం ఎయిర్ స్టేషన్‌లో దిగగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. పుతిన్, మోదీ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ మన దేశానికి రావడం ఇదే తొలిసారి. ఇరుదేశాల 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ఇరువురు దేశాధినేతలు సమావేశం కానున్నారు. విమానాశ్రయంలో కళాకారుల నృత్యాలతో

2లో..



## ప్రపంచంలో మన కరెన్సీకి విలువ లేదు

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ : రూపాయి విలువ దిగజారింది. డాలర్‌తో పోలిస్తే మన రూపాయి విలువ 90కి పడిపోయింది. గురువారం ఉదయం ఆల్ టైమ్ కనిష్టస్థాయి 90.43కి చేరింది.

2 పేజీలో..



## రాష్ట్రాన్ని దివాళా తీయించిన జగన్ చిలకపలుకులు

- అసెంబ్లీకి వస్తే ఏం చేస్తున్నామో చర్చించే వారం
- జగన్ విమర్శలపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర


ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు.

వివరాలు 2లో..

## శ్రీవారి భక్తులకు అలర్ట్..

- వైకుంఠ ద్వార దర్శనాలపై టీటీడీ కీలక ప్రకటన
- డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు
- జనవరి 2-8 తేదీల కోటాకు సంబంధించి రూ.300 టికెట్లు నేడు విడుదల
- రేపు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు
- తొలి మూడు రోజులు సామాన్య భక్తులకు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా కేటాయింపు

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల : తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల కోసం ఎదురుచూస్తున్న భక్తులకు టీటీడీ కీలక సమాచారం ఇచ్చింది. ఈ ఏడాది డిసెంబర్ 30 నుంచి వచ్చే ఏడాది జనవరి 8 వరకు పది రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శన భాగ్యం కల్పించనున్నట్లు ప్రకటించింది.



ఇందులో భాగంగా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల ఆన్‌లైన్ కోటాను రేపు విడుదల చేయనుంది. జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. అలాగే శ్రీవాణి ట్రస్ట్ దాతలకు దర్శనం, వసతి గదుల కోటాను అదే రోజు ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

2లో

ప్రజాభూమి

శుక్రవారం, డిసెంబర్ 5, 2025



# సంపాదకీయం

## సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !



గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఏపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది.కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్నీప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకుల ను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్య ను హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు. గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తే వారే దీనిపై పోరాడుతారు. వారే సమాచారం ఇస్తారు. ఇక తెలంగాణలోనూ ఇటీవల ఈగిల్ టీమ్ దాడులు పెంచింది. పెద్ద ఎత్తున దాడులు చేస్తూనే ఉంది. ఇటీవల ఢిల్లీలో కూడా దాడులు చేసింది. అయినా మత్తు మాఫియాదే పైచేయి అవుతోంది. దీనిని కఠినంగా అణచివేయాలి. అందకు చిత్తశు ద్ధితో కృషి చేయాలి. రవాణా జరుగుతున్న తీరును గుర్తించి మాటువేయాలి. విశాఖ నుంచి గంజాయి సరఫరా అవుతోంది. భద్రాచలం ఏజెన్సీ నుంచి కూడా వస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో గజాయి తోటలను ధ్వంసం చేస్తూ పోవాలి. అప్పడే కొంతలో కొంతయినా విజయం సాధించవచ్చు.

# కోట్లల్లో పెట్టుబడులు... లక్షల్లో ఉద్యోగాలు...

కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం.

ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమి వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే ప్రాజెక్టులు ఏపీకి వస్తున్నాయి. గత పాలకులు సింగపూర్ లాంటి దేశాన్నే ఇబ్బందులు పెట్టారు. ఆ దేశ కంపెనీలను ఇబ్బంది పెట్టారు. అలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావు. అంతర్జాతీయ స్థాయిలో చెడ్డ పేరు వస్తుంది. మనం ఆ బ్యాడ్ ఇమేజ్ ని చెరిపేసి... ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకువచ్చాం. అందుకే ఇటీవల మనం నిర్వహించిన పెట్టుబడుల సదస్సుకు మంచి స్పందన వచ్చింది.' అని సీఎం అభిప్రాయపడ్డారు.

**20 రోజుల్లోనే ఆచరణ దిశగా...**

"20 రోజుల క్రితం విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తే... ఇప్పటికే రూ.7.69 కోట్ల విలువైన ఒప్పందాలు ఆచరణ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ ఎంఓయూలు అన్నింటికీ ఏయే జిల్లాల్లో ఏర్పాటు చేయాలి... ఎక్కడెక్కడ భూములివ్వాలనే అంశంపైనా నిర్ణయాలు జరిగాయి. ఇక మిగిలిన ఎంఓయూలను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలి. 45 రోజుల్లోగా ఎంఓయూలు అన్నింటినీ గ్రౌండింగ్ అయ్యేలా చూడాలి. వీలైనన్ని ఎంఓయూలను గ్రౌండింగ్ చేసి... దావోస్ సదస్సుకు వెళ్తే మరిన్ని పెట్టుబడులను వస్తాయి. త్వరితగతిన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాలి. దావోస్ పర్యటనకు ముందే 75 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా చూడాలి. ఎంఓయూల గ్రౌండింగ్‌పై ప్రతీ వారం సీఎస్ సమీక్షించాలి. ఇక నుంచి ఎస్ఐపీబీతో పాటు ఎంఓయూలపైనా స్వయంగా సమీక్షిస్తాను. జిల్లా కలెక్టర్లు కూడా వీటిపై దృష్టి పెట్టాలి. ఇక పరిశ్రమలు గ్రౌండింగ్ అయ్యే విధానానికి సంబంధించి ఓ విధానాన్ని రూపొందించండి. ఆ విధానాన్ని కెబినెట్లో ఆమోదిద్దాం. ముఖ్యమంత్రి, మంత్రి వర్గ ఉప సంఘం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఆయా శాఖలకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులతో మోనిటరింగ్ రివ్యూ మెకానిజం ఏర్పాటు చేసుకుందాం. ఇక భూసేకరణలో ఎక్కడా వివాదాలు రాకుండా చూడాలి. భూములకు సంబంధించి ఒక్క ఫిర్యాదు రాకూడదు. భూములు తీసుకున్న వాళ్లు ఎంతో సంతోషంగా ఉంటారో... ఇచ్చిన వాళ్లు కూడా అంతే సంతోషంగా ఉండాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రభుత్వ యంత్రాంగం కూడా నైపుణ్యాలు పెంచుకోవాలి**

"ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు చేయాల్సిందే. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. అలాగే రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్తిగా టెక్నాలజీపై గ్రిప్ పెంచుకోవాలి. లేకుంటే మనం వెనుకబడిపోతాం. ఇదే కాకుండా... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతను సిద్ధం చేయాలి. ఈ మేరకు వివిధ రంగాల్లో వారిని నైపుణ్యాలు అందించేలా చూడాలి. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీ వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటం వ్యాలీకి అడ్వైజరీ బాడీని నియమించండి. మెంటరింగ్, మోనిటరింగ్, వెంచర్ క్యాపిటల్ కోసం ఇది పనిచేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది స్టార్టప్‌లకు ఓ మెంటార్ గా వ్యవహరిస్తుంది. క్వాంటం వ్యాలీలో నిర్మించే 6 క్వాంటం టవర్లలో రెండు టవర్లను క్వాంటం అల్గారిథం డెవలప్మెంట్ కోసం... మరో రెండు టవర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోసం కేటాయించండి. ఏఐ బేసిక్స్‌ను 7 తరగతి నుంచే బోధించేలా చర్యలు చేపట్టండి. మైక్రోసాఫ్ట్, గుగూల్ లాంటి కంపెనీల సాయంతో బృందాన్ని ఏర్పాటు చేయండి. పర్యాటక కేంద్రాలకు ప్రచారం కల్పించండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆతిధ్య రంగంలోనూ, పర్యాటక రంగంలోనూ రావాలి. విశాఖ కాపులుప్పాడలో హొటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించండి. దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ప్రాజెక్టు స్థాయిని బట్టే ప్రోత్సాహకాలు అందాలి. లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించాలి. మనం ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి."అని సీఎం సూచించారు.

**సావరిన్ ఫండ్ ఏర్పాటు చేద్దాం...**

"ప్రభుత్వ రంగ సంస్థలే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఏఈ, దుబాయ్, సహా మరికొన్ని దేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు లక్షల కోట్ల రూపాయలతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ కంపెనీలతోనే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఏపీ కూడా ఆ స్థాయికి రావాలి. రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఇక ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల అవకాశాలను మిగతా వారికి కూడా అందించేలా అన్ని శాఖలూ చూడాలి. ఈ మేరకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలపై వెసులుబాటు కల్పించేలా పాలసీని సడలించండి. లైవ్ స్టాక్ పరిశ్రమ రూ. 8 లక్షల కోట్లకు చేరాలన్నదే మన లక్ష్యం. ఆ దిశగా మార్గదర్శకాలు రూపొందించండి. పశు వుల మేతను డ్వాక్రా సంఘాల ద్వారా తయారు చేయగలిగితే వారికి మంచి ఆదాయ మార్గం అవుతుంది. నరేగా ద్వారా వాటిని ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుంది. 9 జిల్లాలను హార్టీ కల్చర్ హబ్ గా తయారు చేస్తున్నాం. దీంట్లో భాగంగా పూర్వోదయ స్కీం కింద కేంద్రం రూ. 40 వేల కోట్లు ఇస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలి. హార్టికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా రైల్, రోడ్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీ కూడా పెరగాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేష్**

ఎస్ఐపీబీ సమావేశం సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 'పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి చెప్పారు. ఇదే సమయంలో పరిశ్రమ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని... ప్రభుత్వ సమయం, కంపెనీల సమయం వృధా కాకుండా పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని లోకేష్ సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు టీజీ భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరయ్యారు. మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్ గా హాజరయ్యారు. సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాయకుల ఐక్యతే రాష్ట్రాభివృద్ధికి మూలం

ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా పదోన్నతి ఎంత కీలకమో తెలుసు కాబట్టే... ఎటువంటి పైరవీలకు తావు లేకుండా అర్హతే ఆధారంగా ఉద్యోగులకు పదోన్నతలు కల్పించామన్నారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనం గా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసును ప్రారంభించిన అనంతరం జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఈ రోజు కూటమి ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనపై ఇంత బలంగా ముందుకు వెళ్తుందంటే దానికి కారణం మీ అందరి మద్దతు. మీరు ప్రభుత్వానికి అండగా నిలబడడంతోనే ఇదంతా సాధ్యమైంది.



**మన ఐక్యతే రాష్ట్రానికి బలం :** కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులకు విభిన్న భావ జాలాలు ఉన్నా... మనందరం "రాష్ట్రం బాగుం డాలి– అరాచకాలు ఉండకూడదు " అనే సదుద్దేశంతో ఒక గొడుగు కిందకు వచ్చి కూట మిగా ఏర్పడ్డాం. మనలో మనకు చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్, మనస్పర్ధలు ఉండటం సహజం. ఒక చోట కూర్చొని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరతాయి. ఆ రోజు చిన్నగా మొదలుపెట్టిన కూటమి ఈ రోజు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంతో బలమైన శక్తిగా మారింది. ఈ రోజు ఇంతమందికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వగలిగామంటే కారణం మనందరి ఐక్యతే. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు కష్టపడితే రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుంది.

**కష్టపడితేనే... ప్రతిఫలం :** నేను 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఏనాడు కూడా గుర్తింపు కోరుకోలేదు. సమాజంలో నిస్సహాయులైన వ్యక్తులకు అండగా నిలబడడమే నాయకుడి లక్షణం. నిస్వార్థంగా మన పని మనం చేసుకుపోతే గుర్తింపు, పదవి వాటికవే వస్తాయి. అంతే తప్ప పదవే పరామావధిగా భావించి పని చేస్తే అందలం ఎక్కడం కష్టం. ఏ వ్యక్తికి అయినా పదవి అనేది బాధ్యత తప్ప అలంకారంగా మారకూడదు.

మన జిల్లాకే తలమానికం అయిన శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటి వరకు దొరికిన సంపద కేవలం 10 శాతం మాత్రమే... దొరికిన పది శాతం విలువే వేలకోట్లలో ఉంటే... ఇప్పటి వరకు దొరకని సంపద విలువ ఎన్ని వేల కోట్లు ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. అలాంటి వాళ్లను మనం నిలువరించాలి. అవినీతిని అరికట్టి బలహీనుల గొంతుగా మారాలి. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునే రాష్ట్రంలో ఒక నియోజకవర్గంలో అడుగుపెట్ట నివ్వం అని గత పాలకులు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేయడానికి భయపెట్టాలని చూడటం మనం చూశాం. అయినా జనసేన ఎక్కడా తగ్గలేదు. పంచాయతీ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి నిలబడ్డారు. జనసేన పార్టీ ముఖ్య లక్ష్యం సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడం. ఆ దిశగా పార్టీ అడుగులు వేస్తుంది. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకొని మరి గుర్తింపు ఇస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్ సభ నియోజక వర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీ మోహన్, అరవ శ్రీధర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛరథాలు పరిశీలన :** స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లె ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛరథాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తీసుకొచ్చిన స్వచ్ఛ రథాల దగ్గరకు వెళ్లి ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే ప్రజలకు అందిస్తున్న నిత్యావసరాలను పరిశీలించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను అభినందించారు.

# రైతులను నట్టేట ముంచిన ఘనత జగన్‌ది

అసెంబ్లీకి వస్తే కదా సమస్యలు తెలిసేదని అన్నారు. గెస్ట్‌లాగా వచ్చి విమర్శలు చేయడం కాదని జగన్‌కు చురకలు అంటించారు. వైఎస్ జగన్ చేస్తున్న నీచ ఆరోపణల గురించి రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అవగాహన ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేవలం 18 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన అబద్దాలను బట్టబయలు చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వని జగన్ మాట్లాడే అర్హతే లేదని మంత్రి తేల్చిచెప్పారు. గత ప్రభుత్వంలో 1,674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించకుండా వదిలిపెట్టగా, కూటమి ప్రభుత్వం ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించిందని పేర్కొన్నారు. రైతు ఆత్మహత్యల కుటుంబాలకు గత ప్రభుత్వం ఇవ్వని పరిహారాలను కూడా కూటమి ప్రభుత్వం తక్షణమే అందజేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మద్దతు ధరల కోసం రైతుల సంక్షేమార్థం 16 నెలల్లోనే 800 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఆయన వివరించారు. వాస్తవాలపై బహిరంగ చర్చకు వైఎస్ జగన్ సిద్ధమైతే తాను ఎప్పుడైనా సిద్ధమేనని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.. కానీ జగన్ ఇలాంటి చర్చలకు రాడని, కేవలం రాయి వెళ్లడం అలవాటు చేసుకున్నాడని మండిపడ్డారు.



# రైతుల పరిస్థితి చూస్తుంటే 'సేవ్ ఏపీ' అనాల్సి వస్తోంది

తమ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత పంటల బీమాను ఒక హక్కుగా అందించామని, దీని కింద రూ.7,800 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు.

కానీ, ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పంటల బీమాకు ఉరి వేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులుంటే కేవలం 19 లక్షల మందికి మాత్రమే బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. రూ.1,100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు పేరుకుపోయాయని, వాటిని ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పడం లేదని ప్రశ్నించారు.ఎన్నికల ముందు పెట్టుబడి సాయం కింద ఏటా రూ. 20,000 ఇస్తామని హామీ ఇచ్చి, రెండేళ్లలో రూ. 40,000కు బదులుగా కేవలం రూ. 10,000 మాత్రమే ఇచ్చారని జగన్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, దళారులు రైతులను దోచుకుంటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. మొంథా తుపాను విషయంలో ప్రభుత్వం హడావుడి చేసిందని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలు వెల్లడిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## సుప్రీంకోర్టులో రాహుల్‌గాంధీకి ఉపశమనం



ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.

## తీవ్ర అల్పపీడనంగా బలహీనపడిన వాయుగుండం

ఈ క్రమంలో ఏపీలో గురువారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బుధవారం సాయంత్రం 5 గంటల నాటికి తిరుపతి జిల్లా తొట్టంబేడులో 47.2 మి.మీ, నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో 37.5 మి.మీ, తిరుపతి జిల్లా మన్నారుపోలూరులో 32.7 మి.మీ, చిత్తూరు జిల్లా నింద్రలో 30 మి.మీ వర్షపాతం నమోదైందని తెలిపింది.

## శ్రీవారి భక్తులకు అలర్ట్..

భక్తులు తమ టికెట్లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ https://ttdevasthanams.ap.gov.in ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈసారి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, నూతన సంవత్సరం సందర్భంగా ఈ నెల 30, 31, జనవరి 1 తేదీల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ సర్వదర్శనం టోకెన్లను ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఎలక్ట్రానిక్ డిప్ పద్ధతిలో కేటాయించినట్లు టీటీడీ తెలిపింది.

**కపిలేశ్వరాలయంలో కృత్తిక దీపోత్సవం :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరాలయంలో బుధవారం కృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకుని కృత్తిక దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ గోపురాలు, ధ్వజస్తంభంపై దీపాలు వెలిగించి, అనంతరం జ్వాలా తోరణం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దివాళా తీయించిన జగన్ చిలకపలుకులు

అసెంబ్లీకి వచ్చి చర్చించే ధైర్యం లేని వ్యక్తి జగన్ అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాటు చేసి ఇప్పుడు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు.

రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే విషం చిమ్మేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం కేసులో నిందితుడైన జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసులో నిందితుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. పరకామణి కేసు నిందితులను సమర్థిస్తూ భక్తుల మనోభావాలను జగన్ దెబ్బ తీస్తున్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించాలనే తపనతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. దుష్ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు ఛీకొట్టి తరిమేశారు. గత ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోని వైకాపాకి.. ఇప్పుడు వారి గురించి మాట్లాడే అర్హత లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర రాక గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రైతు పండించిన పంట మిల్లర్లకు చేరిన 24 గంటల్లోగా నగదును వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం అని కొల్లు రవీంద్ర అన్నారు.

## ప్రపంచంలో మన కరెన్సీకి విలువ లేదు

ఈ నేపథ్యంలో కేంద్రం అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్లే రూపాయి పతనమవుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. గురువారం ఆయన పార్లమెంటు వెలుపల ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర అవలంబిస్తున్న విధానాల వల్లే రూపాయి పతనమైంది. భారత కరెన్సీకి ప్రపంచంలో విలువ లేదు. వారి విధానాల వల్లే రూపాయి బలహీనపడుతోంది. వారి విధానం బాగుంటే రూపాయి విలువ పెరిగి ఉండేది. రూపాయి పతనం.. మన ఆర్థిక వ్యవస్థ బాగోలేదని చూపిస్తుంది. మనం ఏది కావాలంటే అది చెప్పగలం. మనల్ని మనం అభినందించుకోవచ్చు. కానీ మన కరెన్సీకి ప్రపంచంలో విలువ లేదని చూపిస్తుంది' అని ఆయన అన్నారు.

## భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్...

సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. పుతిన్ గౌరవార్థం రాత్రి ప్రధానమంత్రి విందు ఇవ్వనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో అధికారిక స్వాగతం పలకనున్నారు. అలాగే, 23వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా అణువిద్యుత్‌తో సహా పలు రంగాల్లో రెండు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరగనున్నాయి.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, డిసెంబరు 05, 2025


## జగ్గయ్యపేట మున్సిపల్ చరిత్రలో సువర్ణాధ్యాయం,

# 100 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాల కు నిధులు మంజూరు

**జనవరిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు: ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్**
**మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర**

**కౌన్సిల్ సభ్యులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే రాజగోపాల్**

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
జగ్గయ్యపేట మున్సిపాలిటీ చరిత్రలో గతంలో ఏనాడూ లేని విధంగా చరిత్రలో నిలిచిపోయేలా100 కోట్ల రూపా యల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను జనవరిలో ప్రారంభించనున్నట్లు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తెలిపారు.గురువారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ తులసి వెంకట కృష్ణారావు అదీకారులతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివిధ అభివృద్ధి పథకాల కింద మున్సిపాలిటీకి 100 కోట్ల 67 లక్షల 41 వేల 317 రూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.జగ్గయ్యపేట మున్సిపాలిటీ చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా ఏకకాలంలో రూ. 100 కోట్ల 67 లక్షల 41 వేల 317 రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నట్లు శాసనసభ్యులు (ఎమ్మెల్యే) శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రకటిం చారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి సంబంధించి, మున్ని పల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావే శంలో ఎమ్మెల్యే రాజగోపాల్ వివరాలు వెల్లడించారు.

అభివృద్ధి పనులకు నిధుల మూలం:
ఒకేసారి అనేక పథకాల నుండి సమీకరణ జగ్గయ్యపేట మున్సిపాలిటీకి ఈ భారీ నిధులు వివిధ ప్రత్యేక అభివృద్ధి పథకాల ద్వారా సమకూరాయని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వివరించారు. ఈ నిధులను జిల్లా మైనింగ్ ఫండ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్, కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన అమృత్ 2.0 స్వచ్ఛ ఆంధ్ర సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, అలాగే 15వ ఆర్థిక సంఘం మొదటి విడత నుండి కేటాయించడం జరిగింది. వివిధ ప్రభుత్వ వనరుల నుండి ఇంత పెద్ద మొత్తంలో నిధులను సాధించడం జగ్గయ్యపేట చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం అన్నారు.జగ్గయ్యపేట మున్సిపాలిటీ1 చరిత్రలో ఇదే అత్యధిక నిధుల కేటాయింపు అని ఈ నిధులతో జగ్గయ్యపేట మున్సిపాలిటీ రూపురేఖలను శాశ్వతంగా మార్చేస్తాం అన్నారు.వచ్చే నెల నుంచే యుద్ధప్రాతిపదికన ఈ పనులను ప్రారంభిస్తాం" అని ఎమ్మెల్యే రాజగోపాల్ ఉద్ఘాటించారు._ప్రధానంగా చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు (విప్లవాత్మక మార్పులు) ఈ రూ. 100 కోట్ల నిధులతో కేవలం కొన్ని పనులు మాత్రమే కాకుండా, మున్సిపాలిటీలోని ప్రతి రంగాన్ని అభివృద్ధి చేసే సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పనుల వివరాలు కింద ఇవ్వబడ్డాయి:_1. సమగ్ర మౌలిక సదుపాయాల కల్పన (రోడ్లు, డ్రైన్లు, బ్రిడ్జిలు)రోడ్ల అభివృద్ధి: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లను అత్యున్నత ప్రమాణాలతో నవీకరించడం.

డ్రైనేజీ వ్యవస్థ:
వర్షాకాలంలో నీటి సమస్య లేకుండా లక్ష్యం.



అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థను నిర్మించడం. మురికి నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం.బ్రిడ్జి నిర్మాణాలు: రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి అవసరమైన చోట్ల చిన్న బ్రిడ్జిలు మరియు కల్వర్టుల నిర్మాణం. 2. తాగునీటి సరఫరాలో విప్లవం (మిషన్ భగీరథ తరహాలో)
మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: జగ్గయ్యపేట ప్రజలకు శుద్ధి చేసిన సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం.
ప్రతి దగ్గర పైప్‌లైన్ మరియు ప్రతి ఇంటికి కుళాయి: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధికి పైప్‌లైన్ వేసి, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వబడుతుంది, తద్వారా నీటి కోసం కష్టాలు తీరతాయి.
హెడ్ వాటర్ వర్క్స్ డెవలప్‌మెంట్: నీటి శుద్ధి మరియు సరఫరా కేంద్రాన్ని (హెడ్ వాటర్ వర్క్స్) మరింత సామర్థ్యంతో ఆధునీకరించడం. 3. పట్టణ సౌందర్యం, చెరువు అభివృద్ధి మరియు గ్రీనరీఊర చెరువు డెవలప్‌మెంట్: జగ్గయ్యపేట ఊర చెరువును అత్యద్భుతంగా అభివృద్ధి చేయడం.చెరువు చుట్టూ గ్రీనరీ: చెరువు చుట్టుపక్కల ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పచ్చదనాన్ని పెంచడం, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయడం. దీని ద్వారా పట్టణ ప్రజలకు ఒక పర్యాటక మరియు విశ్రాంతి కేంద్రం లభిస్తుంది. 4. స్వచ్ఛ జగ్గయ్యపేట - సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ఆధునిక వ్యర్థాల నిర్వహణ: స్వచ్ఛ ఆంధ్ర, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిధులు ఉపయోగించి ప్రజల నుండి ప్రతిరోజూ వచ్చే దాదాపు 20 టన్నుల చెత్తను సమర్థవంతంగా నిర్వహించడం. చెత్త విభజన మరియు ట్రీట్‌మెంట్: సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో సెపరేట్ చేసి అత్యాధునిక పద్ధతిలో ట్రీట్‌మెంట్ చేసి, దాని ట్రాన్స్‌పోర్ట్‌ను పటిష్టం చేయడం. దీని ద్వారా మున్సిపాలిటీ పరిధి పరిశుభ్రంగా మారుతుంది. 5. మెరుగైన వీధి దీపాలు (రాత్రిపూట కూడా పగలు లాగా)స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థ అభివృద్ధి: మున్సిపాలిటీలోని ప్రతి వీధిలోనూ, ప్రతి మూలలోనూ సమర్థవంతమైన ఎల్ఈడీ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం. రాత్రి వేళల్లో కూడా పట్టణం పగలు అయ్యేలా ప్రకాశవంతంగా ఉండేందుకు చర్యలు. దీనివల్ల నేరాలను అరికట్టడం మరియు ప్రజలకు భద్రత పెంచడం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూకూటమి ప్రభుత్వ లక్ష్యం పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడం. ఈ 100 కోట్లతో కేవలం భవనాలు, రోడ్లు మాత్రమే కాకుండా, ప్రజల కష్టాలను తీర్చేందుకు, జగ్గయ్యపేటను ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఈ పనులు ఉపయోగపడతాయి. అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడబోము. పనులన్నీ త్వరితగతిన, పారదర్శకంగా పూర్తయ్యేలా తాను మరియు మున్సిపల్ చైర్మన్ పర్యవేక్షిస్తాం" అని ప్రజలకు భరోసా ఇచ్చారు. నిధులు మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) లకు ఎమ్మెల్యే రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని టీట్ కో ఇళ్లు ఇంకా కేటాయించక పోవడంతోలబ్ధిదారులు బ్యాంకులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని పాత్రికేయులు ఎమ్మెల్యే రాజగోపాల్ దృష్టికి తీసుకురాగా ఏప్రిల్ మే నెలలో లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తామని ప్రభుత్వమే వడ్డీలను చెల్లిస్తుందని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు. అలానే యాపల వాగు ఎర్ర కాలువ సమస్యపై ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే ఆ పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే రాజగోపాల్ వివరించారు.
మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ,
"మున్సిపల్ కౌన్సిల్ మరియు పాలకవర్గం తరపున, గౌరవనీయులైన ఎమ్మెల్యే రాజగోపాల్ సహకారంతో ఇంత భారీ నిధులు సాధించినందుకు ప్రజలకు ధన్యవాదాలు. ప్రతి ఇంటికి నల్లా, పరిశుభ్రమైన పరిసరాలు, మెరుగైన రోడ్లు - ఇవన్నీ త్వరలో ప్రజలు కళ్ళారా చూస్తారు. ప్రజలు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలని కోరుతున్నాము" అని విజ్ఞప్తి చేశారు. ఒకేసారి 100 కోట్లకు పైగా నిధులు మంజూరు కావడం మున్సిపల్ చరిత్రలో సువర్ణ అధ్యయంగా చైర్మన్ రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ నిధులలో పట్టణానికి ప్రస్తుతం ఇస్తున్న కృష్ణా నది నీటి సరఫరానును రెండింతలు పెంచుతామని అలానే ఎప్పుడు పూర్వకాలంలో నిర్మించిన పైపులైను సమూలంగా మార్చడమే కాక పట్టణంలో పలు ప్రాంతాల్లో నూతనంగా వాటర్ ట్యాంకుల ఏర్పాటు 110 హెచ్పి మోటార్లు మూడు, కొత్త పంపు హౌస్ నిర్మాణం ట్రాన్స్ఫారం ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి మంచినీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నూటికి నూరు శాతం పట్టణంలో అమలు చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలో డంపింగ్ యార్డ్ సమస్య చెత్త సేకరణ తదితర సమస్యలపై కూడా రానున్న నిధులతో ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టునట్లు తెలిపారు. అలానే కోదాడ హైదరాబాద్ రోడ్డు డబుల్ రోడ్డు గా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే రాజగోపాల్ కృషితో ఆర్ అండ్ బి నుంచి నిధులు మంజూరయ్యాయని త్వరలోనే ఆ పనులు కూడా మొదలవుతాయని చైర్మన్ రాఘవేంద్ర వివరించారు. పాత మున్సిపల్ భవనాన్ని కూల్చివేస్తున్న సందర్భంగా పలు ఊహాగానాలు వెలుపడుతున్నాయని అంటూ పాత భవనం స్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి బి ఓ టి పద్ధతిలో టెండర్లను పిలవనున్నట్లు తెలిపారు.జగ్గయ్యపేట భవిష్యత్తును మార్చే ఈ వంద కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం కోసం ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. తమ కౌన్సిల్ హయాంలో జగ్గయ్యపేట చరిత్రలో నిలిచిపోయేలా నిధులు మంజూరై పనులు చేపట్టటం తమకు తమ కౌన్సిల్ కు గర్వకారణమని అందుకు సహకరించిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కు, ఎంపీ కేసినేని శివనాథ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ లకు చైర్మన్ రాఘవేంద్ర కృతజ్ఞతలు తెలిపారు._ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గం కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, వెంకట్రామయ్య,ఇ ర్రి నరసింహారావు, నేతలు మైనేని రాధాకృష్ణ, సూర్యదేవర రాంప్రసాద్, కర్ల జోజి, వేదులపురి సైదా, తదితర నేతలుకమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, మున్సిపల్ అధికారులు,మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలు..

## మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని, విద్యను మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని బోధించాలని, సంస్కారవంతమైన భారతీయులుగా తయారు చేయాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉదయం భారత మాజీ ఉపరాష్ట్రపతి రుద్రవరంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కృష్ణ తరంగ్, అంతర కళాశాల యువజనోత్సవాలు –2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ విద్యాభ్యాసంతో పాటు ఉద్యోగాల భర్తీలో తెలుగు భాషను తప్పనిసరి చేయాలని, ఆ దిశగా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో సంస్కరణలు చేపట్టవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రజల కోసం చేసే పరిపాలనలో అందరికీ అర్థమయ్యే రీతిలో ఉత్తర ప్రత్యుత్తరాలలో పరిపాలన భాషగా తెలుగును ఉపయోగించాలని ఆకాంక్షించారు.మాతృమూర్తిని, మాతృభాషను, మాతృదేశాన్ని మరువకూడదని చెబుతూ, తెలుగువారుగా అందరూ మాతృభాష పట్ల మొదట ఆసక్తి పెంచుకోవాలని, తర్వాతే దేశంలోని హిందీ వంటి ఇతర భాషలు, ఆంగ్ల భాషను నేర్చుకోవాలన్నారు.అవసరం మేరకే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, పరిమితికి మించి ఉపయోగిస్తూ బానిసలుగా మారి సమయాన్ని వృధా చేసుకోవద్దని, ఆ సమయాన్ని లక్ష్యసాధనకు నైపుణ్య అభివృద్ధి కోసం ఉపయోగించాలని విద్యార్థులకు హితువు పలికారు. చదువుతోపాటు పాఠ్యేతర కార్యకలాపాలు కళలు, క్రీడలకు సమయం కేటాయించాలని, అవి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత దేశ సంపదని పేర్కొంటూ యువతలో తగిన సమయంలో స్ఫూర్తిని నింపి మార్గనిర్దేశం చేస్తే దేశానికి గొప్ప సంపదగా తయారవుతారని పేర్కొన్నారు. భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆయన ఆకాంక్షించారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కృష్ణా విశ్వవిద్యాలయం, జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడిన విద్య సంస్థ అని పేర్కొంటూ విశ్వవిద్యాలయంలో కృష్ణ తరంగ్ అంతర కళాశాల యువజనోత్సవాలు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, పోటీ తత్వాన్ని ప్రోత్సహించటం అభినందనీయమన్నారు.2014 నుంచి ప్రతి సంవత్సరం తాను యువ కెరటాలు కార్యక్రమం నిర్వహిస్తూ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.భారత మాజీ ఉపరాష్ట్రపతి జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని, ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి విద్యార్థి నాయకుడి నుంచి అంచలంచెలుగా ఎదిగి శాసనసభ్యుడిగా, మంత్రిగా, ఉపరాష్ట్రపతిగా ఎదిగిన క్రమం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడే తీరు ఎంతో హుందాతనంగా ఉంటుందని, అది నేటి రాజకీయవేత్తలు స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాతృభాష తెలుగులోనే పాలనాపర ప్రత్యుత్తరాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ ఉపరాష్ట్రపతితో తనకు ఉన్న నాటి రాజకీయ అనుబంధాలను ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు.అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో కృష్ణా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చేసిన కృషి, జిల్లా చరిత్ర, తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన ప్రొఫెసర్ రాంజీ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉష, విశ్వవిద్యాలయం రెక్టర్ బసవేశ్వరరావు, ప్రోగ్రా కన్వీనర్ దిలీప్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, పీవీ గజేంద్రరావు, సోడిశెట్టి బాలాజీ తదితర కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హాలక్ష్మి అమ్మవారి ఆలయంలో రెండవ గురువారం పూజలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజా దంపతులు

# శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు

**రెండవ గురువారం మొదటి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు**
**అమ్మవారి గర్భాలయంలో పంచామృతాలతో రెండవ గురువారం పూజ ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు**
**పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు**
**వేద పండితులు ఆశీర్వచనం చేయగా, తీర్థ ప్రసాదములు అందజేసిన ఆలయ ఈవో**

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి:
శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా గురువారం కనకమ పంచామృత అభిషేకాలతో పూజలు ప్రారంభించారు. ఆలయ ఈవో శోభారాణి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజ అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న మండపంలో ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతి ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారని రెండవ గురువారం అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ముందు జాగ్రత్తతో అధికసిబ్బంది తో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేసామని తెలిపారు . కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు, పలువురు కార్పొరేటర్లు , కూటమి నేతలు, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు..




**- వేధింపుల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి**
**- కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయండి**
**- జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ (డీవీఎంసీ) సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**
**- పీఎంఏజీవై పథకం ద్వారా ఎస్సీ గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని అధికారులకు ఆదేశం**

# ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని..చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు.స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ (డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ) సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.... ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశం జరుగుతుందని చెప్పారు. పాత కమిటీ గడువు ముగిసినందున కొత్త సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. డీవీఎంసీలో శాసనసభ్యులతో పాటు, పోలీసు శాఖ నుంచి ఒకరు, ముగ్గురు అధికార సభ్యులు, ఐదుగురు అనధికార సభ్యులు, ఎన్జీవో ల నుంచి ఒకరు ఉంటారని, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని చెప్పారు.వేధింపుల కేసుల విచారణను త్వరితగతిన పూర్తిచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ చట్టం అమలుకు జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంతో పనిచేయాలని అనధికార సభ్యులకు సూచించారు. ఏమైనా లోపాలు గుర్తిస్తే వెంటనే తెలియజేయాలన్నారు.

బాధితులకు భరోసా అందించడంతోపాటు ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో 32 కేసులలో బాధితులకు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. డీసీపీ సరిత మాట్లాడుతూ.. జిల్లాలో 49 కేసులు విచారణ దశ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్నాయన్నారు. పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు ప్రతిరోజు కేసుల పురోగతిని సమీక్షిస్తున్నట్లు చెప్పారు. కీలకమైన కేసులలో ఫోరెన్సిక్ నివేదికలు త్వరగా వచ్చేలా చర్యలు చేపడుతున్నామన్నారు. పీఎం ఏజీవై పథకంతో ఎస్సీ గ్రామాల అభివృద్ధి ఎస్సీ జనాభా అధికంగా గల గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. మూడు దశలలో 82 గ్రామాలను పీఎం ఏజీవై పథకం కింద గుర్తించినట్లు చెప్పారు. ఆ గ్రామాలలో ఘన వ్యర్థాల నిర్వహణ, సౌర విద్యుత్ ఏర్పాటు, నైపుణ్య అభివృద్ధి వంటివి చేపడుతున్నట్టు తెలిపారు. గ్రామాల్లో చేపట్టే పనులలో నాణ్యత ఉండాలని, సుస్థిరమైన అభివృద్ధి చేసి వాటిని ఆదర్శ గ్రామాలుగా రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డిఓ కె. చైతన్య, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమాదేవి, ఏసీపీలు పావన్ కుమార్, దుర్గారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీపీవో డీఎంఎఫ్ విజయ కుమారి, ఎంపీడీవోలు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి. కీర్తి, డివిఎంసి అనధికార సభ్యులు బి. రాజు, పి.ఆనంద కీర్తి, డాక్టర్ కే. ముత్యాలరాణి, వై.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో

# తెలుగు సినిమా జెండా ఎగురవేద్దాం

**ఎఫ్ డీసీ ఎండీ విశ్వనాథన్ కి మంత్రి కందుల దుర్గేష్ సూచన**
**సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎఫ్ డీసీ ఎండీ విశ్వనాథన్**



అమరావతి, ప్రజాభూమి ప్రతినిధి
అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దామని మంత్రి కందుల దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. గురువారం సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయంలో ఎఫ్ డీసీ ఎండీ కే.ఎస్ విశ్వనాథన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 20 నుండి 28 వరకు నిర్వహించిన గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించిన రాష్ట్ర శకటానికి వచ్చిన ప్రథమ బహుమతిని మంత్రి దుర్గేష్ కు చూపించారు. ఎఫ్ డీసీ నుండి మొట్టమొదటిసారిగా హార్ట్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా ఇతివృత్తంతో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అనంతరం రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ(ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై చర్చించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై మాట్లాడారు. నంది అవార్డులు, నందినాటకోత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇకపై ప్రతి ఏటా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ ఎఫ్ డీసీ ఎండీ కె.ఎస్. విశ్వనాథన్ కు సూచించారు. ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కళాకారులకు అందించే కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట అవార్డుల అంశం చర్చకు రాగా వచ్చే ఏడాది సంబంధిత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 5, డిసెంబర్ 2025

## వాహనాలకు ఎల్.ఈ.డీ లైట్లను తక్షణమే నిషేధించాలి



ప్రజా భూమి ప్రతినిధి – పెదపాడు

గ్రామీణ రహదారులపై తిరిగే వాహనాలకు ఎల్.ఈ.డీ లైట్లను తక్షణమే నిషేధించాలని ప్రజలు పోలీస్ వారికి విజ్ఞప్తి చేస్తున్నారు. మోటార్ సైకిళ్ళు, ఆటోలు ప్రధానంగా ఎల్.ఈ.డి లైట్లు తో రావడంతో ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్ళల్లో వాటి కాంతి పడి దారి కనిపించక ప్రమాదా లకు దారితీస్తుంది. కనీసం లైట్లకు డిమ్ము కొట్టరు. ఆటోలకు సెంటర్లో ఒక్కటే ఎల్ఈడి లైట్ పెడతారు. దూరంగా వచ్చే వాళ్ళకి అది ఆటోనా, టూవీలరా ఒక్కో సందర్భంలో తెలియడం లేదు. లైట్ ఎదుగా వచ్చే వాహనదారుల ముఖం మీద పడుతుంది. వాళ్ళకు ఎటుపోవాలో దారి తెలియదు . అలాగే కొన్ని మోటర్ సైకిళ్ళకు సెంట్రల్ లైట్ కాకుండా రెండు వైపులా మరో రెండు ఎల్ఈడి లైట్లు పెట్టడంతో ఎదురుగా వచ్చే వాహనదారులకు దానిని గుర్తించడం కష్టంగా ఉంటుంది. డివైడర్లు ఉన్న జాతీయ రహదారులపైనే ఇటువంటి వాహనాలకు తిరగటానికి సౌకర్యం ఉంటుందేమో గాని.. మనలాంటి గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి "అందమైన" రహదా రులపై తిరగటం ప్రమాదాలకు కారణం అవుతోంది. ఈ లైట్లు ఫోకస్ కి ఎదురుగుండా గొయ్యిం దో, కంప చెట్లు ఉన్నాయో లేక స్పీడ్ బ్రేకర్ ఉందో కూడా తెలియదు. ఒక్కొక్క సారి దారి కనబడక రోడ్డు పక్కన పోయినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చందమామ మీద పరిశోధనలకు భూగోళం నుంచి పంపించిన రోవర్లు క్షేమంగా తిరగగలుగుతున్నాయి కానీ మహాఘనత వహించిన మన గ్రామీణ ప్రాంతాల రహదారులపై ప్రయాణం చాలా కష్టంగా ఉంది..అందులో చీకటి పడితే క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చేదాకా నమ్మకం లేదు. కనుక ఈ దశలో పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకొని పట్టణంలోను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై ఎల్.ఈ.డి లైట్లతో ఏ విధమైన వాహనం తిరగకుండా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఆర్ఎంటిల సమస్యలు పరిష్కరించాలి

- విద్యాశాఖకు తాసిల్దార్లకు వినతి పత్రాలు అందజేత
- యూనియన్ నాయకులు సంఘీభావం



ప్రజా భూమి ప్రతినిధి – కామవరపుకోట

కామవరపుకోట మండలంలో సి ఆర్ ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం ఏపీ వారి పిలుపుమేరకు మండల విద్యాశాఖ అధికారి కి మరియు మండల మండల తాహసిల్దారు కి సిఆర్ఎంటి ల సమస్యలు పరిష్కరించాలని మెమొరాండం అందజేశారు. వారి సమస్యలు 2012వ సంవత్సరం నుంచి పనిచేస్తున్న సి ఆర్ ఎం టి లు 2016 పి ఏ బి ప్రకారం జీతాలు చెల్లిస్తున్నందున పెరిగిన జీవన ప్రమాణాన్ని పరిగణలోకి తీసుకొని జీతాలు పెంచి ఎం టి ఎస్ లేదా హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని, ఏ , బి క్లస్టర్ల ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. సిఆర్ఎంటిలను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని అన్నారు. ట్రావెలింగ్ ఎలావెన్స్ మంజూరు చేయాలని కోరారు. పీఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని వినతులతో కూడిన వినతి పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ లు సుబ్బారావుకి, ప్రశాంత్ కుమార్ కి మండల తాసిల్దార్ కార్యాలయంలో డిటి సౌజన్య కి వివిధ సమస్యలతో కూడుకున్న వింత పత్రాన్ని అందజేశారు. వీరికి సంఘీ బావంగా కామవరపుకోట మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులైన ఏపీటీఎఫ్ నుండి మల్ల నాగేశ్వరరావు, బలరాం, పిఆర్టియు నుండి జీవి కేఎస్ హెచ్ఆర్ శర్మ, యుటిఎఫ్ నుండి ఎన్ సత్యనారాయణ, వసర్స్ ఆచారి , బి టి ఏ నుండి కె శ్రీనివాస్. ఎస్ టి యు నుండి ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి వినతి పత్రాలు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. సి ఆర్ ఎం టి లు పి కమలాకర్, కే,కరుణ సుందరి,ఎం విజయలక్ష్మి , ఎం నిర్మల కుమారి వినతి పత్రం అందజేసిన వాటిలో పాల్గొన్నారు. సిఆర్ఎంటి యూనియన్ జిల్లా అధ్యక్షులు పి కమలాకర రావు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం : మంత్రి నిమ్మల



ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం

గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేయడం జరుగుతుందని అందుకు తగ్గ పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఒక నిషేదిత ప్రాంతంగా చూసిందని, ప్రాజెక్టు చూడడానికి ఎవరిని అనిందించలేదని ప్రతిపక్ష నాయకులను, మీడియా కూడా చూడ్డానికి అనుమతించలేదని అన్నారు. 2020లో డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయితే ఆ విషయం తెలియక 2021 లో పూర్తి చేస్తాం 2020లో డిసెంబర్ లో పూర్తి చేస్తాం అని అప్పటి ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పారంటే అప్పటి ముఖ్యమంత్రి కి, అధికారులకు ప్రాజెక్టు మీద ఎంత అవ గాహన ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్త డయాఫ్రం వాల్ ని ప్రారంభించిన ఒక సంవత్సరంలో కాలంలో పూర్తి చేసే విధంగా పనులు చేపట్టామని అన్నారు. డయాఫ్రం వాల్ లో 950 మీటర్లు పొడవున 77 శాతం పనులు పూర్తి చేసామని అన్నారు. డయాఫ్రం వాల్ కు సమాంతరంగా ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ నిర్మిస్తున్నామని, ఫిబ్రవరి కల్లా డయాఫ్రం వాల్ పనులు పూర్తి అవుతాయని ఆయన అన్నారు. ప్రాజెక్టులో కీలకమైన ప్రధాన డ్యాం ఈసిఆర్ఎఫ్ డామ్ గ్యాప్ వన్ లో డయాఫ్రమ్ వాల్ కి అటు ఇటు 20 మీటర్లు నకు రాక్ తో 700, 770 రాక్ సైజులో ఫిల్లింగ్ చేయడం జరుగుతుందని, అత్యంత కీలకమైన ఈసిఆర్ఎఫ్ పనులు ఫిబ్రవరి, ఏప్రిల్ లో గ్యాప్ టు లో మొదలు పెట్టడం జరిగిందని 2027 డిసెంబర్ కి అన్ని పనులు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. దశాబ్దాల నుండి పెండింగ్లో ఉన్న సొరంగాల పనులను కూడా పూర్తి చేస్తామని, 2026 జూన్ కల్లా కుడి, ఎడమ కెనాల్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టులకు డిపిఆర్లో మూడు దశలలో పనులు కేటాయించామని మొదటి దశ రైట్ కెనాల్ నుండి కృష్ణ, కృష్ణ నుండి నల్లమల సాగర్ వరకు తీసుకోవాలని డిపిఆర్ పిలవడం జరిగిందని, మూడో దశలో నల్లమల సాగర్ నుండి శ్రీశైలం రివర్స్ పంపుల ద్వారా శ్రీశైలం తీసుకెళ్లడమా బనకచర్ల సోమశిల తీసుకెళ్లడం అనేది నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకముందే నిర్వాసితులకు ప్యాకేజీ ఇస్తామని అన్నారు. ప్రాజెక్టుకు తెలంగాణ ఒరిస్సా రాష్ట్రాల నుండి ఎటువంటి అడ్డంకులు ఉండవని అన్నారు. 2027 డిసెంబర్ నాటికి సంవత్సరం ముందే నిర్వాసితులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ఈ సంవత్సరం సంక్రాంతికి 900 కోట్లు దీపావళికి 1000 కోట్లు ఏడాదిలో 2000 కోట్లు, గత ఏడాది 700 కోట్లు నిర్వాసితులకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనిని ఆయన అన్నారు. 41.15 మీటర్ల కాంటూరు పరిధిలో నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్, పునరావాసం, భూసేకరణ పూర్తి చేస్తామని, తదనంతరం 45.72 మీటర్ల కాంటూరు పరిధిలో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ, పునరావాసం పూర్తి చేయాలని ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, పోలవరం మండల టిడిపి అధ్యక్షులు మంగిన వెంకటరమణ, జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, మెగా ఇంజనీరింగ్ కంపెనీ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు నల్ల రాంబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ అదనపు ఎస్పీగా జి మునిరాజా బాధ్యతలు స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

గురువారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏ.ఆర్ అదనపు ఎస్పీ గా జిముని రాజా పదవి బాధ్యతలను స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఏలూరు జిల్లా ఏఆర్ అదనపు ఎస్పి జి. ముని రాజా ఈరోజు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జి. ముని రాజా తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. ఏఆర్ వ్యవస్థలో ముందుగా ఆర్ఎస్ఐ గా 1992 లో ఎంపిక కాబడినట్లు, గ్రే హ్యాండ్స్ కర్నూలు, 2000 సంవత్సరములు రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందినట్లు కడప, అనంతపురం, టిటిడి విజిలెన్స్ అనంతపురం, 2010లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతిని పొంది తిరుపతి ఏఆర్, అనంతపురం, ఎస్.టి.ఎఫ్, కళ్యాణ్ డ్యాం పిటిసి నందు పని చేసినట్లు, అదనపు ఎస్పీ ఏఆర్ గా పదోన్నతిని పొంది ఏలూరు జిల్లాలో పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు వారి యొక్క స్వస్థలం చిత్తూరు జిల్లా అని వారి విద్యా అర్హత ఎంఏ అని, ఆర్ఎస్ఐగా పోలీస్ వ్యవస్థలో చేరి అంచెలంచెలుగా పదోన్నతి పొందుతూ ఉన్నత స్థానానికి చేరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆలోచనలకు అనుగుణముగా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం (ఏఆర్) పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తానని హామీ ఇచ్చారు. సిబ్బంది సమస్యలను ఎప్పటి కప్పుడు ఎస్పీ యొక్క దృష్టి కి తెలియ చేసి సదరు సమస్యలను పరిష్కరించి, సిబ్బంది యొక్క పని తీరును మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు నీ ముని రాజా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముని రాజా కి ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, ఆర్ ఐ సతీష్ , ఆర్.ఎస్. ఐ లు నరేంద్ర, భాస్కర రావు, సత్యనారాయణ, వెంకటేశు, అమరేశ్వర రావు లు ఏ ఆర్ ఎస్ ఐ లు పుష్పగుచ్చములు అందించి కలిసి జిల్లాలోని అధికారులు, ఏఆర్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మీడియా మిత్రులకు హెల్మెట్లు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

ప్రతిక్షణం ఉరుకులు పరుగులు పెట్టి విలేకరులు వారి ప్రాణాలను ప్రాణంగా పెట్టి వార్తలు సేకరించడం ఎంతో హర్షినియమని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జనసేన నాయకులు పదం వెంకటకృష్ణ, హేమంత్ రాజును ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జీలుగుమిల్లి గ్రామంలోని గడ్డమనగు రవి కుమార్ నివాసంలో, జనసేన నాయకులు పద్దం వెంకటకృష్ణ, తెల్లం హేమంత్ సహకారంతో పాత్రికేయ మిత్రులకు హెల్మెట్లను పంపిణీ చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ, పాత్రికేయుల భద్రత కోసం హెల్మెట్లు ఎంత ముఖ్యమో వివరించారు. మీడియా ప్రతినిధులు ప్రజల సమస్యలు, సంగతులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి రక్షణ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధికార ప్రతినిధి గడ్డమనుగులు రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటిరాము, జీలుగుమిల్లి ఎస్సై, క్రాంతి కుమార్, కామయ్యపాలెం ఎంపిటిసి నాలి శ్రీను, ఎంపీపీ కోర్స పోచమ్మ, పోస్టల్ డిపార్ట్మెంట్ పి దుర్గారావు, కూటమి నాయకులు, మండల నలుమూలల నుండి వచ్చిన విలేకరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

నేడు నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ 3.0 నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సమూల సంస్కరణలలో భాగంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ (పి టి ఎం) నిర్వహణకు శ్రీకారం చుట్టిందని, గత జూలై 10 న జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటుఎయిడెడ్, ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్, జూనియర్ కళాశాలలో మెగా పిటిఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. అదేరీతిలో ఈ నెల 5వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల విద్యా పురోగతి కోసం ప్రజల భాగస్వామ్యం ముఖ్యంగా తల్లితండ్రుల పాత్ర మెగా పిటిఎంలో కీలకమన్నారు. జిల్లాలోని 1748 ప్రభుత్వ , ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో లక్షా 19 వేల 397 మంది విద్యార్థిని, విద్యార్థులతో పాటు వారి వారి తల్లితండ్రులు పాల్గొంటారని అందుకు తగినవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభవుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 'మెగా పేరెంట్స్ మీట్'లో ముందుగా విద్యార్థులతో రూపొందించబడిన ఇన్విటేషన్ తో అతిధులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అనంతరం తల్లితండ్రులు టీచింగ్ లెర్నింగ్ మెషీన్స్ ఎగ్జిబిషన్ , స్పోర్ట్స్ మెటీరియల్, లైబ్రరీ బుక్స్ పరిశీలిస్తారన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, తదితర అంశాలపై తెలియజేస్తారన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులతో సహపంక్తి భోజనకార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలో 'మెగా పేరెంట్స్ మీట్'ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## రహదారి బంగ్లా నుండి పెట్రోల్ బంకు వరకు గల ఆక్రమణలను తొలగిస్తాం

గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి – రవి నాయక్



ప్రజా భూమి ప్రతినిధి – కామవరపుకోట

గ్రామ పంచాయతీ పరిధిలో ఆస్తులు,స్థలాలు ఆక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకోబడును అని కామవరపుకోట గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి వి.రవి నాయక్ అన్నారు. గురువారం స్థానిక చౌతన సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు కి అడ్డంగా తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం చేస్తున్న పలు బండ్లులను పంచాయతీ సిబ్బంది తొలగించారు. అనంతరం పంచాయతీ పారిశుధ్య సిబ్బందితో అక్కడ ఎటువంటి చెత్త చెదారం లేకుండా శానిటేషన్ పనులు చేయించారు. కొత్తూరు గ్రామంలోని స్థానిక రహదారి బంగ్లా నుండి పెట్రోల్ బంకు వరకు గల ఇరువైపుల షెడ్లను, ఇతర వస్తువులను ఆక్రములను తొలగిస్తామనిఅన్నారు. ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్డు లోని వీరువైపులా గల ఆక్రమణలు తొలగిస్తామని ఆయన అన్నారు.

## ప్రజా దర్బార్‌లో వచ్చిన వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

అవసరార్థులకు ఆర్థిక చేయూతనందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఒకపక్క ప్రజాదర్బారు ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూనే, మరోపక్క అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన ఆయన వారికి భరోసా కల్పించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి గురువారం బిజీబిజీగా గడిపారు. యధావిధిగా తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమంలో వారి వినతులను స్వీకరించారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ధైర్యం చెపుతూ వచ్చారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇదేసమయంలో అనారోగ్యంతో బాధపడుతున్న 22 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13లక్షల 81వేల రూపాయల విలువైన చెక్కులను అందించిన ఎమ్మెల్యే బడేటి చంటి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి నేటివరకూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 4కోట్ల రూపాయలను అవసరార్థులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించినట్లు చెప్పారు. దీనిద్వారా సుమారు 385 మంది బాధితులకు న్యాయం చేసినట్లు వెల్లడించారు. అలాగే పేదల సమస్యలను, ఇబ్బందులును స్వయంగా తెలుసుకుంటున్నామన్న ఆయన వాటికి పరిష్కారం చూపే విషయంలో రాజీలేకుండా పోరాడుతున్నామన్నారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, వారికి సాయమందించే విషయంలో టిడిపి క్యాడర్ కూడా సమిష్టిగా పాటుపడుతోందన్న ఆయన ప్రజలకు ఏలోటూ లేకుండా చూడడంతో పాటూ, వారికి నమ్మకం, భరోసాతో కూడిన పాలన అందించడమే తమ అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి ఏలూరు నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## పిల్లలు లేకుండాగానే అంగన్వాడీ కేంద్ర నిర్వహణ

మెమో జారీ చెయ్యమని ఆదేశించిన జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డా. వంటిపల్లి విజయకృష్ణ



కామవరపుకోట మండలం కొండగూడెంలోని అంగన్వాడి కేంద్రాన్ని స్థానికుల ఫిర్యాదు మేరకు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డా. వంటిపల్లి విజయకృష్ణ ఈరోజు ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం 11:30 గంటలకు కేంద్రాన్ని పరిశీలించిన సమయంలో అక్కడ అంగన్వాడి వర్కర్ గానీ పిల్లలు గానీ లేకపోవడం పెద్దఎత్తున అనుమానాలను రేకెత్తించింది. అదేవిధంగా పిల్లలకు ఇవ్వాల్సిన గుడ్లు, పాలు పంపిణీ చేయకపోవడం, వంట కూడా చేయకపోవడం, కేంద్రంలో సరుకులు, కూరగాయలు లేకపోవడం, పిల్లలు ఉండాల్సిన చోట మంచం వేసి ఉండటం వంటి అంశాలను ఆయన తీవ్రంగా పరిగణించారు. తరువాత పిల్లలను తీసుకువచ్చి వంట చేస్తామని చెప్పడం కూడా నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితిని పూర్తిగా పరిశీలించి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అంగన్వాడి అధికారులను డా. వంటిపల్లి విజయకృష్ణ ఆదేశించారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శుక్రవారం 5, డిసెంబర్ 2025

## డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రారంభోత్సవం

### పాల్గొన్న బండారు సంజీవ్, బండారు శ్రీనివాస్.



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధులు రూ.22లక్షలతో నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయాన్ని గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చే ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన అంశం అని ఈ సందర్భంగా బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ప్రతిభను కనుపరచిన శ్రీ చైతన్య విద్యార్థులు



ప్రజా భూమిప్రతినిధి– కొత్తపేట

రావులపాలెం – రిలయన్స్ ధీరుభాయి అంబానీ డిస్టిక్ లెవెల్ క్విజ్ పోటీల్లో రావులపాలెం కి చెందిన కె.గ్రీష్మ, ఎన్.దీక్షిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో 3వ స్థానాన్ని సాధించారు. ఈ ఇద్దరు విద్యార్థులు, క్విజ్ పోటీలో వారికి ఉన్న జ్ఞాన నైపుణ్యంతో అద్భుత ప్రతిభను కనుపరచి ఆత్మవిశ్వాసంతో పోటీలో పాల్గొని జిల్లా స్థాయిలో మూడవ స్తానం సంపాదించారు. ఇంతటి గొప్ప ప్రతిభను కనుపరచిన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యతులో వీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీ చైతన్య స్కూల్ రీజినల్ ఇంచార్జి నరేష్, ప్రిన్సిపాల్ జగదీష్ అభినందిచారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జి వైఎస్.ఎన్ మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇంచార్జి కుమారి, ప్రీ ప్రైమరీ ఇంచార్జి రాజేశ్వరి, ఉపాధ్యాయ బృదం పాల్గొన్నారు.

## తాడేపల్లిలో (పి ఏ సి) సజ్జలను కలిసిన ఒంటెద్దు వెంకన్న నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా గురువారం తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పిఏసి) కన్వీనర్, సజ్జల రామకృష్ణారెడ్డి ని మరియు వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కార్యదర్శి పూత శివ శంకర్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వంటెద్దు వెంకన్న నాయుడు.

## రైతుల కొరకు ప్రాథమిక సహకార సంఘాలలో టార్పాలిన్లు ఏర్పాటు

### జె.సి టి. నిశాంతి



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఖరీఫ్ సాగుచేసిన రైతాంగానికి అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యాన్ని కాపాడుకునేందుకు అందుబాటులో తార్పాలిన్లు ఉంచడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధరల పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి గురువారం ఒక ప్రకటన ద్వారా రైతులకు పిలుపు నిచ్చారు. ఈ యొక్క సమాచారాన్ని కోనసీమ ప్రాంత రైతాంగం తెలుసుకొని తాము ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను రక్షించుకోవాలని ఆమె సూచించారు.అకాల వర్షాల ప్రభావం నుండి ధాన్యాన్ని రక్షించేందుకు ముందస్తు చర్యగా డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని 204 కొనుగోలు కేంద్రాలకు సంబంధించి సమీపంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో మొత్తం 5,228 టార్పాలిన్ పీట్లు అందుబాటు లో ఉంచడం జరిగిందన్నారు. రైతులు తమ పంట ధాన్యాన్ని రక్షించుకొనుటకు ఈ టార్పాలిన్లను పూర్తిగా ఉచితంగా సరఫరా చేయడం అవసరమైనప్పుడు సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంప్రదించి టార్పాలిన్లను తీసుకొని, వాడుకుంటూ ఆయా పనులు పూర్తయిన తర్వాత తిరిగి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు అప్పగించాలన్నారు. తార్పాలిన్లు అయినవిల్లి మండలంలో 307, ఆలమూరు 290,అల్లవరం 101, అమలాపురం 185, అంబాజీ పేట 147, ఆత్రేయపురం 366, ఐ పోలవరం 210, కపిలేశ్వరపురం 350, కాట్రేనికోన 210, కొత్తపేట 185, మల్కిపురం 93 మామిడి కుదురు 180 మండపేట 344, ముమ్మిడివరం 192, పి గన్నవ రం 217, కే గంగవరం 412, రామచంద్రపురం 520, రావులపాలెం 175 రాయవరం 307, రాజోలు రెండు 212, సఖినేటిపల్లి 25, ఉప్ప లగుప్తం 200 మండలాల వారీగా తార్పాలిన్లు అందు బాటులో ఉన్నాయన్నారు.అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి నష్టాలు జరగకుండా ఉండేందుకు ఈ సదుపాయాన్ని రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆ ప్రకటనలో ఆమె విజ్ఞప్తి చేశారు .

## ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం

### రాజమహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సారథి సినిమాస్ ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సారథి సినిమాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం నగరం పర్యాటకం, సంస్కృతి మరియు వినోద రంగాల్లో మరింత అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి తొలిమెట్టుగా ప్రసాదిత్యమాల్ ను భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో చలనచిత్ర అభివృద్ధికి అవసరమైన స్టూడియోలు, రీరికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్న క్రమంలో సారథి సినిమాస్ తో ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కొత్త ఫిల్మ్ పాలసీ తీసుకొస్తున్నామని ఈ క్రమంలో సినిమా రంగ పురోగతికి అవసరమైన అనేక విభాగాలు ఏపీకి రావాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సినిమా రంగ ఉన్నతికి అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి దుర్గేష్ భరోసానిచ్చారు. రాజమహేంద్రవరం నగరంలో కమర్షియల్ కాంప్లెక్స్ తో పాటు అద్భుతమైన మల్టీప్లెక్స్ ఏర్పాటు చేసిన ప్రసాదిత్యమాల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. డాల్బీ అట్మాస్ వంటి లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన ఈ స్క్రీన్స్ లో సినిమా చూస్తే సినిమా లవర్స్ అద్భుతమైన అనుభూతికి లోనవ్వడం ఖాయమన్నారు. సారథి సినిమాస్ స్క్రీన్స్ లో సాధారణ సినిమా చూసినా కూడా అద్భుత అనుభూతి కలుగుతుందన్నారు. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొని మొత్తానికి ప్రారంభానికి నోచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వినోదాన్ని అందించేందుకు ఇలాంటి ప్రాజెక్టు లు మరింతగా ముందుకు రావాలని ఆశిస్తున్నాను. సాంస్కృతిక వైభవం, ఘనమైన చరిత్ర కలిగి తెలుగు భాషకు తొలి నుడికారం దిద్దిన ఆదికవి నన్నయ్య పుట్టిన నేల రాజమహేంద్రవరం నగరంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మల్టీప్లెక్స్ ఏర్పాటు కావడం శుభ పరిణామన్నారు. గోదావరి, కోనసీమ అందాలను, ప్రకృతి సౌందర్యాలను అద్భుతంగా వెండి తెరకెక్కించిన దర్శకులు ఆదుర్తి సుబ్బారావు, విశ్వనాథ్ తదితరులు ఎందరో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ముంబయిలో సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ లో పాల్గొన్న అంశాన్ని ప్రస్తావించిన మంత్రి దుర్గేష్ ఏఐ ఆధారిత టెక్నాలజీతో సినిమా రంగం కొత్త పుంతలు తొక్కనుందని అన్నారు. ఈ సందర్భంగా సినిమా రంగానికి సంబంధించి ఆంధ్రాలో మొట్టమొదటి స్టూడియోగా దుర్గయ్య ప్రారంభించిన ధవళేశ్వరంలోని దుర్గా మూవీ టౌన్ స్టూడియో పేరుగాంచినదని గుర్తుచేశారు.

## వైభవంగా చెముడులంక గ్రామదేవత జాతర, తీర్థమహోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట



ఆలమూరు – ఆలమూరు మండలం చెముడులంక జాతీయ రహదారి చెంతన వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ ఏడాది జాతర చాలా వినూత్నంగా నిర్వహించారు. ప్రతిఏటా రాత్రి 9 గంటలకు ప్రారంభమై తెల్లవారే వరకు ఈ జాతర సాగేది. ఇలా చేయడం వల్ల రాత్రి సమయంలో శాంతిభద్రతల సమస్య తలెత్తి పోలీసులకు కూడా తలకి మించిన భారంగా మారుతుంది. మద్యం సేవించిన యువకులు వేరే ప్రాంతాల నుంచి ఈ జాతర్లో చొరబడి అల్లర్లు సృష్టించడం తో గతేడాది పోలీసులు లాఠీచార్జీ కూడా చేశారు. అలాగే రాత్రంతా ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆలయ కమిటీ వారికి కష్టంగా మారింది. అంతేకాక అర్ధరాత్రి సమయంలో గ్రామంలో జాతర తిరుగుతుంటే బయటకు వచ్చి చూసేవాళు కూడా అంతగా ఉండుటలేదు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ వారు బుధవారం మధ్యాహ్నమే జాతర ప్రారంభించి రాత్రి పది గంటలకు ముగించారు. గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఈ జాతర ఎంతో వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ కృష్ణ దేవరాయ కళ్యాణ మండపం వద్ద నిర్వహించిన బాణా సంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే గురువారం అమ్మవారి తీర్థ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారిని రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, స్థానిక ఎస్సై జి నరేష్ లు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఏలేశ్వరం నగర్ పంచాయతీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా అవసరాలు దేవి..

### –అభినందించిన ప్రత్తిపాడు బార్ అసోసియేషన్




ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా ఇటీవలే నియమితులైన అడ్వకేట్ అవసరాల దేవిని ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జ్ ఎల్. గోపీనాథ్ ని మర్యాద పూర్వకంగా కలిసి నియామకం విషయం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేసి పలువురి న్యాయవాదులు మాట్లాడుతూ ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ లో 1982 నుంచి ఇప్పటివంకు కూడా ఏ మహిళా ఈ విధమైన పదవి ని చేపట్టలేదు ఆ ఘనత మహిళ అడ్వకేట్ అవసరాల దేవికి దక్కడం చాలా సంతోషకరమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని పలువురు న్యాయవాదులు ఆకాంక్షించారు.

## పెద్ద శంకర్ల పూడి టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి టిడిపి కార్యాలయం లో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ప్రజా దర్బార్ గురువారం నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం లో భాగంగా గురువారం ప్రత్తిపాడు టిడిపి కార్యాలయానికి నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుండి ప్రజలు విచ్చేసి తమ సమస్యలను ఎమ్మెల్యే సత్య ప్రభ కి వినతి పత్రాల రూపంలో అందజేశారు. అందిన ఫిర్యాదుల్లో అధికశాతం సమస్యలను ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. ఇంకా మిగిలిన సమస్యలను కూడా వీలైనంత త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ తెలిపారు.

## రోగి చికిత్సకు రూ. 10 వేలు అందించిన వైసీపీ నేత రమణారావు

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



అమలాపురం.కొమరగిరిపట్నం కొత్త కాలనీ కు చెందిన దివ్యాంగుడు నెల్లి ఏడుకొండలు రోడ్డు ప్రమాదానికి గురై అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా ఏడుకొండలు కుటుంబం పేద కుటుంబం కావడంతో చికిత్స అందించేందుకు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.తాము పడుతున్న ఇబ్బందులను ఏడుకొండలు కుటుంబీకులు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమణారావు ఏడుకొండలు చికిత్స నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.బుధవారం ఏడుకొండలు కుటుంబ సభ్యులకు రూ.10వేలు రూపాయలను ను రమణారావు అందజేశారు.ఆర్థిక సాయం అందజేసిన రమణారావు కు ఏడుకొండలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాధనాల శ్రీను, నక్క సంపత్ కుమార్, చింతా సూరిబాబు, నాగవరపు పరశురాముడు ,నేరేడుమిల్లి శ్రీనివాసరావు, గంటా లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి

### కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–సఖినేటిపల్లి



అంతర్వేదిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమై న చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు గురువారం అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వా మి ఉత్సవాలు 2026 ఏర్పాట్ల పై అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరొందిన అంతర్వేది క్షేత్రం మహిమాన్వితమైనదన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో విరాజిల్లుతున్న నర్సింహుని క్షేత్రాలలో ఇది పురాణ ప్రసిద్ధి చెందింద న్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణానికి రాష్ట్రం నలుమూలల నుంచి వేలా దిగా భక్తులు తరలివస్తారన్నారు. స్వామివారి కల్యాణంలో భక్త కుటుంబాల వారే కర్తలుగా శుభ కార్యక్రమం జరిపించడంలో ముఖ్య భూమిక పోషిస్తు న్నారన్నారు.ఏటా మాఘ మాసంలో శుద్ధ సప్తమి (రథసప్తమి)నుంచి తొమ్మిది రోజులపాటు క్షేత్రంలో లక్ష్మీనరసింహుని దివ్య తిరుకల్యాణ మహోత్స వాలు కనుల పండుగగా సాగు తాయన్నారు. ఏడాది 2026 జనవరి 25 నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ ఉత్స వాలు కనుల పండుగగా నిర్వహించడం జరుగు తుందన్నారు. మాఘమాసం సూర్యభగవానుడికి ప్రీతికరమైందనీ రథ సప్తమి రోజు నుంచి కళ్యాణోత్స వాలు మొదలు పెట్టడం ఆనవాయితీగా వస్తోం దన్నారు. జనవరి 25న చంద్రప్రభ వాహన గ్రామో త్సవం, 26 హంస వాహ నంపై గ్రామోత్సవం ద్వజారోహణ 27 సింహ వాహన గ్రామోత్సవం 28 శ్రీ స్వామి వారి తిరు కళ్యాణో త్సవం 29 స్వామి వారి రథోత్సవం 30 పొన్న వాహనంపై గ్రామోత్సవం ఫిబ్రవరి ఒకటవ తేదీ చక్రవారి సముద్ర స్నానం ధ్వజారోహణ రెండో తేదీ పుష్పక వాహనం హంస వాహనం తెప్పోత్సవ కార్యక్రమాల అనంతరం ఉత్సవాలు ముగిస్తాయన్నారు. గత ఏడాది మాదిరిగానే అధికారులకు విధు లు బాధ్యతలను కేటాయించడం జరిగిందన్నారు. స్థాని క శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ గత ఏడాది కన్నా 20 శాతం భక్తుల రద్దీ పెరిగేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. అంతర్వేది ప్రాంతంలో ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ ప్రభావంతో 100 కిలోమీటర్లు వేగంతో ఈదురుగాళ్లు వేస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిందని అటువంటిది కేవలం 70 మీటర్లు వేగంతో ఎలా వచ్చిందో ప్రతి ఒక్క రూ సింహావలోకనం చేసు కోవాలని దానికి స్వామివా రి మహిమే కారణమని శాసనసభ్యులు తెలిపారు. దానికి దీటుగా ఈ ఏడాది ఉత్సవాలు నిర్వహించి స్వామివారి మహిమను విశ్వవ్యాప్తం చేయాలని సూచించారు స్వామి వారికి 9 బుధవారాలు 9 ప్రదక్షి ణలు చేసుకున్న తర్వాత హెూమం నిర్వహిస్తే దానివల్ల మహత్తరమైన ఫలితాన్ని పొందవచ్చునని చరిత్ర సూచిస్తుందన్నారు. ఏడాది ఉత్సవాలకు గరిష్టంగా 10 లక్షలు మంది భక్తులు తరలివచ్చే ఆస్కారం ఉంద ని దానికి తగ్గట్లు జిల్లా యం త్రాంగం ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా ఉత్స వాలను నిర్వహించుకునే బాధ్యత అందరిపై ఉంద న్నారు. ప్రోగ్రెసివ్ భక్తులు తాకిడి పెరిగేందుకు అవకాశం ఉందని రహదారి సౌకర్యాలు శానిటేషన్ వసతులు మెరుగుపర చాల్సిన అవసరం ఉంద న్నారు స్వామివారిని దర్శిం చుకునేందుకు అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. వాడపల్లి లో వసతులు మెరుగుపరచిన కారణంగా భక్తులు తాకిడి విపరీతంగా పెరిగి దేదీప్యమానంగా వెలుగొందుతోందని ఆ విధం గానే స్థానికంగా కూడా స్వామివారి మహి మలను తెలియ చెబుతూ కళ్యాణోత్సవాలు నిర్వహిం చాలని సూచించారు. మధ్యలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. అంతర్వేది కల్యాణోత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఇందుకు సంబంధించి ప్రభు త్వానికి లేఖలు రాయడం జరిగిందని మంత్రివర్యులు కూడా కోరడం జరుగుతుం దన్నారు. గత 4 సంవత్స రాల క్రితం రథం కాలిపో యిన పరిస్థితి మూలంగా అపరిస్కృతంగా దేవస్థానం ఉందని దీనిని ఒక ప్రాసెస్ ప్రకారం నిమజ్జనం చేయవ లసిన అవసరం ఉందన్నా రు. గతంలో కోనేరు తెప్పో త్సవం కొరకు ఉండేదని ఇటీవల కాలంలో ఆ కోనేటిని త్రాగునీటి అవస రాలకు వినియోగిస్తున్నా రని, మరల కోనేటిని పునరుద్ధరించి తెప్పోత్సవ నిర్వహణకు సిద్ధపరచాలని అందుకు సుమారుగా రూ.2 కోట్లు మేర అంచనా వ్య యం రూపొందించడం జరి గిందన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఐదు ఎకరాలలో బస్ టెర్మినల్ నిర్మిస్తే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుం దన్నారు. కోనేటి పునరు ద్ధరణ బస్ టెర్మినల్ నిర్మాణాలకు దాతలు ముందుకు వస్తే వారి పేరిట నిర్మాణాలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, జిల్లా ఎస్పీ రాహు ల్ మీనా ఆర్డీవో కే. మాధవి, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ ఛైర్మన్ రాజా కలిదిండి కుమార్ రామ గోపాల రాజా బహుళూర్ డిప్యూటీ కమిషనర్ రమేష్, అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ, ఈవో ఎం కే టి ఎన్ వి ప్రసాద్, డీఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

# బలవంతంగా భూములు తీసుకుంటే సహించేది లేదు

**• భూములు ఇవ్వడం రైతులకు ఇష్టం లేదు • నిబంధనలు పాటించకపోతే ఆందోళనలు**

**• ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పరిశ్రమల స్థాపన పేరిట రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కుంటే సహించేది చేయలేదని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్, రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రైతుల ఎవరికీ భూములు ఇవ్వడం ఏమాత్రం ఇష్టం లేదన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హిందూపురం లేపాక్షి మండలాల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసం రైతుల నుండి భూములను తీసుకోవడం గురించి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వాస్తవ సేకరణ కమిటీ హిందూపురం మండలంలో నందమూరి నగర్, మలుగూరు, చలివెందుల, రాచపల్లి, బాలంపల్లి, చెర్లోపల్లి, లేపాక్షి మండలంలోని కొండూరు, లేపాక్షి గ్రామాల్లో పర్యటించడం జరిగిందన్నారు. పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయడం కోసం భూములను సేకరిస్తున్నట్లు సెప్టెంబర్ 4 2025వ తేదీన మలుగూరు, బాలంపల్లి, చలివెందుల గ్రామ సచివాలయాలకు నోటీసులు పంపినట్లు రైతులు చెప్పారన్నారు. ఆ నోటీసుల్లో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన భూములను వెనక్కు తీసుకున్నట్లు పేర్కొనడం జరిగిందన్నారు. అయితే తాము గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా భూములన్నింటిలో రైతులు స్వాధీనంలో ఉంచుకొని సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో కొన్ని తోటలలో మామిడి, వక్క, అరటి, మల్బరీ, వరి తదితర పంటలు బోరు బావుల నుండి వ్యవసాయ బావుల నుండి సాగు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూసేకరణ చట్టం ప్రకారం రైతు భూములకు ఏ విధమైన పరిహారం చెల్లిస్తారో అదేవిధమైన పరిహారాన్ని అసైన్ మెంట్ భూములకు కూడా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ చట్టం మేరకు గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణ, సాంఘిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని అక్కడ ఉన్న కుటుంబాలన్నిటికీ నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో రైతులను విచారించినప్పుడు ఒక మలుగూరు గ్రామానికి మాత్రమే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వచ్చినట్లు తెలిసిందన్నారు. మిగిలిన ఏ గ్రామంలో కూడా గ్రామ సభలు జరిపి భూములు కోల్పోతున్నటువంటి రైతు అభిప్రాయాన్ని సేకరించినట్లుగా ఎవరూ చెప్పలేదని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో సాంఘిక పరిస్థితుల అంచనా కార్యక్రమాన్ని చేపట్టలేదని రైతుల పేర్కొన్నట్లు తెలిపారు. చట్ట ప్రకారంగా భూసేకరణను చేపట్టినట్లు కనిపించడం లేదన్నారు. రైతుల పొలాల్లోకి కూడా కమిటీ వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. వక్క, అరటి, కొబ్బరి, మామిడి, టేకు చెట్లు కనిపించాయని, కొన్నిచోట్ల వరి పొలం కూడా ఉందన్నారు. గ్రామాల్లో భూములు కలిగిన రైతులకు మాత్రమే కాకుండా, భూములు లేని వ్యవసాయ కూలీలకు కూడా జీవనాధారంగా ఉపాధిని కల్పిస్తున్న భూములను రైతుల నుండి తీసుకోవడం సమంజసం కాదన్నారు. భూములు కోల్పోతున్న రైతులు, రైతు కూలీలకు భవిష్యత్తులో ఏర్పాటయ్యే పరిశ్రమలలో ఏ విధమైన ఉద్యోగాలు కల్పిస్తారన్న విషయంపై ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టత లేదన్నారు. వ్యవసాయం వృత్తిగా ఉన్న కుటుంబాలు ఎంత ఉపాధిని కల్పిస్తూ ఆదాయాన్ని కలిగిస్తున్నాయి, ఆ కుటుంబాలకు అంతకంటే ఎక్కువ ఆదాయాన్ని కల్పించే ఉపాధి కల్పించే విధానాన్ని అవలంభిస్తున్నట్లు ప్రభుత్వం వైపు నుంచి విధాన ప్రకటనలు ఏమీ రాలేదని తెలిపారు. గ్రామాల్లో రైతులను ఎవరూ తమ భూములను ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేయలేదన్నారు. ప్రభుత్వాధికారులు ఎవ్వరూ కూడా తమ గ్రామాలలోకి వచ్చి ఈ భూసేకరణ చేస్తున్నట్లు చెప్పలేదని, అందుకు విరుద్ధంగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తమ గ్రామాల్లోకి వచ్చి తమతో బేరసారాలు సాగిస్తున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. గత సంవత్సరం రైల్వే లైనుకు, నేషనల్ హైవే వేయడానికి భూసేకరణ జరిపినప్పుడు భూములు కోల్పోయిన రైతులకు రూ.28 లక్షల నష్టపరిహారం చెల్లించారని, అయితే ప్రస్తుతం టేకులోడు గ్రామంలో రూ.12.60 లక్షల నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఇంతకుమించి నష్టపరిహారం రాదని ప్రైవేటు వ్యక్తులు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడి పొలాలను పరిశీలించిన తమకు చట్టబద్ధంగా జరగాల్సిన భూసేకరణ చట్టబద్ధంగా జరగడంలేదని, అందుకు విరుద్ధంగా జరుగుతోందని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే బాలకృష్ణ ఈ విషయంలో జోక్యం చేసుకొని భూములు సాగు చేసుకుంటున్నటువంటి రైతుల అభిప్రాయానికి వ్యతిరేకంగా భూసేకరణ జరపకుండా ఆ భూములన్నింటినీ రైతులకే దక్కేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాయకుంట్ల శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, సిద్ధారెడ్డి, జలసాధన సమితి నాయకులు చైతన్య గంగిరెడ్డి, జమీల్, అమానుల్లా, రైతు కూలీ సంఘం నాయకులు కాసీం, కార్మిక నాయకులు రవికుమార్, విద్యార్థి సంఘం నాయకులు బాబావలి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడి సమావేశాలేనా..?

**– గుంతకల్లు అర్బన్, రూరల్ లో..ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మొత్తం: 94, విద్యార్థులు: 9 వేల మంది**

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డిసెంబరు 5 వ తేదీన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సత్సంబంధం ఏర్పడి విద్యార్థుల భవిత పై శ్రద్ధ తీసుకునేలా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. కానీ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పి టి ఎం) ను కొన్ని పాఠశాలలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో హాజరు కావడం లేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం గాడి తప్పుతోంది. కనీసం మూడు నెలలకు ఒకసారి అయినా పాఠశాలకు వెళ్లి తమ చిన్నారుల ప్రవర్తన, విద్యా స్థాయి సామర్థ్యాలు తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. **కారణాలు ఇవే:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఎక్కువగా దినసరి కూలి, చిన్న చిన్న పనులు చేసుకుంటున్న వారే ఎక్కువ. ఒకరోజు ఈ సమావేశాలకు వెళితే ఆ రోజు పని పోతుందని చాలామంది తల్లిదండ్రులు రావటం లేదు. ముఖ్యంగా సమావేశాలకు నిర్ణయించిన సమయానికి రాకపోవటం సమయపాలన పాటించకపోవడంతో పిటిఎం నిర్వహణకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతిని ఒకేరోజు సమీక్షించడం ఉపాధ్యాయులకు

## అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు–అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్కోఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నశా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పోలీసు వారితో సమన్వయం చేసుకుని డ్రగ్స్ గంజాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని జూనియర్ కళాశాలల్లో జెఎన్టియు, ఎస్కేయూలలో ఇప్పటికే ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం పూర్తికాగా, ఈగల్ క్లబ్స్ తో కలిపి అన్నిచోట్ల అవగాహన కల్పించాలన్నారు. డీ-అడిక్షన్ సెంటర్ ప్రిజన్ వార్డ్ లకు అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, రైల్వే పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ యాక్టివిటీలను కొనసాగించాలన్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా డిసిఆర్బి ఇన్స్పెక్టర్ గంజాయి కేసుల గురించి వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామ్మోహన్ రెడ్డి, ఇంటెలిజెన్స్ బ్యూరో డిఎస్పి రాజగోపాల్, డీఎస్పీ శ్రీనివాసరావు, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.సుబ్రహ్మణ్యం, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ వలీ బాషు, ఈగల్ ఎస్ఐ హనుమంతు, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, రైల్వే అధికారి హమాన్ భాష, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్య పీడితులకు సీఎం ఆర్ ఎఫ్ భరోసా

**- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

అనారోగ్యం బారిన పడి మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసాగా తోడ్పడుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ జరిగింది. ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని అర్హత పొందిన 54 మందికి 28 లక్షల195 రూపాయలను ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ ఆర్థిక సాయం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన కల్పించడం కోసమే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

**- మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ వ్యాప్తంగా ఇంటి పన్నులు పెరిగినాయని, దీనిపై ప్రజలకు ఉండే సందేహాన్ని నివృత్తి చేయడం కోసమే పురపాలక సంఘ కార్యాలయంలో ఇంటి పన్నులపై అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను గురువారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏడు రోజులపాటు ఈ ప్రత్యేక కౌంటర్ లో అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయడంతో పాటు అధిక పన్నులు ఎవరికైనా వచ్చి ఉంటే వారు నేరుగా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది ఆయా గృహాలను పరిశీలన చేసి వాస్తవంగా అధిక పన్ను ఉంటే ప్రభుత్వానికి నివేదికను అందించి తగ్గించడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు తమ గృహాలకు, వాణిజ్య భవనాలకు అధిక పన్నులు వేశారని అవగాహన కౌంటర్ లో ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, పట్టణ వ్యాప్తంగా ఇంటి పన్నులు పెరుగుతున్నాయన్నది అవాస్తవమన్నారు. ప్రభుత్వం ఎటువంటి పన్నులు పెంచలేదని వారికి వివరించారు. గతంలో అప్పటి పరిస్థితుల రీత్యా, ప్రస్తుతం నివాసముంటున్న గృహాలపై మరో అంతస్తు నిర్మాణం చేయడం, ఇంటిని వాణిజ్య సముదాయ భవనంగా మార్చడం వంటివి చేశారని, ప్రభుత్వం దీనిపై జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జి ఐ ఎస్) సర్వే ద్వారా పన్నులను సరి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాఘవేంద్ర, నాగేంద్రమ్మ, రెవెన్యూ అధికారిణి విజయ భారతి, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ షావలి, సచివాలయ సిబ్బందితో పాటు పన్ను చెల్లింపు దారులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి ప్రారంభించిన 77 డివిజనల్ కార్యాలయాల్లో ధర్మవరం డివిజన్ ప్రారంభం

**-ధర్మవరంలో నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన బిజెపి నేత హరీష్ బాబు**



ప్రజా భూమి, ధర్మవరం

రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డి డి ఓ) కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం వర్చువల్ విధానంలో శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం డివిజన్‌కు కేటాయించిన నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయం స్థానికంగా ప్రారంభించబడింది. ఈ కార్యాలయాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరీష్ బాబు.. గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపు ఇవ్వడానికి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలకు సంబంధించిన అన్ని సేవలను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకురావడానికి, పరిపాలనా వ్యవస్థను పారదర్శకంగా, వేగంగా మరియు సమయబద్ధంగా మార్చడానికి ఈ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదేవిధంగా ధర్మవరం పరిధిలోని గ్రామాలకు అభివృద్ధి మరింత వేగంగా చేరేందుకు ఈ కొత్త కార్యాలయం కీలకం కానుంది. కార్యాలయ స్థాయిలో సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఇక అనవసరంగా గా జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. పంచాయతీ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతులు, నిధుల కేటాయింపు మరియు అమలు పర్యవేక్షణ ఒకే చోట జరగడం వల్ల పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది అని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అత్యంత ప్రజాహిత నిర్ణయం. పవన్ కళ్యాణ్ గారి అద్భుతమైన నిర్ణయంతో గ్రామాల అడుగడుగున అభివృద్ధి మరింత వేగం అందుకోబోతోంది. ధర్మవరం ప్రాంతం అభివృద్ధి బాటలో మరొక పెద్ద ముందడుగు ఇది అని అన్నారు. కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మండల్ జి.ఎస్. డబ్ల్యూ.ఎస్ అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామీణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల పాలనలో.. డిడిఓ కార్యాలయందే కీలకపాత్ర

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

పంచాయతీల పాలనలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డిడిఓ) కార్యాలయాలదే కీలక పాత్ర అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు పంచాయతీల పాలనలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నూతనంగా రూపొందించిన డిడిఓల వ్యవస్థను ఆయన గురువారం పర్చువల్గా ప్రారంభోత్సవం చేశారు. గుంతకల్లులో కూడా డి డి ఓ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పాలనలో కీలకపాత్ర వహించే పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూనుకుందన్నారు. ఇందుకు అవసరమైన సంస్కరణలపై దృష్టి సారించిందన్నారు. గ్రామపంచాయతీల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు నిరంతర పర్యవేక్షణకు డిడిఓ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ క్రమంలోనే గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కూడా డి డి ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారి తనంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుంతకల్లు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డిడిఓ) విజయలక్ష్మి, గుంతకల్లు సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, జనసేన పార్టీ గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో అరటి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించిన: ఎంపీ అంబికా




ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నా స్వస్థలమైన అనంతపురం జిల్లాలో అరటి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలపై గురువారం పార్లమెంటు సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతపురం జిల్లా దేశంలో ప్రధానమైన అరటి ఉత్పత్తి ప్రాంతంగా, అలాగే ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన రంగానికి హృదయంగా నిలుస్తోందన్నారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో కలిపి 40,000 హెక్టార్లకు పైగా భూమిలో అరటి సాగు జరుగుతోందన్నారు. అయితే ఈ సీజన్లో అరటి ధరలు పూర్తిగా కుప్పకూలిపోయాయిన్నారు. రైతులు, చేతికందిన పంట ఖర్చులకే డబ్బు రాకుండా తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు. పూర్తిస్థాయి ఉత్పత్తి వ్యయాల విషయానికొస్తేఅవి అంతకంటే భారంగా ఉన్నాయిన్నారు. ఈ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, పంటను మార్కెటుకు తరలించేందుకు రవాణా సాయం అందించాలని అధికారులకు ఆదేశించిన విషయం రైతులకు కొంత ఉపశమనం ఇచ్చిందన్నారు. అయితే ప్రతి సంవత్సరం పునరావృతమవుతున్న నిర్మాణాత్మక సమస్యలు ఇంకా పరిష్కారం కానే ఉన్నాయి. మా రైతులు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి అయ్యే అరటితో సమానమైన, చాలాసార్లు మరింత మెరుగైన, నాణ్యత పంటను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ, జాతీయ మార్కెట్లలో పోటీ పడలేకపోతున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఇండియన్ రైల్వేస్ విధించే అధిక రీఫర్ కంటైనర్ ఛార్జీలు అన్నారు. ఇవి శీతలీకరణ రవాణాను రైతులకు అందని ద్రవ్యంగా మార్చాయి. పైగా, ఖాళీగా తిరిగి వచ్చే కంటైనర్లకు పూర్తి ఎమ్టీ హోలేజి ఛార్జీలు విధించడం రైతులపై భారీ ఆర్థిక భారం పడేలా చేస్తోందన్నారు. ఈ రెండు సమస్యలు రైతుల లాభాలను దెబ్బతీస్తూ, పోటీ శక్తిని తీవ్రంగా తగ్గిస్తున్నాయి. దీనివల్ల ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన మార్కెట్లలో మా రైతుల పండ్లు తగిన స్థానం సంపాదించలేకపోతున్నారు. ఈ కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్లో రైతులు ఎదుర్కొన్న నష్టాలకు తక్షణ ఆర్థిక సహాయం అత్యవసరం అని ఎంపీ అన్నారు. అలాగే రీఫర్ ఫ్రైట్ రుసుములను సహజీకరించడం, ఖాళీ కంటైనర్ల ఎమ్టీ హోలేజి ఛార్జీలపై మాఫీ ఇవ్వడం ద్వారా రైతులపై పడుతున్న రవాణా భారం గణనీయంగా తగ్గుతుందన్నారు. ముఖ్యంగా, అనంతపురం నుంచి ముంబై, ఢిల్లీ వంటి ప్రధాన వినియోగ కేంద్రాలకు అరటి పండుకు ప్రత్యేక కార్గో రైళ్లు నడపడం ఎంతో ప్రయోజనకరం అన్నారు. ఇది మార్కెట్ ప్రాప్తిని పెంచి, అమ్మకాల దిగ్విజయాన్ని నిరోధించి, రైతులకు న్యాయమైన ధరలు లభించేలా చేస్తుందన్నారు. ఈ చర్యలు అరటి ధరలు పడిపోవడం వల్ల ఏర్పడిన తక్షణ సంక్షోభాన్ని మాత్రమే కాదు, రాయలసీమలో అరటి ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని అందిస్తాయిన్నారు. అలాగే లక్షలాది మంది రైతు కుటుంబాల జీవనోపాధిని రక్షిస్తాయిన్నారు. చివరిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని రైతుల పక్షాన నిలబడి అత్యవసర చర్యలు తీసుకోవాలని కోరారు.

# సిఆర్ఎంటి ల సమస్యలు పరిష్కరించాలి

## -ఎస్టియు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి రమణారెడ్డి డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పనికి తగిన వేతనం అందక చాలీచాలని జీతాలతో ఏ ఊరు ఇబ్బందులు పడుతున్న క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ (సిఆర్ఎంటి) సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఆర్ఎంటి లు చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం కలసపాడులోని ఎంఈఓ ఆఫీసు దగ్గర ఉపాధ్యాయ సంఘ నాయకులకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎంఈఓ లకు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులకు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మధ్య వారధిగా ఉండి అనేక రకాలుగా సహకరిస్తూ, విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న సిఆర్ఎంటి ల సమస్యల పరిష్కారంలో మాత్రం ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడం సరికాదన్నారు. వారి ప్రధానమైన సమస్యలైన విలీనమైన క్లస్టర్లలోనే కొనసాగించాలని, ఖాళీగా ఉన్న సిఆర్ఎంటి పోస్టులను భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని, 9 సంవత్సరాలుగా పెరుగుదల లేకుండా ఉన్న వేతనాలను తక్షణమే పెంచాలని,స్పష్టమైన జాబ్ చార్ట్ రూపొందించాలని, విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, ట్రావెలింగ్ అలవెన్స్ లను పునరుద్ధరించాలని, డీఎస్సీలో వెయిటేజ్ ఇవ్వాలని, పిఎఫ్ మరియు గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టకపోతే వారి ఉద్యమ కార్యాచరణకు ఎస్టియు మద్దతు ఇచ్చి వారి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఆర్ఎంటిలు జోహార్ తాజ్, మధుసూదన్ రావు,ఓబయ్య ఉన్నారు.

# సచివాలయ పరిసరాల్లో నిఘా ఏర్పాటు చేయండి

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



సచివాలయాల పరిసరాల్లో నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక 6వ సచివాలయాన్ని సందర్శించారు. అలాగే సమస్యలపై ఆరాతీసారు. సచివాలయంలో మౌలిక వసతులు, ప్రజల వినతుల పట్ల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం వెళల్లో మందు బాబుల బెడదతో మందు సీసాలు, ప్లాస్టిక్ గ్లాస్ లు ఎక్కడ చూసిన సచివాలయ పరిసరాల్లో దర్శనమిస్తున్నట్లు సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, తగిన చర్యలు చేపట్టాలని విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గంగులయ్య, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు

## ఆలయ అభివృద్ధికి సహకరించండి-ఆలయ చైర్మన్

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు మొట్ట మొదటగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయినాధునికి విశేష పూజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణం దీపాలంకరణలతో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయ దారులచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయినాధునికి కాకడ హారతి పంచామృతాభిషేకం, సహస్రనామా ర్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయము సాయంకాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు ఎందుకున్నారు. అన్నదాన కార్యక్రమాల కు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి :** ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఎస్ఐగా విష్ణు నారాయణ, అర్బన్ ఎస్సైగా తిమోతి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల ట్రాఫిక్ ఎస్ఐగా విష్ణు నారాయణ, పులివెందుల పోలీస్ స్టేషన్ అర్బన్ ఎస్సైగా తిమోతి బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్సైల సాధారణ బదిలీలో భాగంగా కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. పులివెందు ల అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విష్ణు నారాయణ ను పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. అలాగే పులివెందు ల అర్బన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ట్రైన్ ఎస్సై సుభహాన్ ను కలసపాడు ఎస్సైగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కలసపాడు లో పనిచేస్తున్న ఎస్ఐ తిమోతి పులివెందుల అర్బన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నారు. బదిలీ అయిన ఎస్ఐలు తక్షణమే ఆయా స్టేషన్ లలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.


**లింగాల ఎస్సైగా జగదీశ్వర్ రెడ్డి :**లింగాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ట్రైనీ ఎస్ఐ అనిల్ కుమార్ ప్రొద్దుటూరుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో దువ్వూరులో ట్రైన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జగదీశ్వర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## -ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

## -ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నా రు. గురువారం ఆయన నివాసం ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి కార్యకర్త సహనంగా పనిచేయాలని మనకు మంచి రోజులు మళ్లీ వస్తాయని ఆయన అన్నారు. 18 నెలల్లో రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దారుణం అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కాలేజీల ను ప్రభుత్వమే నడపాలని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

## దొంగ సంతకాలను గుర్తించిన ఎమ్మెల్సీ

## పద్ధతి మార్చుకోవాలిఅసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల అంకాలమ్మ పేట, భారతి వీధిలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి గురువారం అకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని రిజిస్టర్ ను ఆయన పరిశీలించారు. 11 మంది పిల్లలు ఉంటే అక్కడ మాత్రం ముగ్గురు ఉండడంతో మిగిలిన వారు ఎక్కడున్నారని టీచర్ ను అడగగా, పిల్లలకు జ్వరం వస్తూ ఉంటే ఇంటికి పంపించడం జరిగిందని ఆమె సమాధానం ఇచ్చారు. ఒకే పేరుతో రెండు, మూడు సంతకాలు చేసి గుడ్లు,పాలు తీసుకువెళ్ల డానికి ఆయన గుర్తించి ఆమెను అడుగగా, ఆమె సమాధానం చెప్పలేకపోవడంతో చిన్నారులకు అందించాల్సిన ఆహారం, సేవలలో ఎలాంటి నిర్ల క్ష్యం ఉండకూడదని, అవకతవకలు జరగకుండా పూర్తి బాధ్యతతో కేంద్రాన్ని నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించారు. ఇక మీదట ఇలా జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఆమెకు తెలిపారు. పిల్లలు సెంటర్ కు ఎంతమంది వస్తే వారికి మాత్రమే హాజరువేయాలని రానివారికి హాజరు వేయకూడదని తెలిపారు. వారికి మీరు ఎందుకు హాజరు వేశారని ఆమెను ప్రశ్నించారు. ఇకమీదట ఇలా జరగకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.

# డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి, జడ్పిటిసిమారెడ్డి లతా రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పులివెందుల డివిజన్‌లో ఏర్పాటు చేసిన డివిజన ల్ డెవలప్మెంట్ కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. అనంతరం వారు జ్యోతి ప్రజ్వలన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి-పంచాయతీరాజ్ వ్యవస్థలను మరింత బలపరచడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణను మరింత సమర్థవంతం చేయడంలో ఈ కార్యాలయం కీలక పాత్ర పోషించనున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ప్రజలకు మరో అడుగు అభివృద్ధి దిశగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శశిభూషణ్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు శిలాఫలకాన్ని ప్రారంభించారు.

# ఆర్ సి డి ఎస్ పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులుగా మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియామకం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణానికి చెందిన మాచిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్ సి డి ఎస్) పులివెందుల నియోజక వర్గ అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి గురువారం నియమించారు. ఈ సంద ర్భంగా మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకట సర్వోత్తమ రెడ్డి , జాతీయ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డి ,వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు బోరెడ్డి వరదారెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంలో మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లా డుతూ పులివెందుల నియోజకవర్గంలో ఏ రెడ్డి కుటుంబానికి ఇబ్బంది వచ్చినా, నేను నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, రెడ్లందరినీ ఐక్యతగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తా అన్నారు. సమాజంకోసం పనిచేయడం నా కర్తవ్యం అని పేర్కొన్నారు.

# జిల్లాలో పల్స్ పోలియో అం టువ్యాధుల పై అవగాహన సదస్సు - జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు

ప్రజా భూమి, కడప సిటీ :




గురువారం కడపజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు అధ్యక్షతన పల్స్ పో లియో కార్యక్రమం పై,ఆర్ సి హెచ్ 2.0 కార్యక్రమం పై, జెండ ర్ బెస్ వైలెన్స్ పై, స్క్రబ్ టైపస్ వ్యాధిపై అవగాహన కల్పించు టకు జిల్లాలోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయ ములో సమావేశము నిర్వహించిన్నారు 21-12-2025వ తేదీ న జరగబోయే పల్స్ పోలియో పోలియో కార్యక్రమములో 0-5 సంవత్సరముల పిల్లలందరికీ పోలియో చుక్కలు వెయ్యాల ని,హై రిస్క్ ప్రాంతాల్లో ఉండే 0-5 సంవత్సరముల పిల్లలను గుర్తించాలని,వి వి ఎంమ్,రిపో ర్టింగ్ ఫార్మేట్స్ గురించి తెలుపు తూ,పల్స్ పోలియోని విజయ వంతం చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాలాధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ పి హె చ్ సి వైద్యాధికారులకుతెలియజేశారు. మాతా శిశు సంరక్షణ కొరకై అందించే వైద్య సేవలు అన్నియు క్రమం తప్పకుండా ఆర్ సి హెచ్ పోర్టల్లో ఎప్పటి కప్పుడు ఆన్లైన్ నందు నమో దు చెయ్యాలని డాక్టర్ ప్రవీణ్ డి.పి.ఎమ్.ఓ. తెలియచేశారు. లింగ ఆధారిత హింస,లీగల్ కే ర్ పై గర్భస్థ లింగ నిర్ధారణ పరి క్షలు చట్టరీత్యా నేరమని,సమా జంలో ఆడ,మగ సమానమని, మహిళలకు విద్యా,ఆర్థిక స్వా తంత్రము,సామాజిక గౌరవము చట్టపరమైన రక్షణ అందించా లని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలి పారు. స్క్రబ్ టైపస్ వ్యాధిపై ఎం ఎల్ పి లు,ఆశ, ఏఎన్ఎం ల ద్వారా ప్రజలలో అవగాహ న కల్పించాలని ఆయన అన్న రు. ఈ కార్యక్రమములో డాక్టర్ రవి,డాక్టర్ వెంకట చంద్రారెడ్డి , భారతి డెమో, ప్రోగ్రాం ఆఫీసర్స్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల,పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘం సంయుక్త కార్యదర్శిగా మౌలాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప సచివాలయ ఆవరణంలోని డ్రైవర్ల సంఘం కార్యాలయంలో ఏపీ నాలుగవ తరగతి ఉద్యోగ సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ మొత్తం ఎన్నిక ఏకగ్రీవంగా మూసింది ఇందులో భాగంగా పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న మౌలాలిని కడప జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల ఆనంద వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు నాగమునికి, ప్రధాన కార్యదర్శి మున్వర్ ఆలీ బేకింగ్ కు కమిటీ సభ్యులు మౌలాలి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతగా ఉద్యోగం సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా ఒంటిమిట్ట కోదండ రాముడి పౌర్ణమి కళ్యాణం

## భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో గురువారం పౌర్ణమి సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా, భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మంగళ వాయిద్యాలతో, వేద మంత్రోచ్చారణలతో మారుమ్రోగింది. వేద పండితుల ఆశీర్వాదంతో అర్చకులు పవన్, శ్రావణ్‌లు శాస్త్రోక్త పద్ధతిలో సీతారాముల కల్యాణ క్రతువును నిర్వహించారు. ప్రథమంగా పుణ్యాహవచనం, గణపతి పూజ, నవగ్రహ పూజలు నిర్వహించి అనంతరం మంగళసూత్ర ధారణ, జీలకర్ర-బెల్లం ఘట్టం, తళంబ్రాల ఘట్టం వంటి ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులుతరలి వచ్చారు. తెల్లని పట్టు వస్త్రాలతో, ధగధగలాడే ఆభరణాలతో శోభిల్లుతున్న స్వామి - సీతామాతల అలంకరణ అందరి మనసులను ఆహ్లాదపరిచింది. కళ్యాణం అనంతరం స్వామివారికి మహా మంగళ హారతి, ప్రత్యేక అర్చనలు, నైవేద్య సమర్పణలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్‌తో పాటు టీటీడి అధికారులు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తుల రాకతో పౌర్ణమి పండుగ వాతావరణం నెలకొంది. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా, ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కుటుంబ సమేతంగా హాజరైన భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం - ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు అవసరం: చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాజంపేట బోయనపల్లెలో నూతన డిఎల్పిఓ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్‌తో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడిన చమర్తి జగన్ మోహన్ రాజు గారు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం సమయానుకూలమని పేర్కొంటూ, స్థానిక సంస్థలను బలోపేతం చేయడంతో పాటు పాలనాపరమైన సంస్కరణలు సమర్థంగా అమలు కావాలని ఆయన అధికారులను ఆదేశించారు డిఎల్పిఓ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, తెలుగుదేశం-జనసేన నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపి ఫైబర్ నెట్ మాజీ చైర్మన్ జీవి రెడ్డిని కలిసిన టిడిపి యువ నాయకులు



ప్రజాభూమి, వేముల

హైదరాబాద్ లోని బంజారాహిల్స్ నందు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సీనియర్ న్యాయవాది, ఏపీ ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ జీవిరెడ్డి నూతన లా కార్పొరేట్ ఆఫీస్ ఓపెనింగ్ చేసిన సందర్భంగా బుధవారం టిడిపి యువ నాయకులు ఎమ్. వేణుగోపాల్ రెడ్డి తన స్నేహితులతో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

# నూతన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్

యల్లటూరు శ్రీనివాస రాజు




ప్రజాభూమి, రాజంపేట రాష్ట్రవ్యాప్తంగా కొత్త డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసుల డి డి ఓ ప్రారంభంలో చిత్తూరులో డీడీవో కార్యాలయాన్ని స్వయంగా ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి ,పవన్ కళ్యాణ్ అదేవిధంగా రాజంపేటలో



నూతన డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ (ఐ.ఏ.ఎస్) గారు మరియు అధికారులు, ప్రజాప్రతినిధులుతో పాటు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ,పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థను మెరుగు పరుస్తూ గ్రామాల్లో మెరుగైన రోడ్డు, తాగు నీటి సౌకర్యం, మెరుగైన ఆరోగ్యం, ఇతర మౌలిక వసతులు అందిస్తూ ముందుకు నడుస్తున్న , పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తూ. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషమని తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి - జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పిటిసి షబ్బీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్ మండెం, అల్లం సుబ్రహ్మణ్యం, శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్ చేయని డిపాజిట్ల విషయంలో భారత రిజర్వ్ బ్యాంకు తీసుకొచ్చిన కొత్త నిబంధనలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట స్టేట్ బ్యాంకు సౌకర్యాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో బ్యాంక్ మేనేజర్ ఎం హసీనా వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంక్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌తో పాటు సీఎఫ్ఎల్ కౌన్సిలర్ నాగమునెయ్య పాల్గొని ఖాతాదారులకు కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కార్యకలాపాలు లేని ఖాతాలు 'క్లెయిమ్ చేయని డిపాజిట్లు గా పరిగణించబడతాయని, అలాంటివన్నీ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డీఈఏఎఫ్ (డిపాజిట్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్) ఖాతాకు బదిలీ అవుతాయని వివరించారు. ఖాతాదారులు తమ డబ్బును కోల్పోయే పరిస్థితులు తలెత్తకుండేందుకు ప్రతి ఖాతాకు నామినీ నమోదు చేయడం తప్పనిసరినని, నామినీ లేకపోతే భవిష్యత్తులో డిపాజిట్‌ను తిరిగి పొందడం క్లిష్టమవుతుందని స్పష్టం చేశారు రిజర్వ్ బ్యాంకు కల్పించిన 'క్లెయిమ్ చేయని డిపాజిట్ల ఉపసంహరణకు ప్రత్యేక అవకాశం'ను ఖాతాదారులు తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, సీఎఫ్ఎల్ కౌన్సిలర్ వెంకట్ సుబ్బయ్యతో పాటు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు అధికారులు ఖాతాదారులను సమయానుకూలంగా ఖాతా వివరాలు నవీకరించుకోవాలని, నామినీ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం



ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట:
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. గురువారం చిత్తూరు తిరుపతి ఉమ్మడి జిల్లా పర్యటన నిమిత్తం ఉదయం 10.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విమానాశ్రయం వెలుపల ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్ . వెంకటేశ్వర్ ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, అరవ శ్రీధర్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహ రాచారి శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాసరావు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికినవారిలో ఉన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఉదయం 10.40 గంటలకు రోడ్డు మార్గాన చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్ళారు.







# భారీ వర్షాలకు ముంపునకు గురైన వరి పొలాలను పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి – మనుబోలు
నెల్లూరు జిల్లా మనుబోలు మండలంలో భారీ వర్షాలకు ముంపునకు గురైన వరి పొలాలను పరిశీలించిన సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నష్టపోయిన రైతులను పకలరించి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చిన సోమిరెడ్డి, అన్నదాతలతో పాటు పేదలకు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి వెంట ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ పొన్నూరు.రామకృష్ణయ్య, మనుబోలు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు...





# తిన్నెలపూడి పంచాయతీ ప్రజలకు దాహం తీర్చిన సర్పంచ్ కర్లపూడి.పెంచలయ్య, పంచాయతీ సెక్రెటరీ షేక్. రియాజుద్దీన్



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా కోట మండలం తిన్నెలపూడి పంచాయతీలో దిత్వా తుఫాన్ కారణంగా గత మూడు రోజుల నుండి కరెంటు లేనందున తిన్నెలపూడి పంచాయతీ ప్రజలు తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిన్నెలపూడి సర్పంచ్ కర్లపూడి పెంచలయ్య సహకారంతో తిన్నెలపూడి పంచాయతీ సెక్రటరీ షేక్.రియాజుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం నాడు పంచాయతీ మోటార్లకు జనరేటర్లు ఏర్పాటు చేసి వారికి నీరు అందించడం జరిగింది. ఈ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

# రోడ్డు వేసుకున్నారు..తూము పెట్టడం మరిచారు..



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా కోట మండలం చెందోడు గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి వెళ్లే మెయిన్ రోడ్డు నుండి పాత హరిజనవాడ మరియు పొలాలకు వెళ్లే సిమెంట్ రోడ్డు మార్గంలో కొంత మంది నివాసాల వద్ద నుంచి సిమెంటు రోడ్డుకు కలిపే రోడ్డును వేశారు. మధ్యలో తూము వేయటం మరవడంతో ఆ నివాస గృహాల మధ్య పెద్ద ఎత్తున మురుగు పేరుకు పోయి వర్షపు నీరు చేరి అవి ఇళ్లల్లోకి చేరుతూ పలు రాగాల బారిన ఆ ప్రాంత వాసులు పడుతున్నారు. కొంత మంది గృహాల నుంచి సిమెంటు రోడ్డుకు వెళ్లే మార్గంలో కలిపేందుకు రోడ్డు నిర్మించారు. గ్రావెల్ తోలించుకున్నారు. గ్రావెల్ రోడ్డుకు సిమెంట్ రోడ్డుకు మధ్య ఎటువంటి తూము ఏర్పాటు చేయకపోవడంతో నివాస గృహాల మధ్య మురుగు పేరుకు పోయిఉంది. దీంతో ఆ ప్రాంత మంతా దుర్వాసన వెదజల్లుతూ వర్షపు నీరు వ్యర్థాల నీరు పేరుకుపోయి అస్తవ్యస్తంగా మారి ఉంది. ఈ విషయాన్ని పలుమార్లు ఆ గ్రావెల్ తోలిన వారిని అడుగుతున్న పట్టించుకోకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఆ ప్రాంతమంతా ఖాళీగా ఉన్న ప్లాట్లలో నీరు చేరిపోయి ఆ నీరు తిరిగి నివాస గృహాలలోకి చేరడంతో ఆ ప్రాంతాలలో నివసించేవారు అనారోగ్యాల పాలవుతున్నారు. కావున చెందోడు పంచాయతీ పాలకులు అధికారులు మండల స్థాయి అధికారులు ఈ ప్రదేశాన్ని పరిశీలించి నీరు అక్కడ నిల్వ ఉండకుండా వాటిని పొలాలకు వెళ్లే కాలవలో కలపాలని దానికి తగిన తూము ఏర్పాటు చేయాలని చెందోడు ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రాంత వాసులు అనారోగ్యాల పాలు కాకముందే ఈ పనిని చేయించాలని ఆ ప్రాంత వాసులు అధికారులకు పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు...



# జల దిగ్బంధంలో దళిత వాసులు



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం ఎర్రగాటిపల్లి పంచాయతీలోని బుర్లవారిపాలెం హరిజనవాడ దళితులు దిత్వా తుఫాను అధిక వర్షాల కారణంగా జల దిగ్బంధంలో చిక్కుకు పోయి ఇండ్లలోకి వర్షపు నీరు చేరిపోయి నానా అవస్థలు పడుతూ జీవనాధారం చేస్తూ ఉన్నారు. మూడు రోజుల నుంచి అధికంగా వర్షం కురుస్తుండడం వల్ల ఊరిలో డ్రైనేజీలు లేకపోవడం వల్ల సీసీ రోడ్లు గ్రామంలో ఎత్తు అయినందు వలన ఇళ్లలోకి నీరు చేరిపోయి ఊరిని దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంది. పంచాయతీ కార్యాలయము అంగన్వాడీ భవనము నిద్రిస్తున్న ఇళ్లలోకి నీరు ఒక్కసారిగా చేరి పోయి ఎటువంటి సహాయార్థం లేకుండా ఊరి మధ్యలో పాములు, మురుగ నీరు చేరిపోయి రోగాలు ప్రభులుతున్నందువలన దళితులు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. ఎర్రగాటిపల్లి సర్పంచి గాని, మండల అధికారులు ఎమ్మార్వో, ఎంపీడీవో, సిబ్బంది, ప్రగల్బాలు పలికే ప్రజా ప్రతినిధులు అటు వైపు చూసే నాథుడే కనబడటం లేదు అని ప్రజలు చెబుతున్నారు. పంచాయతీ నిధులను సంబంధిత ఇరిగేషన్, పంచాయతీరాజ్, సర్పంచ్ మరియు నాయకులు కలిసి దళిత గ్రామానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా దుర్వినియోగం చేసి ఊరిని భ్రష్టు పట్టించారు. అనేది ఊరి గ్రామస్తులు చెబుతున్న మాట. ఇలాంటి సమయాలలో ప్రభుత్వాలు విడుదల చేసిన 15వ ఆర్థిక నిధులను సర్పంచుల ద్వారా దుర్వినియోగం అయిన రుణము గ్రామ అభివృద్ధికి మరియు ఇబ్బందులకు ఉపయోగపడదా అనేది ప్రజలు మరియు మీడియా విమర్శిస్తున్న మాటలు. దళిత నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ ప్రస్తుత మండల పరిస్థితులను అవగాహన చేసుకుని సహాయార్థాలను అధికారుల ద్వారా ప్రజాప్రతినిధుల ద్వారా పంపిణీ చేపిస్తే వారి రుణాన్ని ప్రజలు ఎప్పటికీ మరచిపోరూ అన్నది విశ్లేషకులు ఆలోచన. ఎర్రగాటిపల్లి పంచాయతీలోని బుర్లవారిపాలెం దళితులు ఏ జీవనాధారం లేక అధికారుల సహాయార్థం కోసం ఎదురు చూస్తున్నారు. సంబంధిత సిబ్బంది కుటుంబాలను గుర్తించి వారికి సహాయము మరియు తాత్కాలిక నిల్వ ఉన్న నీటి డ్రైనేజీని పరిష్కారం చేస్తే ప్రజలు సంచరించే దానికి సులభదాయంగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు...

# దిత్వా తుఫాన్ బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## -ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ






ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి
తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణ దిత్వా తుఫాన్ ప్రభావితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని బొగ్గులుమిట్ట, కాంపాళెం, బంగారుపేట తదితర లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇళ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు వెంటనే నిత్యావసర వస్తువులు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాంపాళెం వద్ద గొడ్డేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు ప్రమాదంలో పడకుండా పోలీసులు పహారా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రామకృష్ణ, ప్రతి ఏడాది వాగు ఉధృతంతో ప్రాంతీయులకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కాంపాళెం వద్ద గోడ్డేరు పై కొత్త బ్రిడ్జి నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించినట్టు అన్నారు. ఇక గత ప్రభుత్వ కాలంలో తాగునీటి పైపులైన్ పనులు అస్తవ్యస్తంగా చేపట్టడంవల్ల సమస్యలు తలెత్తాయని విమర్శించిన ఆయన పైపులైన్ పునర్నిర్మాణానికి అమృత్ పథకం కింద సుమారు వంద కోట్లు మంజూరు కావడంతో త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. దిత్వా తుఫాన్ కారణంగా.. ఇళ్లల్లోకి నీరు చేరిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని మగ్గం గుంతల్లో నీరు చేరి ఇబ్బందులు పడుతున్న నేత కార్మికులకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో పట్టణ, రూరల్ అధ్యక్షులు, ఎమ్మార్వో, కమిషనర్, ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, పట్టణ కూటమి నాయకులు, అధికారులూ పాల్గొన్నారు...



# రహదారి కనెక్టివిటీ సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి




ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి
చెన్నై, తిరుపతి యాక్సెస్ కంట్రోల్ హైవే ప్రాజెక్ట్ ప్యాకేజ్ 2కు సంబంధించిన ప్రజా ప్రయోజన అంశాలపై లోక్‌సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. ఈ మార్గంలో గ్రామాలు, కాలనీలు, ప్రభుత్వ సంస్థలు, యాత్రికుల సౌకర్యం దృష్ట్యా అదనంగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, వెహికల్ అండర్‌పాస్‌లు, లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు వంటి కనెక్టివిటీ సౌకర్యాలు అవసరమని ఎంపీ గతంలోనే కేంద్ర రహదారుల శాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో గురువారం పార్లమెంటులో ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర రహదారి రవాణా మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం ఇస్తూ యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలో ఇప్పటికే రెండు వైపులా సర్వీస్ రోడ్లు, కీలక ప్రాంతాల్లో అనేక వెహికల్ అండర్‌పాస్‌లు, లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు, వెహికల్ ఓవర్ పాస్‌లు, ఎంట్రీ, ఎగ్జిట్ ప్రణాళికలో భాగంగా అమలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇంకా మెరుగైన కనెక్టివిటీ కోసం ఎంపీ గురుమూర్తి సూచించిన కొన్ని అంశాలను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించింది. ఇందులో భాగంగా తిరుపతి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలోని టయోటా షోరూమ్, కొత్రమంగళం వద్ద అదనపు వాహన అండర్‌పాస్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కొత్త అండర్‌పాస్ సమీప గ్రామాల ప్రజల రాకపోకలకు ఎంతో తోడ్పడుతుంది. అయితే యాక్సెస్ కంట్రోల్ హైవేల భద్రతా ప్రమాణాల ప్రకారం ఎక్కువ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేయడం ప్రమాదకరమని, అది ట్రాఫిక్ వేగాన్ని నియంత్రిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో తాజ్ హోటల్, కలెక్టర్ కార్యాలయం సమీపంలో కోరిన ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు సాంకేతికంగా సాధ్యం కాదని మంత్రి తెలిపారు. ఇప్పటికే సమీపంలో ఉన్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా తడుకు, వి.కె.ఆర్.పురం, నేతంకండ్రిగ, పుత్తూరు, అవిలాల, తూకివాకం, ఎలమండ్యం, మల్లవరం, తొండవాడ తదితర అనేక గ్రామాలకు కనెక్టివిటీ కల్పించే నిర్మాణాలు ఇప్పటికే ప్రణాళికలో ఉన్నాయని కేంద్రం తెలిపింది. తిరుపతి, రేణిగుంట, చెన్నై మార్గంలో ప్రయాణించే వాహనాలకు అవసరమైన అన్ని ప్రధాన ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు కూడా ప్రస్తుతం ప్రతిపాదనల్లో ఉన్నయని ప్రభుత్వ సమాధానంలో పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాల మేరకు తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రస్తావించిన అంశాలను పరిశీలించి, సాధ్యమైన చోట్ల అదనపు సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. భద్రతా నిబంధనలు అనుమతించని చోట్ల ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేస్తామని మంత్రి నితిన్ గడ్కరీ భరోసా ఇచ్చారు.

# నక్కల కాలనీలో చిట్టేడు పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ చాపల శ్రీనివాసులు పర్యటన



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా కోట మండలం కేశవరం పంచాయతీలోని నక్కల కాలనీలో చిట్టేడు పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ చాపల శ్రీనివాసులు ద్విత్వ తుఫాన్ కారణంగా పర్యటన చేశారు. గూడూరు నియోజకవర్గం శాశనసభ్యులు పాశం.సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు దిత్వా తుఫాన్ ప్రభావంతో గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని ఆయన ప్రయటించారు. దిత్వా తుఫాన్ ప్రభావంలో ప్రజలు జాగ్రత్త గా ఉండాలి అన్ని తెలపడం జరిగింది. మీకు ఎటువంటి సమస్యలు వచ్చిన మేము 24 గంటలు అందుబాటులో ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. ఈ పర్యటనలో క్రిష్ణయ్య, నాగూర్, వేణు, అలెయ్య, రవి, మరియు తదితరులు పాల్గొన్నారు...

# గ్యాస్ లీక్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబానికి జెడ్పీటీసీ రౌతు రామకృష్ణ ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం జెమిని కొత్తపాలెం, వాలమేడు, గిరిజన కాలనీలో మంగళవారం గ్యాస్ సిలిండర్ లీక్‌తో మానికల శీనయ్య, రవణమ్మ దంపతుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. రెండు బీరువాలు, టీవీ, మంచం, ఫ్యాన్ సహా ఇంటి సొమ్ము అంతా బూడిద భయం అయింది. విషయం తెలుసుకొన్న వాకాడు జెడ్పీటీసీ రౌతు రామకృష్ణ, తల్లి వాలమేడు సర్పంచ్ రౌతు శంకరమ్మ వెంటనే ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పి, కోటకు తీసుకెళ్లి బట్టలు, నిత్యావసర సరుకులు, మంచాలు, వంట పాత్రలు, ఆర్థిక సాయం అందజేశారు. శంకరమ్మ స్వహస్తాలతో సామాను ఇచ్చి మీ పక్కన మేమున్నాం అని భరోసా ఇవ్వడంతో శీనయ్య కుటుంబం వరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు...



# చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధి

**చిత్తూరు చారిత్రాత్మక నేపథ్యాన్ని వెలుగెత్తి చాటుతున్నా**

**ఏపీకి కేటాయించే పథకాల అమలుకు సంబంధించి వివరాలను రాబడుతున్నా**

**అమలయ్యే పథకాల సమాచారాన్ని అందించడంలో కేంద్రం మంత్రుల స్పందన**

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, చిత్తూరు ప్రగతి విషయంలో కేంద్రం అందిస్తున్న తోడ్పాటు**

**-చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**



ప్రజాభూమి ప్రతినిధి– చిత్తూరు:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నానని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఎన్డీఏ సర్కార్ అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విషయంలో తాను ముందున్నట్లు చెప్పారు. చిత్తూరు చారిత్రాత్మక నేపథ్యాన్ని వెలుగెత్తి చాటి, సంస్కరణలను రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శీతాకాల పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,ఏపీకి కేటాయించే పథకాల అమలుకు సంబంధించిన వివరాలను రాబడుతున్నారు. అడిగిన సమాచారాన్ని తక్షణం అందించడంలో కేంద్రం మంత్రులు జవాబుదారీగా వ్యవహరించడం అభినందనీయమన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న తోడ్పాటు , కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా తమకు అందించడం హర్షించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. 2024–2029 సంవత్సరాలకు “ఇనోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ (4.0)”ని ఎన్డీఏ సర్కార్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ,. ఈ పాలసీ లక్ష్యం 20,000 కొత్త స్టార్టప్‌లను 1,00,000 ఉద్యోగాలను సృష్టించడమని తెలియజేశారు. భారత రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే రైషన్‌ల్లో అనేక కొత్త చర్యలు తీసుకుంటామని ప్రకటించిన విషయాన్ని ఆయన వెల్లడించారు. భారత రైల్వే నవంబర్ 2025లో 135.7 మిలియన్ టన్నుల ఫ్రైట్ లోడింగ్ నమోదు చేసిందని, ఇది గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 4.2% పెరుగుదల అని వివరించారు. రెండు నుండి మూడు సంవత్సరాలలో 200 వందే భారత్ రైళ్లు, 100 అమృత్ భారత్ రైళ్లు, 50 నమో భారత్ రాపిడ్ రైల్ సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తోందన్నారు. ట్రాక్ పునరుద్ధరణ, సిగ్నలింగ్ అప్‌గ్రేడ్‌లు , టెలికాం మెరుగుదలలతో సహా భద్రత అంశాలకు సంబంధించి ?1,16,514 కోట్ల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు తానడిగిన లిఖిత పూర్వక ప్రశ్నలకు సమాధానాలిచ్చినట్లు తెలిపారాయన. డిజిటల్ ఇండియా పథకం,భారత్ నెట్ ప్రాజెక్ట్, ప్రధాన మంత్రి వీ గ్రామ్ యోజన పథకాల కింద పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

# అన్నదాతకు 'దిత్వా' మిగిల్చిన కన్నీళ్లు!

- వందలాది ఎకరాల పంట నీటి పాలైంది
- వంజివాక దొరువుకు భారీగా చేరుతున్న వర్షపు నీరు
- తిక్కచెరువు కలుజు ఎత్తు ఎక్కువగా ఉండడంతో..
- చెరువులోకి ప్రవహింపక పొలాల్లోనే చేరి చెరువులను తలపిస్తున్న పరిస్థితి
- కలుజు ఎత్తు తగ్గిస్తేనే పంట బ్రతికేది లేదంటే కుళ్ళి పోవాల్సిందే..నష్టపోవాల్సిందే..
- అధికారులు పర్యటించాలి.. నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలి
- తిక్కచెరువు కలుజు ఎత్తు తగ్గించాలని వంజివాక రైతాంగం వేడుకోలు..
- తాత్కాలిక పరిష్కారం కోసం కలుజు దగ్గర షట్టర్ ను ఎత్తండి. - వంజివాక రైతులు





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలంలోని వంజివాకలో వందలాది ఎకరాల వరిపంట నీటిపాలైంది. దిత్వా తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. నారుమళ్ళు వేసి మందులు కొట్టి కూడబెట్టుకున్న డబ్బులు పెట్టుబడిగా పెట్టిన రైతులకు ఈ తుఫాను భారీ నష్టమే మిగల్చనుంది. వంజివాక గ్రామానికి అత్యంత సమీపంలోని తిక్కచెరువు నీటి వినియోగంతో సుమారు 150 ఎకరాలు పండుతాయి. తుఫానులు, భారీ వర్షాలు కురిసిన సందర్భాల్లో తిన్నెలపూడి, వెంకన్నపాళెం గ్రామాల నుండి వంజివాక దొరువుకు చేరుతాయి. అక్కడ నుండి



ఆ వర్షపు నీరు వంజివాక గ్రామ పొలాల మీదుగా తిక్కచెరువు చేరుతోంది. తిక్కచెరువు కలుజు ఎత్తు ఎక్కువగా ఉండడంతో అటు పొర్లక వరి పొలాల్లోనే నిల్వ ఉంటుంది. ప్రతి సంవత్సరం వర్షాకాలం వంజివాక రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఈ సారి వరుస భారీ వర్షాలు రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. పొలాలన్నీ చెరువును తలపిస్తున్నాయి. వర్షం తగ్గక, కలుజు ఎత్తు వల్ల పొర్లక పొలాల్లోనే నీరు ఉండిపోవడంతో దిక్కు తోచడం లేదు. తీవ్ర నష్టం తప్పదేమో అన్న పరిస్థితులు నెలకొన్నాయి. కలుజు ఎత్తు సమస్య వల్ల ప్రకృతి విపత్తుకు మించిన నష్టం జరుగుతుంది అనేది రైతుల అభిప్రాయం. ఇదిలా ఉంచితే ప్రకృతి విపత్తులు, వరదల సమయాల్లో రెవిన్యూ, వ్యవసాయశాఖ అధికారుల నుండి తమకు ఎలాంటి పరిహారం దక్కలేదని రైతులు విమర్శిస్తున్నారు.

**తాత్కాలిక పరిష్కారం కోసం కలుజు దగ్గర షట్టర్ ను ఎత్తండి. – వంజివాక రైతులు**

ఇరిగేషన్ అధికారుల ఆదేశాలతో కలుజు షట్టర్ ను ప్రయత్నించగా ఇతర ప్రాంతాల రైతులు ఒప్పుకోవడం లేదని ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణలో షట్టర్ ఎత్తి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించాలని వంజివాక రైతులు పేర్కొన్నారు. వర్షాలు తగ్గినా కలుజు ఎత్తు సమస్య వల్ల పొలాల్లో నీరు వెళ్లే మార్గం లేక వంజివాక గ్రామ రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని అధికారులు స్పందించి గ్రామంలో పర్యటించి పొలాలను సందర్శించి అంచనా వేసి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని వారు కోరుతున్నారు. భవిష్యత్తులో తుఫానులొచ్చినా భారీ వర్షాలు కురిసిన శాశ్వత పరిష్కారం కోసం సమస్య మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా ఉండేందుకు గాను తిక్కచెరువు ఎత్తు తగ్గించాలని రైతులు పదే పదే ప్రాధేయపడుతున్నారు...

# తిరుపతి జిల్లాలో ఐటి పరిశ్రమలు, పర్యాటక ప్రాజెక్టులు

- ఐటి పరిశ్రమలు, పర్యాటక ప్రాజెక్టులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం 61 మందితో ఎంఓయూ
- నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించాలి- జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ఇటీవల నవంబర్, 14 మరియు 15, 2025 జరిగిన సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ నందు తిరుపతి జిల్లా నందు పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు మరియు పర్యాటక ప్రాజెక్టులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో 61 మంది ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని, ఈ ఒప్పందాల ద్వారా తిరుపతి జిల్లా నందు 43979 కోట్లు పెట్టుబడి మరియు 118194 ఉపాధి కల్పించబడుతుంది అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సిఐఐ భాగస్వామ్యం సదస్సు పెట్టుబడిదారుల సమావేశం, జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కొత్తగా ఒప్పందం కుదుర్చుకున్న వివిధ కంపెనీలకు సంబంధించిన పెట్టుబడుదారులతో సమావేశమై వారితో చర్చించి వారికి కావలసిన పూర్తి సదుపాయాలను త్వరిత గతిన అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు





మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగిల్ డెస్క్ విధానంలో అక్టోబర్, 2025 నుండి 1821 పరిశ్రమలకు గాను 1755 అనుమతులు ఇచ్చామని మరో 56 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 13 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 77.45 లక్షల అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 2, విద్యుత్ సబ్సిడీ 9, వడ్డీ రాయితీ 1, స్టాంప్ డ్యూటీ 1, యూనిట్లకు ఆమోదించామని అని తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల పెట్టుబడిదారులు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, రవాణా శాఖ అధికారి మురళి మోహన్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి లోకనాథం, పి డి డి ఆర్ డి ఎ శోభన్ బాబు, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలి - సిపిఎం డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేదు:

సత్యవేదు మండలం పేరడం గ్రామంలో నూతనంగా ఏర్పడిన గిరిజన కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఎం కార్యదర్శి మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సర నుండి 40 కుటుంబాల వారు గిరిజనులు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న క్రమంలో విద్యుత్ సౌకర్యం కోసం మొదటగా సత్యవేదు గ్రీవెన్స్ సెల్ ద్వారా కొత్తగా ఏర్పడిన గిరిజన కాలనీకి విద్యుత్ సౌకర్యం కావాలని ఫిర్యాదుల రోజున ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదును విద్యుత్ శాఖ ఏఈ ఎండార్స్ చేయడం జరిగినది. విద్యుత్ ఏఈ గిరిజన కాలనీకి విద్యుత్ సౌకర్యం కావాలంటే సత్యవేదు తహసిల్దార్ నుండి విద్యుత్ సౌకర్యం కల్పించుటకు అనుమతి పత్రం తీసుకువస్తే విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని ఇవ్వడం జరిగినది. తదనంతరం సత్యవేదు తాసిల్దార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు కొరకు నో అబ్జెక్షన్ లేఖ మంజూరు ఇవ్వడం జరిగినది. ఏఈ విద్యుత్ శాఖ నాగలాపురంలో ఉన్న విద్యుత్ శాఖ ఏడి సంప్రదించమని అర్జీ పెట్టుకోమని తెలియజేసినారు. తదనంతరం నాగలాపురంలో ఉన్న విద్యుత్ ఏడి విన్నవించుకుంటే విద్యుత్ ఏడి కలెక్టర్ కి అర్జీ ఇవ్వమని ఉచిత సలహా ఇచ్చారు. తర్వాత తిరుపతి జిల్లా కలెక్టర్ వారిని గ్రీవెన్స్ డే రోజు కలిసి గ్రీవెన్స్ నెంబర్ టిపిటి 20251176152 ప్రకారం ఫిర్యాదు చేసుకోగా కలెక్టర్ వారు 15 రోజులు లోపల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా పేరడం గ్రామ గిరిజన కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ శాఖ సూపర్ ఇంటెంటింగ్ ఇంజనీర్ వారికి 15 రోజుల లోపల సదరు గిరిజన కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని



ఆదేశించడం జరిగినది. సంబంధించిన విద్యుత్ శాఖ ఏడి ఈ కలెక్టర్ చెప్పినట్లు విద్యుత్ సౌకర్యం కల్పించకుండా స్థానిక విద్యుత్ ఏఈ ద్వారా అమాయకులైన గిరిజనులను మీరు వ్యక్తిగతంగా ప్రతి గిరిజన కుటుంబం వారు 500 రూపాయలు ఆన్లైన్లో మీసేవ ద్వారా చెల్లిస్తే మీ కాలనికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి కలెక్టర్ కి గిరిజన కాలనీవాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు గిరిజన వాసులు నుండి ఫోటో తీసుకొని కలెక్టర్ కి సమస్యను పరిష్కరించినట్లు నివేదిక పంపియున్నారు. ఇప్పటికే తుఫాన్ వల్ల సంబంధించిన గిరిజనులు నివాసం ఉంటున్న గుడిసెలు తీవ్ర గాలి వాన వలన ఐదు గుడిసెలు నేలకొరిగాయి, రెండు గుడిసెలు అగ్ని ప్రమాదానికి గురయినాయి అగ్ని ప్రమాదానికి గురైన గుడిసెలకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. విద్యుత్ లేని కారణంగా రాత్రిపూట విషపురుగుల భయానికి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే ఇద్దరు పాము కాట్టుకి గురైయున్నారు. ఇంత తీవ్ర ఇబ్బందులు పడుతున్న గిరిజనులపై కూటమి ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు గిరిజనులపై వివక్ష చూపుతూన్నారు. సామాజిక న్యాయానికి గిరిజనులు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ హామీని విద్యుత్ అధికారులు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన, దళిత సంఘాలను ఏకం చేసి కూటమి ప్రభుత్వ విధానాలపై పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అరుణాచలం, కృష్ణయ్య, విజయభాస్కర్, కొల్లాపూరి, లక్ష్మమ్మ, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జలదిబ్బంధంలో దాసరి సుందరం కుటుంబం

- సంధించిన టీడీపీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్
- ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా..షేక్ జలీల్ అహ్మద్
- స్పందించిన జలీల్ అహ్మద్ కి ధన్యవాదములు దాసరి సుందరం.





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోటలోని ప్రగతి కాలేజీకి పోయే రోడ్డులో ఉన్న దాసరి సుందరం కుటుంబం రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జల దిగ్బంధంలో చిక్కుకుంది. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నేత షేక్ జలీల్ అహ్మద్ గురువారం దాసరి సుందరం ఇంటి వద్ద ఉన్న సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహాయ సహకారాలతో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ షేక్.శంషుద్దీన్, షేక్ నౌషాద్, పాల్గొన్నారు...



## మండల డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయం ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి




తిరుపతి రూరల్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయ పరిధిలో డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయ ప్రారంభోత్సవం. ఎమ్మెల్యేకి పూర్ణకుంభ స్వాగతం పలికిన జిల్లా స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం



నాయకులు, కార్యకర్తలు. కార్యాలయ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. గురువారం చిత్తూరులో డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం



పవన్ కళ్యాణ్ వర్చువల్ గా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 77 డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. పంచాయతీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అందులో భాగంగా డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని. గత 5 సంవత్సరాల



వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలను సర్వనాశనం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజు నుంచి ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి జరగకుండా పారదర్శకంగా అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రథమ లక్ష్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో మొదట నిలబడాలనేదే ప్రథమ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

## ఆధ్వన స్థితిలో రూరల్ రోడ్లు

### ఒక్కసారి గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా చూడండి

### వైసీపీ మండల ఎస్సి.సెల్ అధ్యక్షులు ప్రభాకర్ కూటమి ప్రభుత్వానికి వినతి



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం మండల రూరల్ రహదారులను వరదయ్యపాలెం మీదుగా తిరుపతి నగరానికి మండలాలను కలుపుకుని వెళ్లే సత్యవేడు నుండి వరదయ్యపాలెం వెళ్లే రహదారి మరియు చెన్నై నుండి తడ, బత్తులవల్లం మీదుగా వరదయ్యపాలెం మీదుగా శ్రీకాళహస్తి, తిరుపతి వెళ్లే మార్గము వరదయ్యపాలెం మండలం నుండి సంతవేలూరు వరకు మరియు పాండూరు కూడలి రోడ్డు నుండి నాగలాపురం వెళ్లే మార్గంలో కుగ్రామీణ ఆర్ అండ్ బి రోడ్డు అన్ని ఆధ్వానా స్థితిలో ఉండడం పరిశీలించి మరిన్ని గ్రామాలైన కంచరపాలెం, వరదయ్యపాలెం, కాదూరు ఎన్టిఆర్ నగర్ బత్తులవల్లం చెక్ పోస్ట్ నుండి మాతేరి మిట్ట, రహదారులు, కారిపాకం రోడ్డు, కాదూరు క్రాస్ నుండి గుడావరపాలెం వరదయ్యపాలెం నుండి చిన్నపాండూరు, కాంబాకం రోడ్లన్నీ పరిశీలించి రహదారులను మరమ్మత్తులకు చొరవచుపాలని తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండల వైసీపీ ఎస్సి.సెల్ అధ్యక్షులు అక్కరపాక.ప్రభాకర్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. తుఫాను ప్రభావితం తగ్గు ముఖం పట్టాక అధికారులు నాయకులు స్పందించి రహదారులను మరమ్మత్తును త్వరిగాతిగా పూర్తి చేసి ప్రజల వాహనదారుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని రోడ్లను బాగు చెయ్యాలని కోరుకుంటున్నాను, రహదారులు గుంతలమయంగా మారి చెరువును తలపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారని. రాత్రి పూట ఎన్నో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని రోడ్లు కనిపించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరారు...

## ఆక్రమణల్లో మహానగరాలను మించిపోతున్న నాయుడుపేట

**కాదేది కబ్జాకు అనార్హం.. కాలవ..వాగు..వంక..డొంక.. ఆఖరికి నది కూడనా.. నది కబ్జాతో నలిగిపోతూ వాన నీటిలో విలవిలలాడుతున్న ప్రజలు.**

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్



తిరుపతి జిల్లా నాయుడుపేట పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో సూది మొన మోపే అంత స్థలం కనిపిస్తే చాలు కబ్జాదారులు వదలకుండా వడిసిపడుతున్నారు. కబ్జాదారులు స్వార్థంతో కనిపించిన స్థలాన్ని కబ్జా చేసుకుని పోతున్నారు. కానీ వీరి కబ్జాలకు ప్రజలు విల విలలాడుతున్నారు. నాయుడుపేట సమీపంలోని మేనకూరు పరిశ్రమలకు కేంద్ర బిందువుగా మారడంతో నాయుడుపేటలోని స్థలాలకి అమాంతం రేటు పెరగడంతో కొందరు స్వార్ధపరులు స్వర్ణముఖి నది వంతెన తిమ్మాజి కండ్రిగ గ్రామ సమీపంలో నదిని కబ్జా చేసి ఇల్లు నిర్మించుకున్న వారు కొందరైతే..ఇటుక బట్టీలకు రోడ్డు ఏర్పాటు చేసుకున్నవారు మరికొందరు..కబ్జాదారులు స్వలాభాలకు, స్థలాన్ని



ఇష్టం వచ్చినట్టు కబ్జా చేసుకున్నారు. వీళ్ళ స్వార్థానికి ప్రజలు బలి అవుతున్నారు. అసలే గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాలు ప్రజలను ముంచెత్తుతున్నాయి. వాతావరణం వానికిస్తోంది. దానికి తోడు, మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు..కబ్జాదారులు స్వర్ణముఖి నదిని కబ్జా చేయడంతో వర్షపు నీరు బయటకు పోవడానికి దారి లేదు. అనునిత్యం మేనకూరు పరిశ్రమ నుండి అనేక భారీ వాహనాలు, పరిశ్రమలో పని చేసే కార్మికుల ద్విచక్ర వాహనాలు, కార్లు ఈ మార్గంలో ప్రయాణిస్తూ ఉంటాయి. కానీ ఇప్పుడు వర్షపు నీరు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. స్వర్ణముఖి నదిలో ఇంత జరుగుతున్న అధికారులకు కనిపించదు. వినిపించదు. అదేమి విచిత్రమో అంటూ అర్థం కాని అయోమయ స్థితిలో ప్రజలు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కబ్జాదారుల కబంధహస్తాల నుంచి నదిని కాపాడుతారో లేదో వేచి చూద్దాం..!

# దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో నల్లపరెడ్డి పర్యటన

- గూడూరు ఎమ్మెల్యేకు క్షేత్ర స్థాయిలోని సమస్యలు వివరించి సాయం కోరిన వినోద్ రెడ్డి
- కోట ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించిన వినోద్ రెడ్డి
- బాధితుల వివరాలు అధికారుల వద్ద నమోదు చేయించిన నల్లపరెడ్డి
- బాధితుల సమక్షంలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ తో మాట్లాడిన వినోద్ రెడ్డి
- ఎవరూ ఆందోళన చెందొద్దు. అందుబాటులో ఉంటా.. అండగా ఉంటా..
- దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై బాధితులకు భరోసానిచ్చిన నల్లపరెడ్డి వినోద్ రెడ్డి
- నల్లపరెడ్డి వినోద్ రెడ్డికి ధన్యవాదములు తెలిపిన కోట దళితవాడ, శ్యామసుందర పురం, నార్త్ గిరిజన వాసులు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

దిత్వా తుఫాను ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కోట పంచాయతీ పరిధిలో వరద పరిస్థితులను పరిశీలించేందుకు గురువారం కోట మాజీ ఎంపీపీ, తెలుగుదేశంపార్టీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. కోట పంచాయతీ పరిధిలోని దళితవాడ, శ్యామసుందరపురం నార్త్ గిరిజన కాలనీ ప్రాంతాల్లోని ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడారు. ఇళ్లల్లోకి నీరు చేరాయని ఇళ్ళు కూలిపోయాయని నష్టపోయామని పలువురు బాధితులు వినోద్ రెడ్డికి మొర పెట్టుకున్నారు. బాధితుల వివరాలు, నష్టం గూర్చిన సమాచారం నమోదు చేయాలని వీఆర్ఓ రమణమ్మ కు వినోద్ రెడ్డి సూచించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉచిత బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాధితుల సమక్షంలో గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడారు. దళితవాడ, శ్యామసుందరపురం నార్త్ గిరిజన కాలనీ ప్రాంత ప్రజల ఆవేదనను తెలియజేసారు. అనంతరం నల్లపరెడ్డి వినోద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..నార్త్ కోటలోని శ్యామసుందరపురం గిరిజన కాలనీ, దళితవాడలో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరిందని కొన్ని ఇళ్ళు కూలిపోయాయని వారికి న్యాయం చేయాలని బాధితుల ద్వారా వీఆర్ఓకు అర్జీలు ఇప్పించి నష్టం వివరాలు నమోదు చేయించామన్నారు. 2000 సంవత్సరంలో నిర్మించిన ఇళ్ళు శిథిలావస్థకు చేరుకొని కొద్దీపాటి వర్షానికే ఉరుస్తున్నాయని కొత్త ఇళ్ళు మంజూరు చేయాలని కోరారని వారికి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చానన్నారు. క్షేత్ర స్థాయిలోని పరిస్థితులను ఎమ్మెల్యేకు వివరించి సాయమందించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఎవరూ ఆందోళన చెందక్కర్లేదని అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే, అధికారుల సహకారంతో సాయమందేలా చూస్తానని బాధితులకు భరోసా కల్పించానన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ రెడ్డి వెంట కోట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇండ్ల.వెంకటరమణమ్మ, ఉప సర్పంచ్ గాది.విజయభాస్కర్, మాజీ సర్పంచ్ బొర్రా.పద్మమ్మ, కోట పంచాయతీ వార్డు సభ్యులు సుహాసిని, కిష్టమ్మ, విజయమ్మ, షేక్ ఆరీఫ్, రాయపు.పోలయ్య, హనుమంత్ రెడ్డి, షేక్.ఇస్మాయిల్, వీఆర్ఏ అనిత స్థానికులు పాల్గొన్నారు...





## వరద ప్రాంతాల్లో టిడిపి నాయకులు

- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చిన షేక్ జలీల్ అహ్మద్.
- ప్రజలకు ఏ ఆపద వచ్చిన తాామున్నామని భరోసా..
- శ్యామసుందరపురంలో జలీల్ అహ్మద్ సుడిగాలి పర్యటన.

ప్రజాభూమి ప్రతినిధి - కోట







తిరుపతి జిల్లా కోట మండలం శ్యామసుందరపురంలో దిత్వా తుఫాన్ కారణంగా జలీల్ అహ్మద్ సుడిగాలి పర్యటన చేశారు. ప్రజలకుటిడిపి నాయకులు షేక్ జలీల్ అహ్మద్ బాదిత ప్రజలతో మాట్లాడుతూ..ఏ ఆపద వచ్చిన తాామున్నామని భరోసా ఇచ్చారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు నాయకులు ప్రజలు వెంటే ఉన్నారని తుఫాన్ తగ్గేవరకు అవసరం ఉంటే తప్ప ప్రజలందరూ బయటకు రాకూడదని అలాగే వారికి ఏ కష్టం వచ్చినా అధికారులకు కానీ నాయకులకు గాని తెలియజేస్తే తక్షణమే స్పందిస్తామని తెలిపారు. ఈసందర్భంగా శ్యామసుందర పురంలో వర్షంతో ఇబ్బందులు పడుతున్న వారందరినీ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంషుద్దీన్, వార్డు మెంబర్ సుహాసిని, మోహన్, తల్లం.శ్రీనివాసులు, షేక్.నౌషాద్ భాష, మరియు తదితరులు పాల్గొన్నారు...

## లోతట్టు ప్రాంతాలును పరిశీలించిన టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు రూరల్





తిరుపతి జిల్లా గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో జగనన్న కాలనీ, రామలింగయ్య కాలనీ లోతట్టు ప్రాంతాలు రాత్రి నుంచి ఉరుములు మెరుపులతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గిరిజన ఇళ్లలోకి వరద నీళ్లు చేరాయి. ఆ కాలనీలో సమస్యలను తెలుసుకొని టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టం.శ్రావణి రెడ్డి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. తగు చర్యలు వెంటనే పరిష్కరిస్తామని జెసిబి సహాయంతో లోతట్టు ప్రాంతాల్లో వరద నీళ్ల చేరకుండా చెస్తామని ఆమె తెలిపారు. గిరిజన కుటుంబలలో వరద నీళ్ల చేరడంతో బియ్యంతో సహా తడిసిపోయాయి అని కాలనీ వాసులు ఆమెను తెలిపారు. బియ్యంతో పాటు మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా అందచేస్తామని ఆమె తెలిపారు...

## బాల్య వివాహాల పై అవగాహన సదస్స

ప్రజభూమి ప్రతినిది - గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు పట్టణం గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గూడూరు మండలం లోని గాంధీనగర్ గ్రామము నందు బాల్య వివాహాల అవగాహన సదస్సు జరిపించడం జరిగినది. ఈ కార్యక్రమములో భాగముగా 18 సంవత్సరములు నిండక ముందు వివాహము చేయరాదని తెలియజేశారు. కిషోరి బాలికలకు విద్యా హక్కు, నైపుణ్యం, బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. కిషోరి బాలికల దగ్గర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంనందు సీడీపీవో మహబూబి, ఏసీడీపీవొ డీ.సరదాంబా, సూపర్వైజర్ హైమవతి, స్వరూపరాణి మరియు అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ లే ఔట్ కు వెళ్లే రోడ్డు నిర్మాణంకు రు. 14.40 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి - నగరి



మున్సిపాలిటీ టి. ఆర్. కండ్రిగ ఇందిరమ్మ లే ఔట్ కు వెళ్లే రోడ్డు నిర్మాణానికి 14.40 లక్షలరూపాయలను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మంజూరు చేయించారు. ఏండ్ల తరబడి సరైన రోడ్డు వసతి లేక ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ కాలనీ వాసుల కష్టాలు తీర్చడానికి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ రోడ్డు నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయించారు.అయితే ఇందిరమ్మ కాలనీ కు వెళ్లే రోడ్డు నిర్మాణం కు మొదటి విడతగా 14.40 లక్షల రూపాయలు మంజూరు చేయించారు.దీంతో రోజుల వ్యవధినే నిర్మాణం పనులు పూర్తి కానున్నాయి.ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీవాసులు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## షణ్ముఖ సుబ్రహ్మణ్యం స్వామి కృత్తిక విశేష పూజ

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి తేరి వీధిలో వెలిసిన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఈనాడు నెలవారి కీర్తిక విశేషమైన రోజుగా భావించి ప్రత్యేక పూజలు, విశేషాలు, అన్నదానాలు, హారతులు, అభిషేకాలు, నిర్వహించారు. ఆలయ వేద అర్చకులు ప్రసాద్ స్వామి మాట్లాడుతూ..ఈ యొక్క మార్గశిర మాసం వచ్చేటటువంటి కృత్తిక ఎంతో విశేషమైన రోజుగా మార్గశిర మాసం అంటే శ్రీశివయ్యకు కుమారుడు అయినటువంటి సుబ్రమణ్యశ్వర స్వామి కనుక ఈ దేవాలయం ఎదుట మార్గశిర మాసం పౌర్ణమి దీపాలు వలిగేస్తాము అని అన్నరు. ఈనాడు స్వామి వారికి శేష వస్త్రం దివ్య పత్రములతో అలంకరించి పూల మాలలతో అలంకరించారు. నాడు స్వామి వారికి తీర్థప్రసాదాలు భక్తులు తెచ్చినటువంటి తీర్థ ప్రసాదాలు కూడా స్వామి వారికి నైవేద్య రూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం సేవకులుగా ప్రియాంక, భవ్య, యామిని, లక్ష్మమ్మ, సురేష్ , భువన, ఉమాపతి, శెట్టి, బుజ్జమ్మ, సేవకులు, భక్తులు, ఆలయ కమిటీ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు...

## వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన బిల్డింగ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి**

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి.రవి సీపీఐ పట్టణ కార్యదర్శి రోడ్డ.గోపి డిమాండ్**

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్




భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి.రవి డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి పట్టణంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కత్తి రవి, సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి మాట్లాడుతూ..గత వారం రోజులుగా తుఫాన్ కారణంగా వర్షాలు పడటంతో బిల్డింగ్ కార్మికులు ఉపాధి కోల్పోవడం జరిగింది కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డు, ఇన్సూరెన్స్, చట్టాల పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు లేబర్ గుర్తింపు కార్డు, ఈ శ్రమ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో గతంలో వైసిపి ప్రభుత్వం నేడు టీడీపీ ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లోని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి వాడుకున్నారని తీవ్రంగా విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేశారని మండి పడ్డారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైములు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలిపారు. పెండింగ్ క్లైములు ను వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని అలాగే ప్రమాదాలలో చాలా మంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంత మంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే వారికి అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివాకర్, సురేష్ రవికుమార్, రమేష్, గురవయ్య, రమణయ్య, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు...

## వెంకటగిరిలోని కాంపల్యం గొడ్డేరు వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్


**-వెంకటగిరి ఎమ్మెల్యే కె. రామకృష్ణతో కలిసి వెంకటగిరిలో జిల్లా కలెక్టర్**

**-పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్.**

ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి:







దిత్వా తుఫాను ప్రభావం కారణంగా వెంకటగిరి లోని కాంపల్యం వద్ద గల గొడ్డేరు వాగును వెంకటగిరి ఎమ్మెల్యే కె. రామకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించి చెరువు నీటి నిల్వ సామర్థ్యం తదితర వివరాలను అధికారులును అడిగి తెలుసుకున్నారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నందు వలన గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తుఫాన్ కారణంగా బాలాయపల్లి, మన్నూరు గ్రామం ఎస్.టి కాలనీలో నీరు చేరడంతో ఆ గ్రామ ప్రజలకు స్థానిక ప్రాథమిక పాటశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎం.ఎల్.ఏ తో కలిసి పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ఉన్న కాలనీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యములు జాగ్రత్తలు తీసుకోవాలని కావలసిన భోజనం, త్రాగు నీరు, వైద్య సౌరక్యం మొదలగు వసతులు కల్పించి వారికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు నరసింహారావు, విజయలక్ష్మి ఆర్ఎంబి ఇతర సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ2 సినిమా రేట్ల పెంపుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీపీఐ నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి - నగరి



అఖండ2 సినిమా రేట్ల పెంపుపై సీపీఐ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ మీరు సినిమా రేట్లను పెంచి ఐ బొమ్మ లాంటి వారిని సృష్టిస్తున్నారన్నారు.ఇలా సినిమా టిక్కెట్ల రేట్లు పెంచుతూ సామాన్యులను సినిమాల కు దూరం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు.టిక్కెట్ ధరలు పెంచుకుంటూపోతే ఐ - బొమ్మలాంటి వారు మరింతమంది పుట్టుకొస్తూనే ఉంటారని ఎద్దేవా చేశారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ ను కలిసిన సూళ్లూరుపేట జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్



చిత్తూరు జిల్లాలో డిడిఓ నూతన కార్యాలయం ను ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ను రేణిగుంట విమానాశ్రయంలో నాయుడుపేట ఏఎంసి చైర్మన్ సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ముందుగా రేణిగుంటకు ప్రత్యేక విమానంలో చేరుకున్న ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర, ఎస్పి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి అనంతరం తనకు స్వాగతం పలకడానికి వచ్చిన తన అభిమానులకు ప్రజలకు అభివాదం తెలిపి వారి ద్వారా కొన్నిఅర్జీలు స్వీకరించిఅనంతరం రోడ్డు మార్గాన చిత్తూరుకు ప్రయాణమై వెళ్లారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట జనసేన ఇంచార్జ్ నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ తో పాటు సూళ్లూరుపేట జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుపాన్‌తో ప్రజా రవాణా దెబ్బతిన్నది-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు





తిరుపతి జిల్లా తొట్టంబేడు మండల కేంద్రంలోని కారకొల్లు గ్రామానికి కాలువ ఉధృతంగా ప్రవహించడంతొ వారం రోజులుగా రాకపోకలు నిలిపివేయ దంతొ అక్కడకి వెళ్లి సంబంధిత మంత్రితొ మాట్లాడి వీడియో కాల్ ద్వారా సమస్యను మంత్రికి వివరించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. పెద్ద కన్నలి ఎస్టీ కాలనీలో తిరిగి తుపాన్ వలన నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి. స్థానిక నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే ద్వారా కాలనీ వాసులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, టిడిపి మండల అధ్యక్షులు, మునిరాజ నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, పోలీసు అధికారులు, సచివాలయం సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు **11**

శుక్రవారం 05 డిసెంబర్ 2025


## వాయులింగేశ్వర స్వామి అభిషేక సమయ కాలాలు మార్చవద్దు - అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ..శ్రీకాళహస్తి వాయు లింగేశ్వరుడు దివ్య క్షేత్రంలో అభిషేక ప్రియుడిగా పిలవబడే వాయులింగేశ్వరుడికి అభిషేక కాలాలు ప్రఃతకాలము, మధ్య కాలము, ఉచ్చికాలము, ప్రదోషాకాలము అని "4" కాలాలు ఉంటాయి, ఎక్కడా లేనివిధంగా శ్రీకాళహస్తిలోని నాలుగు కాలాలు అభిషేకాలు చేస్తారు. అభిషేకము మూడో కాలమైన వెంటనే నైవేద్యం ఏర్పాటు చేస్తారు. వెంటనే హారతులు ఇవ్వడం జరుగుతుంది. ఇవి దశాబ్దాలుగా కాకుండా శతాబ్దాల కాలంగా జరిగే తంతు అయితే అధికారులు పరిపాలన సౌలభ్యం కోసమో భక్తుల సౌకర్యాలు అందిస్తున్నామనే మాట కాకుండా ఉన్న సాంప్రదాయాన్ని మార్చేడం ఒక్క కార్తీక మాసం మహాశివరాత్రి సమయంలో మాత్రమే అలాగా జరుగుతుంది. ప్రఃతకాలంలో మాత్రమే సూర్యోదయ సమయంలో ఒక గుళిక కాలంలో అభిషేకం చేయాలి. 6:00 గం" కి సంకల్పం చేసిన తర్వాత అభిషేకం చేయడం జరుగుతుంది. ఆ సమయాన్ని ఇప్పుడు 5:00గం కి మార్చాడం. రెండవ కాలం 7:00గం కి జరగాల్సింది. 6:00 కి మార్చాడం. వంటి చిన్న చిన్న అంశాలను మార్చేటప్పుడు శ్రీకాళహస్తీశ్వరుడికి ధూప దీప నైవేద్యాలు నోచుకోనుప్పటి నుండి కూడా దేవాలయంకి దీపం వెలిగించుకుంటూ ఉండే గురుకలు అనేక కుటుంబాలు ఉన్నాయి. అలాంటి వారిని గాని లేదా శాసనసభ్యులు వారుని గాని సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. అందరి ఆలోచనలు ఆచరణలో పెట్టి అభిషేక సమయాలు మార్చబాకండి మూడో కాలం అభిషేకం అయిన వెంటనే నైవేద్యం అనేది జరగాలి. అలా కాకుండా ఒకటి రెండు గంటల తర్వాత నైవేద్యం పెడుతున్నారు. అలా చేయడమే కాకుండా మేము చెప్పిందే చేయాలి అనేది మూరత్వపు ఆలోచన అలా చేయవచ్చా..? చేయకూడదా..? సాంప్రదాయం ఒప్పుకుంటుందా..? లేదా అనేది చిత్తశుద్ధితో ఆలోచించుకోవాలని మీడియా మిత్రుల ద్వారా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కి మరియు నూతనంగా వచ్చిన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కి మరియు సభ్యులకి అధికారులకి అందరికీ కూడా తెలియజేసుకుంటున్నాను. దయచేసి పాత పద్ధతిని మార్చవద్దు. మన సాంప్రదాయాన్ని గౌరవిద్దాం. అలాగే నేను గతంలో చెప్పినట్టు అభిషేకం టికెట్లు ఆన్లైన్ లో మాత్రమే కాకుండా ఆఫ్లైన్లో కూడా ఏర్పాటు చేయాలి. ఆన్లైన్లో ఎన్ని టికెట్లు అయితే ఇస్తున్నారో ఆఫ్లైన్లో కూడా అన్ని టికెట్లు ఇవ్వాలి. అభిషేక ప్రియుడు వాయులింగేశ్వరుడు అటువంటి అభిషేకాన్ని భక్తులకి దూరం చేయొద్దు అని తెలియజేశారు.

## ఏపీలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదగాలి

### - ఏఐసీసీ పరిశీలకురాలు ఆర్.సుధా రామకృష్ణన్



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగాలని ఆ దిశగా ఏఐసిసి ఆదేశాలతో పిసిసి పర్యవేక్షణలో చర్యలు చేపట్టినట్లు ఏఐసీసీ పరిశీలకురాలు, కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఆర్.సుధా రామకృష్ణన్ తెలిపారు. గురువారం తిరుపతిలోని ఎస్.ఎస్ ఫంక్షన్ హాల్ లో తిరుపతి జిల్లా నగర అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ జరిగింది. సంస్థాగత నిర్మాణ కార్యక్రమం తిరుపతి నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు పరిచయ కార్యక్రమంతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో బీసీసీ పరిశీలకులు మదన్మోహన్ రెడ్డి, గడ్డం పాల్ విజయ్ కుమార్, మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్, పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డ రెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం. వెంకట నరసింహులు, నియోజకవర్గాల ఇన్చార్జిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడి పదవికి 12 మంది, తిరుపతి నగర అధ్యక్షుడి పదవికి ముగ్గురు దరఖాస్తులు అందజేశారు. ఏఐసీసీ పరిశీలకురాలు సుధా రామకృష్ణన్ మాట్లాడుతూ..కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని వివరించారు. భారతదేశాన్ని, రాజ్యాంగాన్ని సైతం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పై ఉందని వివరించారు. గ్రామ, మండల, నగర, జిల్లా కమిటీలకు బలమైన నాయకత్వం అవసరాన్ని ఏఐసీసీ గుర్తించిందని చెప్పారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త అభిప్రాయాలను సేకరించి అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిని ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. తాను తిరుపతి జిల్లా పరిదిలోని అన్ని నియోకవర్గాల్లో పర్యటించి అందరి అభిప్రాయాలను విన్నానని త్వరలోనే ఏఐసీసీకి ఈ నివేదికను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. నాయకత్వం ఎంపిక తరువాత అందరూ కలసికట్టుగా పనిచే యాలని ప్రజల్లోకి పార్టీని తీసుకువెళ్లి గట్టి పునాదులు వేయాలని సుధా రామకృష్ణ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ, తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీతో పాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు...

## నెరబైలు లో పడకేసినపారిశుధ్యం



ప్రజాభూమి:యర్రావారిపాలెం.

యర్రావారిపాలెం మండలం నెరబైలుపంచాయతీ నెరబైలు ఇది ప్రముఖ పర్యాటకపుణ్యక్షేత్రం తలకోన కు నిత్యం వందలమంది యాత్రికులు, భక్తులు తిరిగే రహదారి. ఇక్కడ స్థానిక పంచాయతీ సిబ్బంది చొరవ తీసుకుని పారిశుద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఐనా ఇక్కడ షాప్‌లలో మరియు ఎక్కడ వేస్ట్ దొరికినా నెరబైలు బస్టాండ్ లో పడేస్తారు. ఈ పారిశుధ్యలోపం వల్ల ప్రజలు రోగాలబారిన పడేఅవకాశం ఉంది. ఉన్నతఅధికారులు స్పందించి నెరబైలు బస్టాండ్ పరిసరాలను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుకుంటున్నారు.

## రాజీవ్ నగర్ సమస్యల పరిష్కారానికి ప్రజల వినతి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

రాజీవ్ నగర్ ప్రాంతంలోని మహిళలు, పిల్లలు, వృద్ధులు, యువకులు అందరూ ఏకమై సంతకాలు సేకరించి తమ సమస్యలను వివరించేందుకు ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ని కలవడానికి తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రజలు అక్కడే ఆయనను ఎదురు చూస్తూ..తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయన జోక్యం అవసరమని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే పి.ఏ ప్రవీణ్ సూచన మేరకు ప్రజల వినతి పత్రాన్ని పట్టణ మైనారిటీ అధ్యక్షుడు మరియు రాజీవ్ నగర్ వాసి అయిన కరీంభాయ్ కి అందజేశారు. ఆయన ఈ సమస్యను తప్పక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు...

## ప్రభుత్వ కార్యక్రమంను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశంను జయప్రదం చేయండి

**విద్యార్థుల తల్లిదండ్రులకు డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు విజ్ఞప్తి.**




ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్ ను ఉన్నంతంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ప్రధాని మోదీజీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. అందులో భాగంగా డిసెంబర్ 5న మెగా పిటిఎం 3.0ను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధి కోసం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 3.0 ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల వ్యక్తిగత పురోగతి చదువులో ఎదురవుతున్న సమస్యలు పాఠశాల తల్లి దండ్రుల సమన్వయం చేసుకోవాలి. విద్యా ప్రమాణాల అభివృద్ధి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వంటి కీలక అంశాల పై చర్చ జరగనుందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల పాలుపంచుకోవడం ఎంతో అవసరం. ఉపాధ్యాయులు బోధిస్తారు తల్లిదండ్రులు ప్రోత్సహిస్తారు. ఈ రెండు కలిసి వస్తేనే విద్యార్థి జీవితంలో మార్పు వస్తుంది అని గుత్తి త్యాగరాజు చెప్పారు. ఈ సమావేశాన్ని ప్రతి తల్లిదండ్రి ఒక బాధ్యతగా తీసుకొని హాజరై పిల్లల విద్యా, భవిష్యత్ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు కోరారు...

## బాబోయ్ జాగ్రత్త....



ప్రజా భూమి:యర్రావారిపాలెం.

యర్రావారిపాలెం మండలం, చింతగుంటపంచాయతీ సుబ్బరామాపురం వెళ్లే మట్టిరోడ్డు వర్షం పడితే వాహన చోదకులకు చుక్కలు కనపడుతున్నాయి. వర్షం పడితే రోడ్డుమొత్తం గుంతలు ఉండటం తో వర్షపునీరు నిలిచి ద్విచక్రవాహనదారులు జారిపడి గాయాలపలావుతున్నారు. ప్రజలు ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే బాబోయ్ జాగ్రత్త అంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## రాష్ట్ర డి.జి.పిని మర్యాద పూర్వకంగా కలిసిన నియోజకవర్గ సీనియర్ నాయకులు కృష్ణ మూర్తి రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు వరదయ్యపాలెం కృష్ణమూర్తి రెడ్డి రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాని విజయవాడలోని డిజిపి కార్యక్రమంలో కలవడం జరిగింది. తదుపరి కృష్ణమూర్తి రెడ్డి డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు పుష్ప గుచం అందించడంతో పాటు నియోజకవర్గం విషయాలు చర్చించడం జరిగింది...

## ప్రజాదర్బార్‌ను జయప్రదం చేయండి

### - రేణిగుంట ఎంపిడిఓ రవిచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి– రేణిగుంట:

రేణిగుంట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలనీ రేణిగుంట ఎంపీడీఓ రవిచంద్ర కోరడం జరిగినది. గురువారం స్థానిక ఎంపిడిఓ రవిచంద్ర ఒక ప్రకటనలో వివరాలు తెలుపుతూ శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ కు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున డివిజన్ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు తప్పక హాజరయ్యేలా, అలాగే ప్రతి ఒకరు హాజరయేలా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ కలిసి గ్రామ ప్రజలందరికీ ఈ ప్రజా దర్బార్ గురించి తెలియజేయాలన్నారు. అలాగే గ్రామ ప్రజలందరికీ, ప్రజా దర్బార్ అర్జీని వారికి అందజేసి, ఏదైనా సమస్యలు ఉంటే వాటిని నింపి కార్యక్రమమునకు తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడమైనదన్నారు. ప్రజలు వారి సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి విన్నవించుకోవడానికి చక్కని వేదికన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

## నీర్పకోటా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మిడ్‌డే మిల్స్ పై సమగ్ర పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండల విద్యా అధికారి ఎ.ముని సుబ్రహ్మణ్యం గురువారం ఎంపీఎస్ నీర్పకోటా వై.సి పాఠశాలను సందర్శించారు. పర్యటనలో భాగంగా మిడ్‌డే మీల్స్ అమలు విధానాన్ని, ఆహార నాణ్యతను, వంటగది పరిశుభ్రతను, విద్యార్థులకు అందుతున్న భోజనం పరిమాణం – గుణాత్మకతలను సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మతపరీక్షలు నిర్వహించి వారు భోజనం, పాఠశాల వాతావరణం పై సంతృప్తిగా ఉన్నారా అనే అంశాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై హాజరు, బోధన, పాఠశాల నిర్వహణ పై సూచనలు అందజేశారు. అధికారుల అకస్మాత్ పర్యటనతో పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ విద్యా నాణ్యతను మరింత మెరుగు పరచడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు...

## ప్రధానోపాధ్యాయులకు మేగా పిటిఎం కుసంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చిన ఏపీసి గౌరీ శంకర్..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ వారి ఆదేశాల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నేడు శుక్రవారం నిర్వహించబోతున్న "మేగా పి టి ఎమ్3.0" కార్యక్రమంను విజయవంతం చేయడంలో భాగంగాగురువారం చంద్రగిరి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు ఎస్. లలిత కుమారి మరియు భాస్కర్ బాబు ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి గౌరీ శంకర్, ప్రధానోపాధ్యాయులకు మెగా పిటిఎం కు సంబంధించిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. .ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలో శుక్రవారం రోజున విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు మరియు ప్రజాప్రతినిధులను ఆహ్వానించి పండుగ వాతావరణంలో "తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం"ను ఎంతో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థి యొక్క ప్రగతిని వారి తల్లిదండ్రులకు వివరించి, వారు సాధించవలసిన విద్యా లక్ష్యాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు మరియు ప్రజాప్రతినిధులను పాఠశాల అభివృద్ధిలో భాగం చేసుకుని పాఠశాలకు అవసరమగు మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వాములు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంకు విచ్చేసిన తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి సురేష్ మాట్లాడుతూ మేగాపిటిఎం రోజున ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ,తల్లిదండ్రులకు ఐ ఎఫ్ పి మరియు స్మార్ట్ టీవీ ల ద్వారా ఏఎస్పీడీసూచనలను వీక్షింప చేయాలని , అదేవిధంగా ఈ కార్యక్రమం సంబంధించిన ఫోటోలను మరియు వీడియోలను లీప్ యాప్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి మరియు మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



## దిత్వా తుఫాన్ ప్రభావంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

దిత్వా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా వర్షాలు ఎప్పటికప్పుడు కురుస్తూ..ఆగుతూ కొనసాగుతున్న ఈ వర్షాల కారణంగా సాధారణ జీవితం పై తీవ్రమైన ప్రభావం పడింది. ప్రత్యేకంగా పనులకు వెళ్లే ఉద్యోగులు, స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు రాకపోకలలో తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నారు. రోడ్ల పై చోటు చేసుకున్న మడులు, నీటి నిల్వలు వాహనదారులను ఇబ్బంది పెట్టడంతో ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువయ్యాయి. అదే సమయంలో కూరగాయల వ్యాపారులు, చిన్న షాపులు, రోజువారీ కార్మికులు కూడా ఈ వర్షాలతో ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్లకు సరుకులు సమయానికి రాకపోవడంతో ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు అధికారులను విజ్ఞప్తి చేస్తూ..రాకపోకలకు ఆటంకం కలిగించే చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు...

## "ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు వాటి పరిష్కారానికై శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రజాదర్బార్ ఏర్పాటు చేయబడింది. 05-12-2025, ఉదయం 9:00 గంటలకు రేణిగుంట పట్టణం నందు ఎంపిడిఓ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చూపడం లక్ష్యంగా ఈ దర్బార్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుదీర్ రెడ్డి వెల్లడించారు. ప్రజల వద్దకు అధికారులు, ప్రజాప్రతినిధులు చేరే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోందని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు...

## ప్రమాదంలో ఆరూరు గ్రామం తెగిపోయే స్థితిలో ఉన్న చెరువు కట్ట



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

దిత్వా తుఫాన్ ప్రభావంతో చిట్టమూరు మండలంలోని ఆరూరు మేజర్ చెరువు కట్ట బలహీనంగా ఉండటంతో తెగిపో యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.వర్షం ఇలాగే కొనసాగితే గురువారం రాత్రికి చెరువుకు గండి పడే ప్రమాదం ఉంది.అధికారులు అనవసరమైన చోట ఇసుక బస్తాలు వేశారు.ఆరూరు చెరువుకు రెండు కలుజులు ఉన్న ఒక కలుజు ద్వారా మాత్రమే నీరు బయటకు పోతుంది.రెండవ కలుజు ఎత్తుగా గోడలు కట్టడంతో ఆ కలుజుగుండా నీరు బయటకు పోవడం లేదు.దీంతో చెరువు రిజర్వాయర్ను తలపిస్తుంది. ఎప్పుడు చెరువు తెగిపోతుందోనని ఆరూరు గ్రామంలోని 300 కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.అధికారులు పాలకులు స్పందించి చెరువు కట్ట బలహీనంగా ఉన్న చోట ఇసుక బస్తాలు వేసి.రెండవ కలుజు ద్వారా చెరువులో నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## ఘనంగా శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయితీ కొత్త కన్నలి గ్రామంలో సద్గురు శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు శ్రీశ్రీ సద్గురు దత్తానంద్ మహారాజ్ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి శోడోపచార పూజ, సుగంధ ద్రవ్యములతో అభిషేకములు, దత్త హోమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం భజన కార్యక్రమం చేసి మంగళ హారతులతో స్వామిని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం దత్త భక్త బృందం సహకారంతో ఘనంగా నిర్వహించారు...



## భారీ వర్షాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ శ్రీదేవి

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చి నాయుడు కండ్రిగ

దిత్వా తుపాన్ ప్రభావంతో బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.హాస్థానిక తాసిల్దార్ శ్రీదేవి, రెవెన్యూ, సచివాలయ అధికారులతో కలిసి మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న ప్రాంతాలను, రోడ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బుధవారం రాత్రి కాళంగి రిజర్వాయర్ కు వరద పోటెత్తడంతో అధికారులు నాలుగు గేట్లు ఎత్తి వేసి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో తాసిల్దార్ శ్రీదేవి కాలువ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలను హెచ్చరించారు. వరద ఉధృతి దృష్ట్యా రైతులు పశువులు, గొర్రెలను మేతకు తీసుకెళ్లవద్దని సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని సూచించారు. రోడ్ల పై వంకలు పొంగిపొర్లుతున్న చోట సాహసం చేసి దాటవద్దని స్పష్టం చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ ఇళ్లు వదిలి బయటకు రావద్దని అధికారులు సూచనలు పాటించి అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు...



# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, డిసెంబరు 05, 2025




## కడప మున్సిపల్ మెయిన్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి

ప్రజాభూమి, కడప సిటీ : గురువారం ఉదయం కడప అన్నమయా సర్కిల్ వద్ద ఉన్న మునిసిపల్ మెయిన్ స్కూల్ లోని స్మార్ట్ కిచెన్‌ను మునిసిప ల్ కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి సందర్శించారు.ఈ సంద ర్భంగా ఆయనవంటగది పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, అక్కడి పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి పె ట్టారు.కిచెన్‌ను



ఎల్లప్పుడూ ప రిశుభ్రంగా,శానిటే షన్ ప్రమా ణాలకు అనుగుణంగా ఉంచా లని అక్కడ పనిచేస్తున్న సిబ్బ ందికి సూచనలు ఇచ్చారు.అకడి విద్యార్థులతో కమిషనర్ మాట్లాడి,వారికి అందుతున్న భోజనరుచి, నాణ్యత,పరిశు భ్రతపై అభిప్రా యాలను తెలు సుకున్నారు. విద్యార్థులు తెలి యపరిసిన కొన్ని సమస్యలను వెంటనే గమనించి,వాటిపై త క్షణ చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యానికి ఆ దేశించారు.నగరపాలక సంస్థ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను మ రింత మెరుగుపరిచే దిశగా చ ర్యలు కొనసాగుతాయని అయ న అన్నారు.

## ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాలను
# కడప జిల్లాలోనే కొనసాగించాలి



### రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలి: ఒంటిమిట్ట జేఏసీ డిమాండ్

ప్రజాభూమి ఒంటిమిట్ట: కడప జిల్లాలోని ఒంటిమిట్టలో గురువారం స్థానిక బస్టాండ్‌లో జరిగిన ప్రతికా సమావేశంలో ఒంటిమిట్ట జేఏసీ నాయకులు మండలాల పునర్విభజనపై తమ ఆందోళనలను తీవ్రంగా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నేత టిడిపి సీనియర్ నాయకులు, మొద గల పెంచలయ్య, టిడిపి నాయకులు సీనియర్ అడ్వకేట్ (లాయర్) రామదాసు, ఒంటిమిట్ట చెరువు ఛైర్మన్ పాటూరు గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ కట్ట యానాదయ్య,టిడిపి యువ నాయకుడు డి. రఘురాం రెడ్డి పాల్గొన్నారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జిల్లాల పునర్విభజనలో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను గతంలో ఉన్నట్టుగానే కడప జిల్లాలో కొనసాగించాలని కోరారు. ప్రజల ఆత్మీయ అనుబంధం, భౌగోళిక పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ రెండు మండలాలను కడప జిల్లాలోనే ఉంచడం సమంజసమని వారు స్పష్టం చేశారు అలాగే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ డిమాండ్ చేసింది. కడప–చెన్నై జాతీయ రహదారి మధ్యలో ఉన్న రాజంపేట రవాణా, ప్రజాసేవల విస్తరణ, భౌగోళిక అనుసంధానం పరంగా జిల్లా కేంద్రానికి అనువైన ప్రదేశమని నాయకులు పేర్కొన్నారు వారి డిమాండ్లపై అధికారులు స్పందించకపోతే, ఇకపై తీవ్రఆందోళనలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో శనివారం ఒంటిమిట్ట కోదండరామాలయం వెనుక ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించను న్నట్లు జేఏసీ ప్రకటించింది ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని, మండలాల పునర్విభజనపై ప్రభుత్వం పునరాలోచించాలని నాయకులు కోరుకుంటున్నారు.

## వైయస్ భాస్కర్ రెడ్డిని కలిసిన వైకాపా నాయకుడు మున్నా



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణానికి చెందిన వైకాపా నాయకు డు మున్నా గురువారం హైదరాబాదులో వైయస్ భాస్కర్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్ రెడ్డి పులి వెందుల స్థితి గతుల గురించి ఆయనతో చర్చించారు.

## తిరుపతి రుయా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల రాజీవ్ కాలనీకి చెందిన ప్రశాంత్, మేఘన ల కుమారుడు 3 ఏళ్ల మహీ నాలుగు రోజుల క్రితం ప్లాస్టిక్ క్యాప్‌ను మింగడంతో అది ఊపిరితిత్తుల్లో ఇరుక్కుపోయింది. దగ్గు, శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న మహికి సీటి స్కాన్ చేయగా స్కాన్‌లో క్యాప్ కనిపించింది. పీడియాట్రిక్ సర్జన్ డా. ఏ.బి. జగదీష్ బృందం రిజిడ్ బ్రోంకోస్కోపీ ద్వారా ఆ క్యాప్‌ను సాఫీగా బయటకు తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లా డుతూ ఇలాంటి ఆపరేషన్ చేయడం రుయా హాస్పిటల్‌లో ఇదే మొదటి సారి. చిన్నారి ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నాడు అని డాక్టర్ తెలిపారు.

## రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ ప్రజలకు అవగాహన



ప్రజాభూమి, వేంపల్లె

ఆర్జీయూకేటి ఆర్కే వాలీ ఎన్ఎస్ఎస్ యూనిట్–4 నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కార్యక్రమాలు గండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విజయవం తంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోటేశ్వరి మార్గ దర్శకత్వంలో జరిగింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, ఆటలు వంటి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ప్రేరణాత్మక సందేశాలు వంటి విషయాలపై అవగాహన తెలియజే శారు. అలాగే బోధన కోసం అవసరమైన విజువల్ చార్ట్స్ వంటి బోధన ఉపయోగించే పరికరాలు తయారీలో కూడా సహాయమందిం చారు. వాలంటీర్లు రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ, ఆరోగ్య పరిశుభ్రత పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే



విధంగా, సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులకు సైన్స్ ప్రాజెక్టుల తయారీలో సహాయం చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలను పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద్రబాబు, గండి ఆలయ అధికారిలు, పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పెద్దలు అభినందించారు.



## ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నశింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగినది. పుట్లూరు మండల ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా తక్షణ చర్యలు తీసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అభ్యర్థనలు, సమస్యలను శ్రద్ధగా విని సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరి సమస్యను శీఘ్ర పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని ఆమె తెలిపారు. సంబంధిత అధికారుల వలన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి రాగానే వెంటనే పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు, ఎంపీడీవో, సంబంధిత అధికారులతో పాటు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రజా దర్బార్ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించిన సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల య ంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు డి,పెద్దయ్య మాట్లాడుతూపుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా హెచ్ ఎల్ సి కాలువపై ఉన్న బ్రిడ్జి చాలా ప్రమాదక రంగా ఉన్నదని, ఈ బ్రిడ్జిపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూలు, విద్యార్థిని విద్యార్థులు మరియు తహసిల్దార్ కార్యాలయానికి, ఎంపీడీవో కార్యాలయానికి, పోలీస్ స్టేషన్ కు ఇదే కాల్వ పై ఉన్న బ్రిడ్జిని దాటుకొని రావాల్సి ఉన్నందున బ్రిడ్జికి సైడ్ గోడలు లేనందున ఏ చిన్న పొరపాటు జరిగిన విద్యార్థి విద్యార్థినులు హెచ్ ఎల్ సి కాలువలోపడే ప్రమాదం ఉన్నందున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు.ఈ బ్రిడ్జి వద్ద మలుపు ఉన్నందున వచ్చి పోయే వాహనదా రులు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ బ్రిడ్జిని వెడల్పు చేసి మలుపు తగ్గించాలనీ, అలాగే నాయాకునిపల్లికి పోవు బ్రిడ్జి, మరియు బాలాపూరం వద్ద ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేసి కొత్త బ్రిడ్జిలు నిర్మించాలి, అలాగే రీ సర్వేలో భూముల హద్దులు (గట్లు) మారిపోయి పక్క భూముల వారితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన భూములు మిగులు భూములు గా ఆన్లైన్లో చూపిస్తున్నాయి. బ్రిడ్జిల సమస్య, రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించా లని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి, బాలు, డి ఎస్ పిహెచ్, మండల అధ్యక్షులు, పెద్దన్న, ఏఐవైఎఫ్,మండల కార్యదర్శి, సురేంద్ర, దేవరాజు, నారాయణ, ఎ .పెద్దిరాజు, ఎం, రామాంజి తదితరులు పాల్గొన్నారు.


## విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ పరిధిలోని కొల్లకుంట గ్రామంలో ఈ నెల10, 11వ తేదీల్లో జరిగే నప్పల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావా లని గురువారం వైసిపి కార్యాల యంలో ఆ పార్టీ నేత వేణురెడ్డిని కలిసి గ్రామస్తులు, వైసిపి నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన మహో త్సవం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని వేణురెడ్డి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీపతి రెడ్డి, శ్రీరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శివ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పురుగు మందు తాగిన రైతు నాగలింగం



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన నాగలింగం అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగలింగం మూడు ఎకరాలలో అరటి పంటను సాగు చేయడం జరిగింది మార్కెట్లో అరటి పంటకు ధరలు లేని కారణంగా తన అప్పులు తీరవని మనస్థాపానికి గురై వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగాడు ఇది గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ, ప్రాంతాల్లో గురువారం దత్త జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానంగా పట్టణంలోని నానప్ప నగర్ లో వెలసిన షిరిడి సాయిబాబా దేవాలయంలో, గుడ్డం రంగనాథ స్వామి దేవాలయ ఆవరణలో వెలసిన దత్తాత్రేయ స్వామి దేవాలయంలో, అనంత పద్మనాభ స్వామి ఆలయ ఆవరణలో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూల విరాట్ దత్తాత్రేయ విగ్రహాన్ని వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. దేవాలయ ఆవరణలో వేద పండితుల మంత్రోచ్ఛారణలో నడుమ దత్త హోమాన్ని నిర్వహించారు. భక్తులు ప్రత్యేక భజనలు చేస్తూ తమ భక్తిప త్తులను చాటుకున్నారు. ఆయా దేవాలయాల్లో మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది భక్తులు ఆ దేవాలయాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్నారు.




## ఎన్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-తిరుపతిలో 12, 13, 14 తేదీల్లో నిర్వహణ

-పురంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి


-పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి ఎన్. నాగార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎన్ఎఫ్ఐ) 25వ రాష్ట్ర మహాసభలు తిరుపతిలో జరగనున్నాయని, ఈ మహాసభల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున పిలుపునిచ్చారు. డిసెంబరు 12, 13, 14 తేదీల్లో జరగనున్న ఈ మహాసభ పోస్టర్ లను గురువారం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మహాసభల సందర్భంగా 12న తిరుపతిలో వేలాది మంది విద్యార్థులతో ర్యాలీ, బహిరంగ సభ ఇందిరా మైదానంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. 13, 14వ తేదీల్లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు, విద్యారంగ అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. బకాయిలున్న ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించి మెస్ ఛార్జీలను పెంచాలని కోరారు. గిరిజన విద్యార్థుల మరణ లు రోజురోజుకూ పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించేం దుకు ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎం పోస్టులు భర్తీ చేసి, మౌలిక సదుపాయాలు మెరుగుపరచా లని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన శాఖ మినహా అన్ని శాఖల పనులు చేస్తున్నారని, విద్యారంగాన్ని పూర్తిగా గాలికొదిలేశారని విమర్శించారు. యువగళం పాద యాత్రలో ఇచ్చిన హామీలు అమలు కోసం ఆలో చించడం లేదని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, జూనియర్, డిగ్రీ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మెడికల్ కాలేజీల సీట్ల అమ్మకాన్ని వ్యతిరేకించి అధికారంలోకి వచ్చాక అవే మెడికల్ కాలేజీలను 100శాతం ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా పిపిపి పేరుతో అమ్మకానికి పెట్టారన్నారు. జీఓ నెంబర్ 117 రద్దుచేసి పాఠశాలల మూసివేత అపుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ప్రస్తుతం యధేచ్ఛగా పాఠశాలలను మూసేస్తున్నారన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభల్లో తీర్మానాలు చేసి భవిష్యత్తు ప్రణాళిక ను రూపొందించి పనిచేస్తామన్నారు. దీంతో పాటు ఈ మహాసభలో హిందూపురంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేక విద్యార్థులు ప్రైవేటు కళాశాలలను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. దీనిపై సైతం తీర్మానాలను ప్రవేశ పెడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పేరుకుపోయిన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభల్లో చర్చి స్తామని, తీర్మానాలు చేసి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించి పని చేస్తామన్నారు. విద్యారంగ మేధావులు, ఎన్ఎఫ్ఐ జాతీయ నాయకులు పాల్గొనే ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల పుస్తకాలను అందజేసిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవ ర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా పనిచే ద్దామని ఆ పార్టీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి సూచించారు.

గురువారం వివిధ వార్డులకు చెందిన ఇన్చార్జి లు కోటి సంత కాల పుస్తకాలను పార్టీ కార్యా లయంలో వేణురెడ్డికి అంద జేశారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేసేందుకు చేస్తున్న చర్యలను తిప్పికొట్టేందుకు వైకాపా అధిష్టానం పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. హిందూపురం నియోజకవర్గంలో ఈ కోటి సంతకాల సేకరణ ఎంతో విజయవం తమైందన్నారు. ఈ సందర్భంగా రూరల్ మండలం మలుగూరు పంచాయితీకి సంబందించి సర్పంచ్ రమేష్, ఎంపిటిసి యాకాశప్పలు కోటి సంతకాల పుస్తకాలను అందించారు. అలాగే 27వ వార్డుకు సంబంధించి ఇన్చార్జ్ నవీన్, నరసింహులు, శివప్ప, కిరణ్, పృథ్వీలు కోటి సంతకాల పుస్తకాలను వేణు రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం కన్వీనర్ సంతేబిదనూరు రాము, గ్రామ కమిటీ అధ్యక్షులు రమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సూర్య మోహన్, నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు అమీర్ ఖాన్, సీనియర్ నాయకులు రంగాపురం కొల్లప్ప, చలపతి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, శేఖర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

ప్రజాభూమి
జనరల్ 13
శుక్రవారం 5, డిసెంబర్ 2025

# పురుగుల అన్నం పెడుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల...

- విద్యార్థులను చూస్తే ఉపాధ్యాయులకు భయం భయం...
- 31 మంది ప్రత్యేక అవసరాల గలిగిన విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్న....
- విభిన్న అవసరాలు గల విద్యార్థుల వాష్ రూమ్లకు ఎల్లప్పుడూ తాళాలు...
- ముగ్గురు ఆయాలు పనిచేస్తున్న ఫలితం శూన్యం....
- మురికి కంపు కొడుతున్న విద్యార్థుల బాత్రూములు...
- క్రమశిక్షణ లేని ప్రభుత్వ ఉన్నత పాఠశాల....
- చేపల సంతని తలపోస్తున్న విద్యాలయం...
- ఇది ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పని తీరు...







ప్రజా భూమి ఉభయగోదావరి జిల్లాల ఇన్చార్జ్ పట్నాయక్

మండల కేంద్రమైన ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిస్థితిని పరిశీలిస్తే అనేక అనేక విషయాలు బయటపడ్డాయి... ఈ పాఠశాలలో సీనియర్ గేజిటెడ్ ఉపాధ్యాయురాలు ఎన్. లక్ష్మి తులసి ఆధ్వర్యం లో నడుస్తున్న పాఠశాలలో విద్యార్థులకు అసలు క్రమశిక్షణ లేదని కొట్టొచ్చినట్లు కనబడుతుంది. అంతే కాదం డోయ్ ప్రధానోపాధ్యాయులు మీద ఏదైనా ఆరోపణలు వచ్చియాని విలేకరులు ప్రశ్నిస్తే ఆమెకి పల్లకి మోసే వారితో పాటు ఉపాధ్యాయులు కూడా ముందుండి కోమ్ము కాయడం ఒకంత విస్మరాయాన్ని కలిగిస్తుంది. ఈ పాఠశాలలో మిడ్ డే మీల్స్ కు ఇంచార్జిగా వ్యవహరిస్తున్న( ఎం డి ఎం ) ఉపాధ్యాయుడు ఈ పాఠశాల లో పని చేస్తున్నవారికీ ఎంత చెప్పితే అంతా. ఈయన మాట అంటే చిరు ఉద్యోగస్తుల నుంచి గేజటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు వరకు అంతా రామమాయం.. జగమంతా రామ మాయం....గత వేసవి సెలవులు రోజుల్లో మిగిలి ఉన్న 103 బస్తా ల రేషన్ బియ్యం మిగిలి పొగ వాటిని గత మూడు నెలలుగా పిల్లలకు మిడ్ డే మీల్ గా పెట్టడం తో పాఠశాల లో ఆహారం భుజిస్తున్న పిల్లలకు అన్నం లో తెల్ల పురుగులు కనబడటం తో అన్నం తినలేక కొందరు ఇంటి నుంచే బాక్స్ తెచ్చుకోవడం లేక ఇంటి కి వెళ్లిపోవడం చేస్తున్నారు. స్కూల్ లో ఉన్నా ఆర్ ఓ ప్లాంట్ రిపేర్ వచ్చినా పట్టించుకొనే దిక్కులేదు. మధ్యాహ్నం భోజనం పథకం లో పాఠశాలలో వండుతున్న వంటకాలు పుల్లలతో వండుతున్నందున కూరలు పొగ కంపు రావటం, పుగ తో పాఠశాల అంతా నిండటంతో విద్యార్థులు ఒకింత ఇబ్బందులకు గురి అవుతున్నారు. గ్యాస్ ఉపయోగించి వంట చేయవలసి ఉండగా అందుకు భిన్నం గా ఈ పాఠశాల భోజన పథకం నిర్వహణ జరుగుతుంది. అంతే కాదండోయ్ ఊర్లో ఉన్న కుక్కలన్నీ కూడా ఈ పాఠశాలలోనే నివాసం ఏర్పాటు చేసుకుని పిల్లలను వనికిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతదో అని పిల్లలు భయంతో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ పాఠశాల లో 18 రోమ్స్ ఉండగా మరో నాల్గు రూములు పూర్తి చేయవలసి ఉంది. అయితే గ్రాంట్ సరిపోలేదని వాటిని ఖాళీగా ఉంచి చెత్త చెదారం తో నింపి ఉంచారు. పాఠశాల లో 819 మంది విద్యార్థులు 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు.వీరి లో చాలా మంది మధ్యాహ్నం భోజనాన్ని పురుగులు కారణం భూజించటం లేదు. ఇది ఇలా ఉండగా ఈ పాఠశాల కి ముగ్గురు ఆయాలు ఉండగా వారు తూ.. తూ మంత్రం గానే పని చేస్తున్నారు. ఈ పాఠశాల లో 31మంది విభిన్న అవసరాల గలిగిన విద్యార్థులు ఉండగా వీరికి సంబంధించిన వాష్రూములు కనీసం నెలలో ఒకటి రెండు సార్లు అయినా తాళాలు తీయడం గాని వాష్ చేయడం గాని జరగడం లేదు. ఆయాలు ఉన్న కనీసం హెడ్మాస్టర్ రూమ్ గాని ఆఫీస్ కార్యాలయం గాని కనీసం తుడుస్తున్న దాఖలు కనబడలేదు. పాఠశాలకు మూడు గేట్లు ఉండడంతో ఏ గేట్లోంచి విద్యార్థి బయటకు వెళ్ళిపోతున్నాడు ఏ విద్యార్థికి అపాయం జరుగుతుందో ఏ విద్యార్థి ఇంటికి వెళ్ళిపోతున్నాడు ఏ విద్యార్థి గంజాయి సేవిస్తున్నాడు లేక సిగరెట్లు కాలుస్తున్నారు తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ పాఠశాలలో విద్యార్థులకు అసలు క్రమశిక్షణ అంటేనే తెలియని పరిస్థితుల్లో ఉంది. ఈ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ని ఎవరైనా పరిశీలిస్తే చేపల సంత మాదిరిగా కనబడుతుంది. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన యూనిఫామ్ బూట్లు బెల్ట్ లు తదితరవి ఇచ్చిన వారు ప్రతినిత్యం వాటిని వేసుకుని పాఠశాలకు రావటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలో 27 మంది వికలాంగ విద్యార్థులు నలుగురు విద్యార్థినులు ఉన్నారు. ఉపాధ్యాయులను చూసి విద్యార్థులు క్రమశిక్షణతో భయపడాలి కానీ ఈ పాఠశాలలో విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు భయపడే పరిస్థితి నెలకొంది. మండల కేంద్రమైన ఏలేశ్వరంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ పరిస్థితులను నెలకొని ఉన్న మండలం లో ఇరువురు విద్యాశాఖ అధికారులు పనిచేస్తుండగా వారి పరివేక్షణ అంతంత మాత్రమే ఉందని ఈ సంఘటనలతో వెల్లడవుతుంది. ఈ పాఠశాలలో ఉన్న వాష్ రూములు ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేసేందుకు చర్యలు చేపట్టే పరిస్థితి లేదని మురికి కంపు వస్తున్నాయని విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు. అలాగే ఈ పాఠశాలలో ఉన్న క్లాస్ రూములు కనీసం తుడిచే అవకాశం కూడా లేదు. గెజిటెడ్ హెడ్మాస్టర్ అయి ఉండి కూడా ఈ పాఠశాల ఏమాత్రం అభివృద్ధి దశగా పయనించడం లేదు అనే విమర్శలు సర్వత్రా ఉన్నాయి. ఇప్పటికైనా ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జిల్లా ఉన్నతాధికారులతో పాటు మండల విద్యాశాఖ అధికారులు తరచూ పరివేక్షించి పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను చక్కదిద్దవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కోనసీమ రైల్వే పనులు వేగవంతం చేరండి

### -రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరిన ఎంపీ హరీష్ బాలయోగి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల ఆకాంక్షకు అనుగుణంగా కోటిపల్లి, నర్సాపూర్ రైల్వే లైన్ పనులను వేగవంతం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను అమ లాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఈ మేరకు ఢిల్లీ లోని మంత్రి కార్యాల యంలో ఆయనను కలిసి కోనసీమ రైల్వే లైన్ మరియు ద్వారపూడి రైల్వే స్టేషన్ ప్రయాణికుల సౌకర్యాలను మెరుగు పరచాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కోటిపల్లి, నర్సాపూర్ రైల్వే లైన్ కోనసీమ ప్రజల చిరకాల కల అని, వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే రోజుల్లో రైల్వే లైన్ పనులు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు. అలాగే ద్వారపూడి రైల్వే స్టేషన్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, కోనసీమ రైల్వే లైన్ పై ప్రత్యేక దృష్టి సారించేందుకు మంత్రి వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గిరిజన సమస్యలను పరిష్కరించండి

### -ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లోని పరిమితడక గ్రామానికి చెందిన గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, శంఖవరం మండలంలోని కొండ గౌరంపేట గ్రామ రైతులకు కొండపోడు పట్టాలు జారీ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సత్య ప్రభ, కాకినాడలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షన్మోహన్ సగిలి ని గురువారం కలిసి విజ్ఞప్తి చేశారు.దశాబ్దాలుగా పోడు వ్యవసాయం సాగిస్తున్న గిరిజనులకు ఇప్పటి వరకు భూ పట్టాలు లభించక పోవడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వరుపుల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. భూ హక్కులు లేనందున ప్రభుత్వం అందించే పథకాలు, రుణాలు, వ్యవసాయ సదుపాయాలు పొందడంలో గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గిరిజనుల జీవనోపాధి రక్షణ కోసం వీరికి తక్షణమే పట్టాలు జారీ చేయాలని కోరారు.కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే సత్య ప్రభ వెంట చేరుకున్న దాదాపు 200 మంది గిరిజనులతో కలెక్టర్ షన్మోహన్ సగిలి ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. గిరిజనుల సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, వీలైనంత త్వరలో నివారణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమస్యను పూర్తిగా పరిశీలించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామనిఆయన వారికీ ఎమ్మెల్యే సత్య ప్రభ కి కలెక్టర్ భరోసా ఇచ్చారు.


## లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా విద్యార్థినికి ఆర్థిక సహాయం



పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణాల్లో ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యార్థిని చదువు ఆటంకం కాకూడదనే సంకల్పంతో స్థానిక బొజ్జా వారి తోటలో వున్న లిటిల్ స్టార్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యాలయంలో విద్యార్థినికి రూ 20 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కరుణ్ రాజు కామేశ్వరరావు మాట్లాడతూ పిఠాపురం పట్టణంలోని స్థానిక మోహన్ నగర్ కు చెందిన ఎం.కళ్యాణి అనే బిఎస్సి నర్సింగ్ చదువుతున్న విద్యార్థిని చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బంది పడుతుందని తమ ట్రస్ట్ దృష్టికి వచ్చిందన్నారు.దాంతో తమకు తెలిసిన ఎన్ రమ్య,చంటి, దంపతుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళడంతో వారు స్పందించి విద్యార్థిని చదువుకు ఇబ్బంది కలాగకూడదని తమ వంతుగా 15000/-రూ ఆర్థిక సాయాన్ని అందించటం జరిగిందని మరియు 5000/-రూ దాతలు అందించారని మొత్తం 20000/-రూ చెక్కును వారి చేతుల మీదుగా సదరు విద్యార్థినికి అందజేశామన్నారు.తమ ట్రస్ట్ తరపున ఇప్పటికే పలు అభివృద్ధి చేయూత కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో ట్రస్టు ద్వారా మరింత మందికి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇటువంటి పేదవిద్యార్థులకు సహాయం చేయదలచిన వారు మా ట్రస్టుని సంప్రదించవచ్చు అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షురాలు టి.రాధ,ట్రస్టు సభ్యులు టి.కృపారాణి, ట్రస్టు డైరెక్టర్ టి.బ్యూలా గ్రేస్ ,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## డి.ఐ.ఈ.ఓను మర్యాదపూర్వకంగా కలిసిన మోడరన్ అధినేత జి. వి. రావు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కె.చంద్రశేఖరబాబును గురువారం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు అమలాపురంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ బాబును,జి. వి.రావు ఆత్మీయంగా సత్కరించి ఆయనకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేసారు.అనంతరం చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత శాతాన్ని సాధించి రాష్ట్రంలో జిల్లాను అత్యుత్తమ స్థానంలో ఉంచాలని సూచించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ లో ప్రతి సంవత్సరం జి.ఆర్. సి.మోడరన్ జూనియర్ కాలేజ్ సాధిస్తున్న ఉత్తమ ఫలితాలను జి.వి. రావు చంద్రశేఖర్ బాబుకు వివరించారు.ఈ విద్యా సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాల సాధనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు రావు పేర్కొన్నారు.

## కోనసీమ రైల్వే పనులు వేగవంతం చేరండి

### రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరిన ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల ఆకాంక్షకు అనుగుణంగా కోటిపల్లి, నర్సాపూర్ రైల్వే లైన్ పనులను వేగవంతం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఈ మేరకు ఢిల్లీ లోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి కోనసీమ రైల్వే లైన్ మరియు ద్వారపూడి రైల్వే స్టేషన్ ప్రయాణికుల సౌకర్యాలను మెరుగు పరచాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కోటిపల్లి, నర్సాపూర్ రైల్వే లైన్ కోనసీమ ప్రజల చిరకాల కల అని, వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే రోజుల్లో రైల్వే లైన్ పనులు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు. అలాగే ద్వారపూడి రైల్వే స్టేషన్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, కోనసీమ రైల్వే లైన్ పై ప్రత్యేక దృష్టి సారించేందుకు మంత్రి వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

### ఘనంగా ఏలేశ్వరంలో

## వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు
- ఆశీస్సులు అందించిన పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం.





ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్,యువ నాయకులు బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు బదిరెడ్డి గోవింద్ అభిమానులు ఘనంగా గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరై ఘన సన్మానం చేసారు. ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి అభిమానులు ఏర్పాటు చేసిన కేకుని కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా కౌన్సిలర్లు, నాయకులు,మండల నాయకులు గోవింద్ కి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. .ముందుగా బదిరెడ్డి గోవింద్ కిర్లంపూడిలోని పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసానికి వెళ్లి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా నాయకుడు బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ప్రతీ నిత్యం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.తన జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి గోవింద్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,పెంటకోట నాగబాబు, శిడగం వెంకటేశ్వరావు,జువ్విన వీర్రాజు, సామంతుల సూర్య కుమార్,కోరాడ ప్రసాద్, పైల విజయ్,బదిరెడ్డి వెంకన్నబాబు,దేగల చంద్రమౌళి,పేకల జాన్,గొడుగు నాగేంద్ర, వాడపల్లి శ్రీను,లోగీసు శేఖర్,సిరిపురపు రాజేష్,బీశెట్టి రాజా,దత్తి రాజా,బంటుపల్లి శ్రవణ్,రాచర్ల రమేష్,సామంతుల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భీమేశ్వరస్వామి పుట్టినరోజు వేడుక

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి పుట్టినరోజు వేడుక అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈమేరకు గురువారం పంచారామ క్షేత్రాల్లో ఒకటిగా అష్టాదశ మహాశక్తి పీఠాల్లో ఒకటిగా మహా మహిమాన్విత అయినటువంటి శైవక్షేత్రం అయిన ద్రాక్షారామం మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మార్గశిర శుద్ధ చతుర్దశి అనగా పాషాణ చతుర్దశి మహాపర్వ దినం పురస్కరించుకొని శ్రీ భీమేశ్వర స్వామి వారి జన్మదిన మహోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారి జన్మదినం మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం జరిగినది .అందులో భాగంగా ఉదయం 5:30 కు రుద్రాభిషేక సహిత లక్ష బిల్వార్చనకు సంకల్పం చేసి అనంతరం ఉదయం 9 గంటలకు అంగరంగ వైభవంగా గ్రామోత్సవం అనంతరం సాయంత్రం 07:30 నిమిషాలకు దేవాలయంలో వాయు భాగంలో కలిగిన సోమవారం మండపం నందు స్వామి వారి ఆస్థాన పూజా ఇచ్చాది కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు కార్యక్రమాలలో సత్యం ఫౌండేషన్ అధినేత మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి



సత్యం ,అర్చకులు వైదిక సిబ్బంది దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు ఈమేరకు విషయానచని ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గ భవాని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మేము ఎక్కడ చెబితే మీరు అక్కడికి వెళ్లాలి హుకుం జారీ చేసిన అధికారులు

- అయోమయంలో పోలవరం నిర్వాసితులు.
- సమావేశంలో నిర్వాసితులకు కనీస సౌకర్యం కనిపించలేదు.

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన పోలవరం నిర్వాసితులకు ఇంటి నిర్మాణానికి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదికను పంపించే దిశగా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలోకి తాసిల్దార్ అధ్యక్షతన ఈ సమావేశం నడపడం జరిగింది ఇందులో టేకుల బోరు గ్రామానికి చెందిన నిర్వాసితులందరూ సభకి హాజరు కాగా కొంతమందికి మాత్రమే సమావేశంలో కూర్చిలు వేసి మిగతా వారికి వెయ్యకపోవటంతో నిర్వాసితులందరూ నిలబడే సమావేశాన్ని విన్నారు ఈ సమావేశంలో ప్రభుత్వం చూపించిన తాడువాయి



గ్రామంలోనే టేకులబోరు కూనవరం గ్రామాలకు చెందిన వారికి ఇంటి నిర్మాణం కావలసిన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని మరే ప్రదేశము ఇంకా ఇవ్వటం సాధ్యం కాదని తాసిల్దార్ తెలియజేయడం జరిగింది అక్కడ ఉన్న నిర్వాసితులందరూ అయోమయంలో ఉండిపోయారు మేము కోరుకున్న ప్రదేశంలో ఇంటి స్థలం ఇస్తాము అని చెప్పి మమ్మల్ని బస్సుల ద్వారా తీసుకొని వెళ్లి వేరే గ్రామాలను చూపించడం జరిగింది ఇప్పుడు అవేవీ లేవంటూ కల్లబొల్లి మాటలు చెప్పడం ఏమిటి అంటూ అధికారిని నిలదీశారు తాసిల్దారు మాట్లాడుతూ నాది ఏమీ లేదు ఎవరికైతే మేము ఇచ్చేనా అప్లికేషన్ మీద మూడు పద్ధతిలో మూడు అంకెలు ఉంటాయి ఒకటి ఇంటి స్థలము ఇంటి నిర్మాణం కి సంబంధించి, రెండు నిర్మాణము ఇంటి స్థలము వద్దు అని, మూడు ప్రభుత్వం వారే ఇంటిని నిర్మించి ఇవ్వాలి అని ఈ మూడింటిలో ఒకదానికి మీరు స్పందించి ఆ అప్లికేషన్ పూర్తిచేసి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందించాలని అలా అందించిన వారికి రానున్న నాలుగు రోజుల్లో ఇంటి నిర్మాణానికి సంబంధించిన డబ్బులు వారి ఖాతాలో జమవుతాయని వారు తెలియజేశారు అక్కడికి వచ్చిన నిర్వాసితులు మాత్రం మేము పోలవరం నిర్మాణంతో అన్నీ కోల్పోతున్నాము కావున మాకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు స్థలానికి ఐదు లక్షల రూపాయలు అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పుడు ఉన్న ఉపాధి కూలీల వేతనంతో సరిచేసి ఇవ్వాలని తీర్మానం చేయాలని పై అధికారులకు తెలియజేయాలని అక్కడ ఉన్న నాయకులు నిర్వాసితులు అధికారికి తెలియజేశారు.

## తిరుమల తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



**ప్రజా భూమి ప్రతినిధి – జీలుగుమిల్లి**

వైకుంఠం ద్వారం ద్వారా స్వామివారి మూలవిరాట్ దర్శనం పోలవరం శాసనసభ్యులు బాలరాజు గురువారం ఉదయం పొందారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, సమృద్ధి, పంటల పుష్కల దిగుబడులు, అభివృద్ధి కార్యక్రమాల విజయవంతం కోసం ప్రత్యేక శాంతి–సౌభాగ్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన పండితులు ఎమ్మెల్యే కి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, ఆర్చక స్వాములు దర్శన కార్యక్రమం నిర్వహణలో తోడ్పాటును అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడినఎమ్మెల్యే చిర్రి "పోలవరం ప్రాంత ప్రజల కోసం శ్రీవారి సేవలో ప్రత్యేక ప్రార్థనలు చేశాను. అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, రైతులకు మంచి ధరలు, యువతకు అవకాశాలు, గిరిజన ప్రాంతాల పురోభివృద్ధి కోసం స్వామివారి అనుగ్రహం కోరాను" అని చెప్పారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం




**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

రాష్ట్రంలో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై 55 బస్తాల పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేసి పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అధిక ప్రాధాన్యతని ఇస్తుందని విజయభాస్కర్ తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం లో మంత్రి రామానాయుడు కృషి వల్లనే పాడి రైతులకు ప్రభుత్వ 50 శాతం సబ్సిడీపై పశువుల దాన పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు,, పాముల రజిని కుమార్, అందే కోటి వీరభద్రం, నెక్కంటి ఆదినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరావు, వీరమల్లు శ్రీనివాస్, తాళం అన్నపూర్ణ, గూడవల్లి సంజీవుడు, వాస భ్రమరాంబ, అందే ఈశ్వరరావు, కుక్కల విజయ్ కుమార్, వేంద్రపు బుద్దే శ్వరరావు, కొండేటి బుద్ధుడు, తొంట సుబ్బారావు, మద్యం శెట్టి శివ, తదితరు నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్




**ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

విద్యార్థుల సమస్య పరిష్కారానికి అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ – విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి వినతిపత్రం అందజేసిన దెందులూరు ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ – రేపటి నుంచే రామసింగవరం నుంచి ఏలూరుకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభించేలా చర్యలు చేపడతామన్న జిల్లా అధికారులు.. పెదవేగి మండలానికి చెందిన రామసింగవరం,కూచిపూడి, పెదవేగి సహా సమీప గ్రామాల విద్యార్థులు అనేకమంది ప్రతిరోజూ ఏలూరుకు ఆర్టీసీ బస్సులో వచ్చి నగరంలోని పలు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తు_న్నారు. అయితే ప్రతి రోజు ఉదయం రంగాపురం నుంచి ఏలూరు వచ్చే బస్సు మాత్రమే వీళ్ళకి అందుబాటులో ఉండటం, ఆది కూడా రంగాపురం లోనే పూర్తిగా ప్రయాణికులతో నిండి పోవ టంతో రామసింగవరం, కూచింపూడి,పెదవేగి సహా సమీప గ్రామాల విద్యార్థులు కనీసం బస్సు ఎక్కే అవకాశం కూడా లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతునారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం విద్యార్థులు బస్సును అడ్డుకుని నిరసన తెలిపారు.. స్థానిక కూటమి నాయకుల ద్వారా విద్యార్థుల సమస్యను తెలుసుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విద్యార్థులతో కలిసి ఏలూరులోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని విద్యార్థులతో కలిసి సమస్యను పరిష్క రించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి వినతి పత్రం అందచేశారు. సరైన బస్సు సర్వీస్ లేక , విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి స్వయంగా దెందు లూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వివరించారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ విద్యార్థుల ప్రయాణ సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని, రామసింగవరం నుంచి ఏలూరు కి రేపటి నుంచి బస్సు సర్వీస్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యపై సత్వరమే స్పందించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కు విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

### డిసెంబర్ 7వ తేదీన ఇండియన్ డిజిటల్ స్కూల్ ప్రాంగణంలో

## జంగారెడ్డిగూడెంలో ఏలూరు జిల్లా స్థాయి చదరంగ పోటీలు




**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**

మమత హాస్పిటల్ జంగారెడ్డిగూడెం వారి సౌజన్యంతో నగదు బహుమతులు శ్రీ హంస చెస్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఇండియన్ డిజిటల్ స్కూల్ జంగారెడ్డిగూడెం వారి ప్రాంగణంలో అండర్ 15 ఏలూరు డిస్ట్రిక్ట్ చిల్డ్రన్స్ చెస్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలకు వివిధ కేటగిరి లలో ఇరవై వేల రూపాయల నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేయడం జరుగుతుందని స్పెషల్ కేటగిరి ప్రైజెస్ కూడా ఇవ్వబడుతున్నాయి అని టోర్నమెంట్ డైరెక్టర్ కన్నా సూర్య నాగేశ్వరావు తెలిపి ఉన్నారు టోర్నమెంట్నకు సంబంధించిన గోడ పత్రికను జంగారెడ్డిగూడెం అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుస్మిత రంగనాథన్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జి ఎన్ వి సోమరాజు టోర్నమెంట్ డైరెక్టర్ కన్నా సూర్య నాగేశ్వరావు ఆవిష్కరించి ఉన్నారు. ఈనెల 6వ తేదీ లోపు ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు

# జాతీయ రహదారిగా ఏలూరు - జంగారెడ్డిగూడెం రోడ్డు

### కేంద్ర మంత్రికి ఏలూరు ఎంపీ విజ్ఞప్తి



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

జంగారెడ్డిగూడెం రోడ్డును నాలుగులైన్ల జాతీయ రహదారిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నానని కొద్ది రోజుల కిందట ఉంగుటూరు, గొల్లగూడెంలో జరిగిన సీఎం సభలో చెప్పిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆ దిశగా ఢిల్లీలో తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గురువారం కేంద్ర రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ను స్వయంగా కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ రోడ్డు ను గ్రీన్‌ఫీల్డ్ హైవేగా లేదా నాలుగులైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయవలసిందిగా కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఢిల్లీ లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీను, కార్యాలయంలో కలిశారు. కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖలో ఏలూరు – జంగారెడ్డిగూడెం రోడ్డు ప్రాధాన్యతను ఎంపీ వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఆక్వా ఉత్పత్తులు, క్వారీ పదార్థాలు మరియు ఇతర వస్తువులను రవాణా చేయడానికి ప్రధాన మార్గంగా ఉన్నప్పటికి, ప్రస్తుత రహదారి చాలా ఇరుకుగా ఉండి, ట్రాఫిక్ పరిమాణం మాత్రం చాలా ఎక్కువగా ఉండటం వల్ల వాహనదారులకు, సమీప గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఈ రహదారిని విస్తరించవలసిన అవసరం ఉందని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ రహదారిని గ్రీన్‌ఫీల్డ్ హైవేగా లేదా నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసినట్లయితే ఈ ప్రాంతం యొక్క మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి, జిల్లాలోని ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీని పెంచి, సామాజిక ఆర్థిక వృద్ధికి చాలా ఉపయోగపడుతుందన్నారు. వీలైనంత త్వరగా సాధ్యాసాధ్యాల అధ్యయనం చేసి, సర్వే మరియు డీపీఆర్ తయారీని ప్రారంభించమని సంబంధిత అధికారులను ఆదేశించాల్సిందిగా ఎంపీ కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా భారతదేశ రహదారి మౌలిక సదుపాయాలను మార్చడంలో మంత్రి నితిన్ గడ్కరీ చూపిస్తున్న దార్శనిక తకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హృదయ పూర్వక అభినందనలు తెలియచేశారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇచ్చిన విజ్ఞప్తిని పరిశీ లించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూ లంగా స్పందించి, ఈ రహదారి నూతన ప్రతిపాదన అయినందున అధికారులతో చర్చించి వీలైనంత త్వరలో నిర్ణయం తీసుకుం టామని చెప్పినట్లు ఎంపీ కార్యాలయ వర్గాలు తెలియ చేశాయి.

## మాజీ సైనికుల కుటుంబాలు సంక్షేమానికి ప్రజలు స్వచ్ఛందంగా పెద్దమనస్సుతో ముందుకు రావాలి




**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు చాంబర్లో గురువారం డిసెంబరు 07 సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా వాల్ పోస్టరు, స్టిక్కర్లను ఆవిష్కరించి, జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి సాయుధ దళాలు పతాక నిధికి మొదటి విరాళం అందించారు. ఈ సందర్భంగా కలె క్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారత సైనిక దళాలు దేశభక్తి, సాహసం, త్యాగాలు పట్ల దేశం గర్విస్తున్నదని, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్‌లోను, ప్రకృతి వైపరీత్యాలు సమయంలోను, దేశ సరిహద్దులు మన సైనికులు ధైర్యసాహసాలకు దేశం గర్విస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎంతోమంది సైనిక సహోదరులు దేశ రక్షణ కొరకు తమ ప్రాణాలను అర్పించారని వారందరికీ మనమందరము ఎంతో ఋణపడి ఉన్నామన్నారు. ఈ సందర్భముగా సాయుధ దళాల పతాక నిధికి తమవంతుగా ప్రతి ఒక్కరూ విరాళాలు అందజేస్తే వారి కుటుంబాలకు ఎంతో సహాయ పడుతుందని, బరోసా అందించినవారము అవుతామని ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి, ముందుకు రావాలని కోరారు. ప్రజలు అందించే విరాళాలు జిల్లా సైనిక సంక్షేమ అధికారి, పశ్చిమ గోదావరి జిల్లా స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా అక్కౌంటు నెం.6206847 1992, ఐఎఫ్ఎస్సి కోడ్ SBIN0012722 కు పంపుతూ, జిల్లా సైనిక సంక్షేమాధికారి మొబైల్ నెం.86888 17953 మరియు ఈమెయిల్ zswow-goap@gmail.com పశ్చిమ గోదావరి జిల్లా వారికి తెలియజేయలన్నారు. ఈ విరాళములకు ఆదాయపుపన్ను చట్టము 1961 ద్వారా ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి ఎస్.కొండలరావు, ఎక్స్ జె.డబ్ల్యు.ఓ డి.వి రామయ్య, ఎ.వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాల అభివృద్ధి పనుల కోసం రూ. 3కోట్లతో అంచనాలు

- కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే పుష్కరాల లో భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేపట్టేందుకు మూడు కోట్ల రూపాయలతో అంచనాలు తయారు చేసి పంపడమైనది అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు తెలిపారు. కాలక్షేప మండపం, ఆఫీస్ బిల్డింగ్ మరమ్మతులు, టాయిలెట్స్ బ్లాక్‌ను మరొకచోట నిర్మించడం,బేడ మండలం మరమ్మతులు తదితర పనుల కోసం అంచనాలను తయారుచేసి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, దేవస్థానం చైర్మన్ మీసాల రామచంద్రరావు సిఫార్సులతో పంపడం అయినదని కార్యనిర్వహణాధికారి ముచ్చర శ్రీనివాసరావు తెలిపారు. అన్నదానం షెడ్డు కోటి రూపాయలతో మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సిఫోర్సులతో కమిషనర్కు పంపగా సానుకూలంగా స్పందించారని, పరిపాలన అనుమతులు రాగానే టెండర్లు పిలుస్తామని ఈవో శ్రీనివాసరావు వివరించారు.

## సోషల్ వెల్ఫేర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు




**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో రైల్వే స్టేషన్ పక్కన ఉన్నటువంటి ఎస్సీ బాలుర వసతి గృహం నందు మౌలిక సదుపాయాలు లేకుండా విద్యార్థులు ఇబ్బంది పడుతున్న వారి సమస్యలు పరిష్కరించలేదని గురువారం ఉదయం 11 గంటలకు ఏ ఎస్ డబ్ల్యు ఓ కార్యాలయాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు ముచ్చటించడం జరిగింది.అనంతరం ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఏ ఎస్ డబ్ల్యు ఓ వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం సాయికుమార్ మాట్లాడుతూ పల్లెటూర్ల నుంచి వచ్చి విద్యను అభ్యసిస్తూ ఎస్సి బాలురు వసతి గృహంలోని నివసిస్తున్న విద్యార్థులకు ఉండడానికి సరైన సౌకర్యాలు కూడా కల్పించకుండా నిర్లక్ష్యంగా ఉన్నతాధికారులు ఎవరు ఇస్తున్నారు. అంతేకాకుండా మురుగునీరు అదే విధంగా బార్‌లో ఏ విధంగా అయితే తాగేసిన మందు బాటిల్ ఉంటాయో అదే పద్ధతిలో హాస్టల్ మొత్తం కూడా ఉన్నాయి వాటిని ఏమాత్రం కూడా శుభ్రపరచట్లేదు. ఈ మందు బాటిల్లు ఎవరు తాగి హాస్టల్లో పడేస్తున్నారు నాకు తెలియదు అని వార్డెన్ గారు సమాధానం చెబుతున్నారు నాయకులు వారిని అడిగితే. బాత్రూములను శుభ్రపరచి కొన్ని నెలలు గడిచినట్టుగా ఉంది కానీ ప్రతిరోజు గానీ రెండు రోజులకు ఒకసారి కూడా కలిగే శుభ్రపరిచే పరిస్థితి లేదు విద్యార్థులు వీటి అన్నిటిని ఎవరికి చెప్పుకోవాలి పరిస్థితి కూడా తెలియకుండా ఇబ్బంది పడుతున్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకత్వంతో కలిసి ఎస్సి బోర్వాని సందర్శించిన ఏ ఎస్ డబ్ల్యు ఓ హామీ ఇచ్చారు రేపటి లోగా ఈ సమస్య అన్నిటిని కూడా పరిష్కరిస్తాను, మురుగు నీరునంతా కూడా శుభ్రపరు స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఈ శివకుమార్ మరియు ఏలూరు నాయకులు సిద్దు, సాయి, చరణ్, సుశీల్, పాల్గొన్నారు.

# పెరుగుతున్న జనాభా ప్రకారం మున్సిపల్ కార్మికులను పెంచాలి



**ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం**

పట్టణ జనాభా రోజుకి విపరీతంగా పెరిగిపోతున్న కారణంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని ఏపీ. ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య డిమాండ్ చేశారు గురువారం జంగారెడ్డిగూడెం విచ్చేసిన ఆయన పారిశుధ్య కార్మికులతో కలిసి జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ కె.వెంకట రమణ ను మర్యాద పూర్వకంగా కలిసి గ్రేడ్‌బి1 మున్సిపాలిటీ అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు అనంతరం పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై కమీషనర్ కు వినతి పత్రం సమర్పించారు పెరుగుతున్న పట్టణ జనాభా ప్రకారం మున్సిపల్ కార్మికులను పెంచాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం జంగారెడ్డిగూడెంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని పారిశుధ్య విభాగంలో ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు రిక్షాలు పుష్ కార్టులు వెంటనే రిపేర్లు చేయించాలని జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ లు సక్రమంగా జమ చేయాలని నాలుగు ఎకౌంట్లలో ఉన్న పీఎఫ్ జమలను ఒకే అకౌంట్లోకి బదిలీ చేయాలని సర్వీసులో ఉండగా చనిపోయిన రిటైర్డ్ అయిన ఆప్కాస్ కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని చనిపోయిన రిటైర్ అయిన కార్మికుల ఈపీఎఫ్ క్లెయిములు పెన్షన్ క్లైములు వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ అయిన కార్మికులకు గ్రాట్యుటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులను రిటైర్డ్ చేసే మూడు నెలలు ముందుగా వారికి ముందస్తు నోటీసు ఇచ్చి రిటైర్మెంట్ చేయాలని డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండి పారిశుధ్య విభాగంలో డ్రైవర్లు గా విధులు నిర్వహిస్తున్న వారిని డ్రైవర్లు గా గుర్తించి వారికి డ్రైవర్ల జీతాలు ఇప్పించాలని పారిశుధ్య విభాగంలో ఐటిఐ తదితర టెక్నికల్ కోర్సులు చేసిన కార్మికులను స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి వారికి నాన్ పి హెచ్ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారుద. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ ఏలూరు నాయకులు ఎల్.కృష్ణారావు బి. వెంకటేశ్వరరావు, బండి రాజా వి. కిషోర్ పట్టణ అధ్యక్షుడు రేలంగి నాగరాజు ప్రధాన కార్యదర్శి కూనపాముల విఘ్నేశ్వరరావు సభ్యులు కే. నాగేశ్వరరావు బి.శ్రీనివాస్ వి .రాజు కె.రాంబాబు ద్ మంగమ్మ పెంటయ్య కె .ఏ మిలేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు**

దెందులూరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన వితంతుపింఛన్లను దెందులూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా పింఛన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి స్థానిక అధికారులు, కూటమి నాయకులు పుష్ప గుచ్చాలు అందించి మర్యాదపూర్వక స్వాగతం పలికారు అనంతరం సమావేశానికి హాజరైన లబ్ధిదారులను ఉద్దేశించి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "పేదవాడి సంక్షేమాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, గత ఐదేళ్ల వైసిపి పాలనలో భర్తను కోల్పోయి ఈనాటికీ పింఛన్లు అందక ఎంతోమంది వితంతువులు అవస్థలు పడుతున్నారని, వైకల్యం లేని వాళ్ళకి కూడా నకిలీ సర్టిఫికెట్లు మంజూరు చేయించి అసలైన దివ్యాంగులకు చెందాల్సిన పింఛన్ సొమ్మును కూడా గత వైసిపి నాయకులు పక్కదారి పట్టించి దోచుకు తిన్నారని, అందుకే ప్రజల సొమ్మును దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా జరిగిన ఆనాటి వైసిపి పాలకుల దుర్మార్గపు పాలనను ప్రజలు తిప్పికొట్టారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ఆధ్వర్యంలో బిజెపి సహకారంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని నెరవేరుస్తూ పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును పెంచి అందించడమే కాకుండా ప్రతినెలా ఒకటవ తేదీనే పింఛన్ లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకే పింఛన్ సొమ్మును అందించడం జరుగుతుందని అన్నారు. ఇదేవిధంగా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి పేదవాడికి సామాజిక పింఛన్లు అందించడంతోపాటు పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తామని ప్రతి ఒక్క పేదవాడికి అభివృద్ధి సంక్షేమానికి తాను అన్ని విధాల అండగా నిలుస్తానని దెందులూరు ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ గ తెలిపారు. దెందులూరు నియోజకవర్గం పరిధిలో ఇటీవల కాలంలో పింఛన్ పొందుతున్న భర్తను కోల్పోయిన మహిళలకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేసేలా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేపట్టిన చర్యలకు నియోజకవర్గంలోని 31 మంది మహిళలకు నూతనంగా పింఛన్లు మంజూరు అవగా, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మరొకరికి నూతన పింఛన్ మంజూరు కాగా గురువారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలువురు అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రేక్షకులు సరికొత్త ప్రేమకథను చూస్తారు

- నూతన కోణంతో "మోగ్లీ" చిత్రం వస్తోంది
- హీరో రోషన్ కనకాల



ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం
పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన "మోగ్లీ" చిత్రంలో ప్రేమలోని నూతన కోణాన్ని చూపించబోతున్నట్లు చిత్ర హీరో రోషన్ కనకాల తెలిపారు.రాజమండ్రి ఎఫ్- కేఫ్ లో ప్రమోషన్లలో భాగంగా చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా రోషన్ మాట్లాడుతూ "మా 'మోగ్లీ' సినిమా ఒక యూనిక్ ఫిల్మ్. ఒక సాధారణ యువకుడిగా, నేను నా పాత్ర కోసం చాలా పరిశోధన చేశాను. ఈ కథ ప్రేక్షకులను వారి మొదటి ప్రేమ జ్ఞాపకాలకు తీసుకెళ్తుంది. ముఖ్యంగా, దర్శకుడు సందీప్ రాజ్ విజన్‌కు ధన్యవాదాలు. ఈ సినిమా విజయంపై మేము చాలా నమ్మకంతో ఉన్నాము. ప్రతి ఒక్కరూ థియేటర్‌లో చూసి, మంచి సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నాను. కథ చాలా డిఫరెంట్ గా ఉంటుంది.. ఓ కొత్త ప్రేమ కథని అందరూ చూడబోతున్నారు. విశాఖపట్నం పాడేరు, పార్వతీపురం దీని చుట్టూ ఉన్న ఏరియాలోనే ఎక్కువ షూటింగ్ జరిగింది. ఈ సినిమాలో హర్ష కామెడీ, కాళ భైరవ మ్యూజిక్ హైలైట్‌గా నిలుస్తాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మాపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు. 'మోగ్లీ' అనేది కేవలం సినిమా కాదు, యువత ఫీల్ అయ్యే కథ. ఇదొక ప్రేమ యుద్ధం..డిసెంబర్ 12న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది." అని తెలిపారు.అందరూ ఆదరించాలని కోరారు.హీరోయిన్ సాక్షి మాట్లాడుతూ ఇది నా తొలి సినిమా,మీ అందరి ఆదరాభిమానాలు అందించాలని కోరారు.

కమెడియన్ హర్ష చెముడు మాట్లాడుతూ' 'నేను చేసిన కామెడీ పాత్ర ఈ సినిమాలో చాలా కీలకం. కేవలం నవ్వించడం కోసమే కాకుండా, హీరో రోషన్ జర్నీలో నా పాత్ర ఒక బ్రిడ్జ్ లాగా ఉంటుంది. ఈ సినిమా కథ చాలా సీరియస్‌గా ఉంటుంది, దానికి తగ్గట్టుగా నా పాత్ర ద్వారా కామెడీ డోస్ కొంచెం లైట్ చేస్తుంది. చాలా మంచి కథ కుదిరింది. డైరెక్టర్ సందీప్ రాజ్ నా పాత్రను చాలా బాగా డిజైన్ చేశారు. తప్పకుండా థియేటర్లలో నవ్వుకుంటారు, అలాగే ఏడుస్తారు కూడా."అంత బావుంటుంది" అని తెలిపారు.

# మూతపడిన చేయూత మహిళా మార్ట్

## మార్ట్ లో సరుకుల పరిస్థితి ఏమిటి? బాధ్యులెవరు?




ప్రజా భూమి ప్రతినిధి-యు. కొత్తపల్లి
రాష్ట్రంలో మొట్టమొదటిగా ఏర్పాటుచేసిన వెలుగు మహిళా మార్ట్ ప్రస్తుతం మూతపడింది. సంఘం సభ్యులు ఆర్థికంగా రాణించాలని గత వైసీపీ ప్రభుత్వంలో ఉప్పాడ లో 2022 ఆగస్టు లో ఘనంగా అప్పటి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ముత్యాల నాయుడు చేతుల మీదగా ప్రారంభించారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలనే లక్ష్యంగా డ్వాక్రా సంఘాల మహిళలు యజమానులుగా ఉండేందుకు చేయూత మార్ట్ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. మొత్తం 85 గ్రామ సంఘాల నుండి 2400 సంఘాలు24000 మంది సభ్యులుతో 42.50 లక్షలు పెట్టుబడి పెట్టించారు ఇది కాకుండా రెండు మహిళా సమైక్యల నుండి 20 లక్షలు సొమ్ములు వేసి మొత్తం సుమారు 64 లక్షలతో చేయూత మార్ట్ను ప్రారంభించారు. కొంతకాలం గడిచిన తర్వాత 20 లక్షల లాభాలతో ఉందని వెల్లడించినప్పటికీ రాను రాను మార్ట్ దివాలా తీయడంతో మార్టుకు వేచించిన సొమ్ము ఎక్కడికి వెళ్ళింది అంటూ సంఘ సభ్యులలోనే ఆందోళన నెలకొంది గడచిన 22 రోజుల నుండి మార్టును మూసివేయడంతో మార్ట్ లో ఉన్న సరుకులు పాడైపోతే బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు సంఘాలు, ప్రభుత్వం సొమ్ము దుర్వినియోగం అవుతుంటే ప్రస్తుత అధికారులు పొంతనలేని సమాధానం చెబుతున్నారు. గతంలో చేయూత మార్ట్ కి మూడు లక్షల 50 వేల రూపాయలు కరెంట్ బిల్లు వస్తే కట్టలేని పరిస్థితి నెలకొంది ఉప్పాడ మహిళా సభ్యులు బయట ధరలకంటే నాణ్యమైన సరుకులు తక్కువ ధరకు అమ్మకాలు జరిపి లాభాల బాట ఉంచాలన్న సంకల్పంతో మార్ట్ ను ఏర్పాటు చేశారు అయితే దీనికి పరిస్థితి విరుద్ధంగా ఉండడంతో లాభాల బాట ఉండవలసిన మార్ట్ నష్టాల్లో ఉందని అంటున్నారు. ఉప్పాడ లో మార్ట్ ప్రారంభించినటి నుండి పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడంతో మార్ట్ నష్టాల్లో ఉన్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు ఎప్పుడైనా వచ్చిన సంఘం సభ్యుల ముందు మార్ట్ యొక్క వివరాలు తెలపలేదని పలువురు అంటున్నారు. మార్ట్ లో పనిచేసిన మహిళలకు నెల నెల జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొనడంతో బయటికి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడింది చేయూత మార్ట్ లో ఆడిట్ పేరున అధికారులు వస్తున్నప్పటికీ వాటిని బహిర్గతం చేయలేకపోతున్నారు. మార్టులో భారీ కుంభకోణం జరిగినట్లు పలు విమర్శలు వెలివెత్తుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంఘం సభ్యుల ముందు మార్ట్ లావాదేవీలను వివరించాలని కోరుతున్నారు..

## పాస్టర్ మట్టా థామస్ బ్రౌన్ మృతి



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం గోపవరంలో కల్వరి ప్రార్థన మందిరం పాస్టర్‌గా 28 సంవత్సరాల నుండి సేవ చేస్తున్న మట్టా థామస్ బ్రౌన్ అనారోగ్యంతో మృతి చెందారు ఈయనకు ఒక కుమార్తె ఉన్నారు. మండలంలోని పాస్టర్స్ మరియు సంఘసభ్యులు బంధు మిత్రులు అందరు భౌతికదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

## ప్రజాదర్బార్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు

### ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం
ప్రజాదర్బార్ లో వచ్చిన వినతుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా ఎమ్మెల్యే కి సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఆరోగ్యం వంటి పలు అంశాలకు సంబంధించిన 1030 అర్జీలను ఎమ్మెల్యే ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే మా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకే, ఈ ప్రజా దర్బార్ ద్వారా సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. స్వీకరించిన అర్జీలలో తక్షణమే పరిష్కరించదగిన సమస్యల పై సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.

# ప్రాతః స్మరణీయుడు ఘంటసాల

## తెలుగు యూనివర్సిటీ విసి మునిరత్నం నాయుడు నివాళి



ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం
తన పాటలతో తెలుగువారి హృదయాలలో చెరగని ముద్రవేసిన ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రాతః స్మరణీయుడని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య డి. మునిరత్నం నాయుడు అన్నారు. పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి సందర్భంగా రాకా సాంస్కృతిక సంస్థ రాజమహేంద్రవరం అలాగే గోదావరి కల్చరల్ అసోసియేషన్ ధవళేశ్వరం సంయుక్త ఆధ్వర్యంలో ధవళేశ్వరం జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం ఎదురుగా గల పార్కులో పద్మశ్రీ ఘంటసాల విగ్రహం దగ్గర కార్యక్రమాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. రాకా కార్యదర్శి జి. వి రమణ, గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యాధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఘంటసాల విగ్రహానికి ఆచార్య మునిరత్నం నాయుడు, ఆదాయపు పన్ను శాఖ విశ్రాంత ఛీఫ్ కమిషనర్ మేడిశెట్టి తిరుమల కుమార్, శ్రీ విజయశంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాస శర్మ తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆచార్య మునిరత్నం నాయుడు మాట్లాడుతూ 10వేల పాటలు పాడిన ఘంటసాల తెలుగువారిని మైమరిపించడంతో పాటు భగవద్గీత గానం చేసి ప్రతి ఇంటా ప్రతినిత్యం ఆస్వాదించేలా చేసారని అన్నారు. తిరుమల కుమార్ మాట్లాడుతూ ఘంటసాల పాడిన దేశభక్తి, స్ఫూర్తినిచ్చే గీతాలను ఎంపికచేసి విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని, తద్వారా విద్యార్థుల్లో కళాత్మక దృష్టి, దేశభక్తి పెంపొందించాలని సూచించారు. జివి రమణ మాట్లాడుతూ విద్యార్థులలో దేశం పట్ల ప్రేమ కనబరిచేలా కార్యక్రమాలను రూపొందించే యోచన చేస్తామన్నారు. పసుమర్తి శ్రీనివాస శర్మ, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదర్షాఅలి, ఘంటసాలను కీర్తించారు. అతిధులను దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. సూరపరెడ్డి తాతారావు, తిరుమల కృష్ణమోహన్, గాదిరాజు రామరాజు, మూదెడ్ల రమేష్, పుసులూరి శేషకుమార్, సతీష్, రాజేష్, తబలా బాబు రావు, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారపు బొట్టు, ముక్కు పుడక బహుకరణ



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం
గెద్దనపల్లి శివారు చింతలమెరక గ్రామంలో శ్రీ విజయలక్ష్మి దుర్గ అమ్మవారు ఆలయం లో అమ్మవారికి మార్గశిర మాస పౌర్ణమి సందర్భంగా చింతపల్లి శ్రీమన్నారాయణ వారి కుటుంబ సభ్యులు చే పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు ఆలయం పురోహితులు ఆకొండి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ ఆలయం వద్ద ప్రతినెల పౌర్ణమి నాడు అభిషేకం జరిపించడం జరుగుతుంది కావున భక్తులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. కందికుప్ప వాస్తవ్యులు విల్లా శ్రీనివాస్ యశోద అమ్మవారికి బంగారపు బొట్టు ,వెండి ముక్కుపుడక సమర్పించారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కముజు లక్ష్మీ రమణారావు , రిటైర్డ్ ఈఈ అప్పారి సత్యనారాయణ వనచర్ల సూర్య పవన్, బొక్క జగదీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టి సి బస్సులు లేక ప్రయాణికుల ఇబ్బందులు

### నక్సల్స్ కాల్పులు పేరు చెప్పి బస్సులను దారి మళ్ళిస్తున్న అధికారులు..



ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం
చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అడవిలో నక్సల్స్ కాల్పులు జరిగినప్పుడు ఆర్టీసీ అధికారులు అడవి మార్గంలో నడిచే బస్సులు నిలుపుదలు చేయడం సర్వసాధ్యం మా డివిజన్ పరిధిలో ఆర్టీసీ డిపో లేకపోవడంతో వేరే జిల్లాలో ఉన్న డిపో వారిని మన జిల్లాలో నడిపించడంతో వారు ఇక్కడ వచ్చి మూడు రోజులు ఉండి బస్సులను నడపాల్సిన పరిస్థితి ఉంది అందుకు గాను రావలసిన బస్సులు అడవి మార్గం లో రావాలి కనుక వారు ఈ నాలుగు మండలాలలో బస్సులు తిప్పడం కుదరదు అని కరాకండిగా తెలియజేస్తున్నారు పై అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కనీసం ఆర్డినరీ బస్ సర్వీస్ అయినా ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలి అని కోరుకుంటున్నారు.

## మెడికల్ కాలేజీల కోటి సంతకాల సేకరణ వైసిపి



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం
మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంత బాబు ఆదేశాల మేరకు ప్రభుత్వ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవులు మరియ దాసు, వైసీపీ మండలాధ్యక్షుడు ఆలూరు కోటేశ్వరరావు జడ్ పి టి సి గుజ్జ విజయ ప్రసంగిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో ఎన్నో మెడికల్ కాలేజీలు తీసుకొచ్చిన ఘనత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని అంతేకాకుండా ప్రతి ఒక్క పేదవాడి విద్యార్థి ముఖంలో చిరునవ్వు చూడాలని చదువు అనే భారం పేద విద్యార్థి మీద పడకుండా ఉండాలని ఎంతో ముందు చూపుతో ప్రతి పేదవాడికి ఉన్నతమైన విద్య ప్రణాళికలు రూపొందించిన ఘనత వారికి దక్కుతుందని వాపోయారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, దీకొండ గంగాధర్ రావ, పునుగుపాటి భర్త మూర్తి, మాజీ సొసైటీ చైర్మన్ నోముల కొండల రావు, బొత్తుల వెంకటేష్,ఆరవ దివాకర్ రావు, చామంతుల వెంకన్న ,చెముడు పోయిన మధుగారు, పారి హనుమంతరావు, కట్ట బోయిన వెంకన్న , ఊలూరి సాయిబాబా,వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ పి డి ఎఫ్ లు తెలియకుండా...
## ఇంటి స్థలాలను ఎలా కేటాయిస్తారు..

### ఎవరెవరు దరఖాస్తు చేసుకోవాలి...
### 18 సంవత్సరాలు నిండిన వారికి ఇంటి స్థలం లేదా..?



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం
మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రెండు గ్రామాలు కూనవరం రేకుల పోరు గ్రామాలకు ఎంపి స్థలాలను తాడువాయిలోనే ఇవ్వటం జరుగుతుంది అని అధికారులు తెలియజేశారు కానీ ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ తెలియకుండా ఎవరెవరు దరఖాస్తు చేసుకోవాలో తెలియక పలు ఇబ్బందులకు గురవుతున్నారు రేషన్ కార్డుకి ఒక ఇంటి స్థలమా లేదా ఇంటిలో ఉన్న తల్లిదండ్రులకు ఒకటి 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు ఒకటి ఇస్తారా లేదా ఇద్దరికీ కలిపి ఒకటే ఇస్తారా అనేది తెలియక పోలవరం నిర్వాసితురు గందరగోళంలో పడుతున్నారు దీనిపై పూర్తి వివరణ ఇవ్వాల్సిన అధికారులు మాత్రం సమావేశానికి హాజరు కాకపోవడంతో నిర్వాసితులందరూ తలలో పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున పవరం అధికారులు ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ ను వెంటనే విడుదల చేయాలని కోరుకుంటున్నారు.

## కాలువల్లోకి తోడుతున్న స్లడ్జి , వ్యర్థాలు తక్షణమే నిలిపివేయాలి



ప్రజా భూమి ప్రతినిధి-యు. కొత్తపల్లి
చేపల చెరువులు నుండి కాలవల్లోకి తోడుతున్న స్లడ్జి, వ్యర్థాలు తక్షణమే నిలిపివేయాలని తూర్పు డెల్టా చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా ఫిష్ ఫిష్ డీఎఫ్ఓ పి కృష్ణారావుకు సమస్యను వివరించి ఫిర్యాదు లేఖను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో చేపలు , రొయ్యల చెరువులు సాగు చేసేవారు మోటార్లను ఉపయోగించి పంట కాలువల్లో స్లడ్జి తోడటం, మురికి నీటిని పంపింగ్ చేయడం వలన కాలువల్లో బురద ఏర్పడి నీటి సామర్థ్యం తగ్గిపోతుంది , వరదల సమయంలో, వర్షాకాలంలో వ్యవసాయ భూములు ముంపు గురవుతున్నాయి.జిల్లాలో పలు గ్రామాల పర్యటనలో రైతులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు గోదావరి తూర్పు డెల్టా చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ స్పందించి తక్షణమే అనధికారిక పంపింగ్ ఆపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దాడ, కాజులూరు, కరప డీసీలు సనా శ్రీనివాస్, లకాని కృష్ణ చైతన్య,పున్నమంతుల సత్యనారాయణ , డ్రైన్స్ జెఈ వీరబాబు , జెఈ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## వైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య 4వ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కీ.శే. కోణిజేటి రోశయ్య 4 వ వర్ధంతి సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో పచ్చిగోళ్ళ జనార్ధనరావు కళ్యాణ మండపం వద్ద గల రోశయ్య విగ్రహానికి గురువారం ఉదయం పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో సంఘ అధ్యక్షులు నంబూరి సత్యనా రాయణ మూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి ప్రసాద్, ముఖ్య సలహాదా రులు వరదా సూరిబాబు, కమిటీ సభ్యులు మరియు ఆర్ వైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 16


శుక్రవారం 5, డిసెంబర్ 2025

# ప్రాతః స్మరణీయుడు ఘంటసాల

## – తెలుగు యూనివర్సిటీ విసి మునిరత్నం నాయుడు నివాళి

**ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

తన పాటలతో తెలుగువారి హృదయాలలో చెరగని ముద్రవేసిన ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రాతః స్మరణీయుడని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య డి. మునిరత్నం నాయుడు అన్నారు. పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి సందర్భంగా రాకా సాంస్కృతిక సంస్థ రాజమహేంద్రవరం అలాగే గోదావరి కల్చరల్ అసోసియేషన్ ధవళేశ్వరం సంయుక్త ఆధ్వర్యంలో ధవళేశ్వరం జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం ఎదురుగా గల పార్కులో పద్మశ్రీ ఘంటసాల విగ్రహం దగ్గర కార్యక్రమాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. రాకా కార్యదర్శి జి. వి రమణ, గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యాధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఘంటసాల విగ్రహానికి ఆచార్య మునిరత్నం నాయుడు, ఆదాయపు పన్ను శాఖ విశ్రాంత ఛీఫ్ కమిషనర్ మేడిశెట్టి తిరుమల కుమార్, శ్రీ విజయశంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాస శర్మ తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆచార్య మునిరత్నం నాయుడు మాట్లాడుతూ 10వేల పాటలు పాడిన ఘంటసాల తెలుగువారిని మైమరిపించడంతో పాటు భగవద్గీత గానం చేసి ప్రతి ఇంటా ప్రతినిత్యం ఆస్వాదించేలా చేసారని అన్నారు. తిరుమల కుమార్ మాట్లాడుతూ ఘంటసాల పాడిన దేశ భక్తి, స్ఫూర్తినిచ్చే గీతాలను ఎంపికచేసి విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని, తద్వారా విద్యార్థుల్లో కళాత్మక దృష్టి, దేశభక్తి పెంపొందించాలని సూచించారు. జివి రమణ మాట్లాడుతూ విద్యార్థులలో దేశం పట్ల ప్రేమ కనబరిచేలా కార్యక్రమాలను రూపొందించే యోచన చేస్తామన్నారు. పసుమర్తి శ్రీనివాస శర్మ, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదర్షాఆలి, ఘంటసాలను కీర్తించారు. అతిధులను దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. సూరపరెడ్డి తాతారావు, తిరుమల కృష్ణమోహన్, గాదిరాజు రామరాజు, మూడెడ్ల రమేష్, పుసులూరి శేషకుమార్, సతీష్, రాజేష్, తబలా బాబురావు, సాయి బాబు, తదితరులు పాల్గొన్నారు.



# జూట్ మిల్లుల కార్మికులకు న్యాయం చేయండి

## కేంద్ర మంత్రికి ఏలూరు ఎంపీ విజ్ఞప్తి

**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**



ఏలూరు, పెదపాడు మండలం కొత్తూరులో మూతపడిన జూట్ మిల్ కార్మికులకు న్యాయం చేయాల్సిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరారు. ఏలూరు, కొత్తూరులోని శ్రీకృష్ణ జ్యూట్ మిల్స్ కు చెందిన రెండు యూనిట్లు అకస్మాత్తుగా మూసి వేయటంతో దాదాపు 5వేల మంది కార్మికులు నిరుద్యో గులుగా మారిపోయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కార్మిక సంఘాల నేతలు ఇటీవల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. కొద్ది రోజుల క్రితం ఎంపీని కలిసిన కార్మిక ప్రతినిధులు ఎంప్లాయిమెంట్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) నుంచి తమకు రావాల్సిన నిరుద్యోగ భృతిపై కేంద్రంతో మాట్లాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి న్యాయం జరిగేట్లు చూస్తానని వారికి ఎంపీ హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఆనంతరం మంత్రి మన్సుఖ్ మాండవీయను కలిసి, జూట్ మిల్లుల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. వేలాది కార్మిక కుటుంబాల ఆవేదనను, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మానవతా దృక్పథంతో అర్థం చేసుకోవాలని కోరారు. జూట్ మిల్లులు మూసివేసిన తేదీ నుంచి ఈఎస్ఐ ద్వారా వారికి రావాల్సిన నిరుద్యోగ భృతిని వెంటనే మంజూరు చేయించవలసిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రమంత్రి కోరారు. ఎంపీ విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి మన్సుఖ్ మాండవీయ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జూట్ మిల్లు కార్మికులకు రావలసిన ఇ.ఎస్.ఐ. అన్‌ఎంప్లాయిమెంట్ బెనిఫిట్ కోసం ఢిల్లీ స్థాయిలో తీవ్రంగా కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కి ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు, ఇతర కార్మిక నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించి టీచర్ సస్పెండ్



**ప్రజాభూమి క్రైమ్ ప్రతినిధి – ప.గో.జిల్లా**

పాలకొల్లు మండలం ఆగర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన .9వ తరగతి విద్యార్థిని పట్ల అసభ్యకారాంగా ప్రవర్తించా రంటూ స్కూల్ అసిస్టెంట్ తెలుగు టీచర్ సిహెచ్ రవికుమార్ పై ఆరోపణ చేసిన విద్యార్థిన ని తల్లిదండ్రులు.గత శుక్రవారం నాడు తల్లితండ్రులకు విషయం చెప్పిన విద్యార్థిని, దీంతో స్కూల్ వద్దకు వచ్చి గొడవ చేసినా సరైన సమాధానం చెప్పకుండా బుకాయించిన మాస్టర్.విషయం ఉన్నత అధికారులుకు తెలియగా ఈ రోజు ఉదయం విచారణ చేపట్టిన విద్యాశాఖ అధికారులు. రవికుమార్ ను వివరణ కోరగా విద్యార్థిని మీద కావాలని నేను పడలేదని తనకు కళ్ళు తిరిగి పడినప్పుడు తన చేయి తగిలిందనీ పొంతనలేని సమాధానం చెప్పడంతో రవికుమార్ ను సస్పెండ్ చేసిన డీఈవో. ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన నవంబర్ 21న జరిగిన ఘటనకు నేడు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత అధికారులు.

# భవాని జ్యోతుల గ్రామోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి – పెదపాడు**



ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ గంగానమ్మ తల్లి దేవస్థానం నుంచి చండీమాతలు గ్రామంలో అఖండ జ్యోతులను చేత పట్టుకొని గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలోని అన్ని రోడ్లలో ఉన్న భక్తులందరూ అమ్మవారి జ్యోతులను దర్శించుకున్నారు. గ్రామంలో అమ్మవారి జ్యోతుల ఊరేగింపుతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అమృత లింగంపేటలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో అఖండ జ్యోతులను ఒక చోట ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ముగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా కళాకారుడు పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం**



నెల్లూరు నగరంలో గంజాయికి వ్యతిరేకంగా పోరాడినందుకు గంజాయి ముఠా చేతిలో అత్యంత కిరాతకంగా హత్యకాబడిన కె.పెంచలయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని సిపిఎం పార్టీ పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఇటికల కోటలో పెంచలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయి,డ్రగ్స్ ను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. నెల్లూరులో యువజన నాయకుడు, ప్రజా కళాకారుడు పెంచలయ్యను తమ కాలనీ పరిధిలో గంజాయిని అరికట్టాలని పోరాడుతున్నందుకు కిరాతకంగా గంజాయి ముఠా హత్య చేయడం బాధాకరమన్నారు.ఈ హత్యపై రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. పెంచలయ్య స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కోసం డ్రగ్స్‌కు గంజాయికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తామా బాలరాజు, కొమరం పోసిరత్నం, సముద్రాల సాయి కృష్ణ, ధర్ముల లక్ష్మి, ఎం నాగు, వీరయమ్మ, ఇంద్రవతి, సుధారాణి, వెంకటేశ్వ రావు తదితరులు పాల్గొన్నారు.

# 6న యూరోకిడ్స్ జిఎం పాలకొల్లు రాక

## చిన్నారులకు చెస్ పోటీలు

**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

పాలకొల్లు పట్టణంలో యూరోకిడ్స్ సంస్థ అనసూయ చెస్ అకాడమీతో కలిసి ఈనెల ఆరవ తేదీన ఆదివారం పాలకొల్లు బ్రాడీపేట బైపాస్‌లో ఉన్న యూరో కిడ్స్ ఆవరణలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా చెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వహకులు గురవారం ఒక ప్రకటన విడుదలచేశారు. ప్రముఖ ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారుడు మాస్టర్ ఎన్ కృష్ణ తేజ ఆధ్వర్యంలో డిసెంబర్ 6 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఈ పోటీలు నిర్వహిస్తామని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలో విజేతలకు రూ.1000 నగదు బహుమతి అందజేస్తామని అలాగే ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ మెమెంటోతోపాటు ఇంటర్నేషనల్ క్రీడాకారుడు మాస్టర్ అండ్ కృష్ణ తేజతో ఫోటో దిగే అవకాశం కల్పిస్తున్నట్టు సంస్థ నిర్వాహకులు తెలిపారు మరిన్ని వివరాలకు చారవాణి 98481 05933 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలుసుకోవాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పాద శ్రీ వల్లభ శ్రీ దత్తాత్రేయ జయంతి మహోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి – పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం స్థానిక శ్రీ పాద శ్రీ వల్లభ మహా సంస్థానం ఆధ్వర్యంలో దత్తాత్రేయ జయంతి నీ పురస్కరించుకొని వేడుకలు ఘనంగా జరిగాయి ప్రముఖ శ్రీ దత్తక్షేత్రంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకా లతో పూజా కైంకర్యాలు పూరూహితుల నిర్వహించారు. అంతరం స్వామీ వారి ఉత్సవ విగ్రహం తో పల్లకి ఊరేగింపు జరిపారు ఈ ఊరేగింపు లో అధిక భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సౌజన్య ప్రభాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. మరియు స్థానిక బైపాస్ రోడ్డు లో శ్రీ పాద శ్రీ వల్లభ బాపనార్యుల సంస్థ ఆధ్వర్యంలో దత్త జయంతి సందర్భంగా అమ్మవారి శత చండీ యాగాన్ని 108 హోమగుండలతో యాగాన్ని నిర్వహించారు. అంతరం భక్తులకు అన్నదా నం ఏర్పాటు చేశారు

# దువ్వ హైస్కూల్ వద్ద భవానీలు నిరసన



**ప్రజాభూమి, క్రైమ్ ప్రతినిధి – ప.గో జిల్లా**

తణుకు రూరల్ పరిధిలో దువ్వ హైస్కూల్ నందు చదువుతున్న పలువురు భవానీలు, స్వామి మాలాధారణ వేసుకున్న విద్యార్థులను స్కూల్లో కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపిస్తున్న తీరును ఖండిస్తూ పెద్ద సంఖ్యలో భవానీలు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉన్న అందరి విద్యార్థులతో పాటు సమానంగా మాలాధారణ చేసిన విద్యార్థులను కూడా సరి సమానంగా చూడాలంటూ పట్టుబట్టారు. స్వామి మాలలు ధరించినా వారిపై ఇబ్బందులు గురిచేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని లేని యెడల స్కూల్ వద్దే భజన కార్యక్రమాలు చేపట్టి తీరుతామని హెచ్చరించారు.స్థానిక మండల విద్యా శాఖ అధికారి వద్దకు చేరుకుని మలాధారణ చేసిన విద్యార్థులకు ఇక నుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామంటూ భరోసా ఇవ్వడంతో భవాని స్వాముల అక్కడనుండి వెనుదిరిగారు .

# శ్రీ దత్త జయంతి సందర్భంగా పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్మ సతీమణి లక్ష్మీదేవి



**ప్రజా భూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం వన్నెపూడి గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలకు వన్నెపూడి గ్రామ సర్పంచ్ ఆహ్వాన మేరకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆదేశాలు మేరకు శ్రీమతి లక్ష్మీదేవి వర్మ హాజరై, స్వామి వారిని దర్శించుకుని, అనంతరం వర్మ సతీమణి మాట్లాడుతూ పిఠాపురం నియోజక ప్రజలు అందరిపై ఆ దత్తాత్రేయుడు ఆశీస్సులు ఉండాలని అన్నారు. సంతర్పణ నిమిత్తం 10 వేలు, దేవస్థానికి 5వేలు విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో కందా సుబ్రహ్మణ్యం సర్పంచ్, కంద వెంకటరమణ గ్రామ పార్టీ ప్రెసిడెంట్, రాసంశెట్టి లోవేశ్వరుడు మండల టిఎన్టియుసి ప్రెసిడెంట్, కంద రామకృష్ణ, మొయిల్లో బుజ్జి, బెల్లంకొండ అప్పారావు పాల్గొన్నారు.

# పాదగయా క్షేత్రంలో స్వయంభూ శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి శ్రీ దత్త జయంతి



**ప్రజా భూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక పరమ పవిత్రమైన క్షేత్రంలో పాదగయ క్షేత్రంలో స్వయంభు శ్రీ దత్తాత్రేయ స్వామికి సప్తాహ మహోత్సవములు జరుగును. అందులో భాగంగా ఏడవ రోజు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన దత్తస్వాముల ఇరుముడి సమర్పణ అనంతరం స్వామివారికి పంచామృతాభిషేకం, దత్త హోమం, ఏకాదశ రుద్రాభిషేకం, దత్త ఆవాహనం మరియు పూర్ణాహుతి, సాయంత్రం ఉయ్యాల సేవ స్వామి వారికి "సర్వ పుష్పార్చన" పాదగయా క్షేత్ర వంశపారంపర్య అర్చకులచే నిర్వహించబడింది. ఈ పై కార్యక్రమాలలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ స్థాయిలో గంజాయి గంజాయిని ధ్వంసం చేసిన పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

- జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న 594.844 కిలోల గంజాయిని ధ్వంసం చేసిన పశ్చిమగోదావరి జిల్లా పోలీసు యంత్రాంగం
- భారీ స్థాయిలో గంజాయి పట్టుబడటానికి కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ



**ప్రజాభూమి క్రైమ్ ప్రతినిధి – ప. గో జిల్లా**

జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు కాబడిన 21 కేసులలో స్వాధీనం చేసుకున్న మొత్తం 594.844 కిలోల గంజాయిని, ఈరోజు గుంటూరు జిల్లా, ఎడ్లపాడు మండలం, కొండవీడు గ్రామ పరిధిలో గల జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ వద్ద ధ్వంసం చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., ఛైర్మన్‌గా, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ వి. భీమారావు, నరసాపురం డీఎస్పీ జి. శ్రీ వేద సభ్యులుగా వున్న "డ్రగ్ డిస్పోజల్ కమిటీ" మరియు మధ్యవర్తుల ఆధ్వర్యంలో ఈ భారీ స్థాయి గంజాయి ధ్వంసం ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ధ్వంసం చేయబడిన గంజాయిని ముందుగా, నిన్నటి దినం అనగా డిసెంబర్ 3న మధ్యాహ్నం 01:30 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని రిసెప్షన్ హాలు యందు మధ్యవర్తుల సమక్షంలో కేసుల వారీగా తూకం వేసి పరిశీలించడం జరిగింది. ఈ ప్రక్రియలో మొత్తం 21 కేసులలోని 594.844 కిలోల గంజాయిని ప్రత్యేక కవర్లు, సంచులలో పెట్టి, వాటికి లక్క సీలు వేయడం జరిగింది. ఈ సీలు వేసిన గంజాయి సంచులను పకడ్బంది పోలీసు బందోబస్త్ మధ్య గుంటూరు తరలించడమైనది. ఈరోజు ఉదయం పోలీస్ బస్సులోని గంజాయి సీలును తీసి, గుంటూరు జిల్లా, ఎడ్లపాడు మండలం, కొండవీడు గ్రామ పరిధిలో గల జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ వారి రెండవ బాయిలర్‌లో వేసి ధ్వంసం చేయడం జరిగింది. ఈ మొత్తం ప్రక్రియను వీడియో మరియు ఫోటోగ్రఫీ ద్వారా నమోదు చేయడం జరిగింది. నిర్వహిన సహకరించిన జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కంపెనీ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ ఎం.వి.చారి, కంపెనీ సిబ్బందికి, ఈగల్, ఎక్సైజ్, రెవెన్యూ, ఫైర్, వైద్య అంబులెన్స్, పొల్యూషన్ బోర్డు అధికారులకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, వారితో పాటు జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, నర్సాపురం డీఎస్పీ జి. శ్రీవేద, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, భీమవర టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి. కాళీ చరణ్, ఈగల్ ఇన్స్పెక్టర్ ఎం.రవీంద్ర, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ. స్వరాజ్య లక్ష్మి , డి.సి.ఆర్.బి ఎస్సై విక్రమ్, రెవెన్యూ అధికారులు, జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కంపెనీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ ను వినియోగించూసుకోవాలి

## అక్రమ నిర్మాణదారులకు ఆర్.ఎం.సి.హెచ్చరిక



**ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

ప్రభుత్వం వారు కల్పించిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (BPS–2025) అవకాశాన్ని వినియోగించుకొనవలని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. రాజమహేంద్రవరం నగరంలో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలు మరియు భవన నిర్మాణ అనుమతులను అతిక్రమించి నిర్మాణం చేసిన భవన యజమానులందరికీ నగరపాలక సంస్థ వారి విజ్ఞప్తి. లేనియెడల భవన యజమానులపై చట్టం ప్రకారం అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలు తీసుకోబడును. గురువారం ఉదయం మోరంపూడి జంక్షన్ వద్ద ఒక అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయటం జరిగింది. నగర శ్రేయస్సు, ప్రజల భద్రత మరియు ప్రణాళికాబద్ధమైన నగరాభివృద్ధికి విఘాతం కలిగించే నిర్మాణాలపై కార్పొరేషన్ ఉక్కుపాదం మోపనుంది.

# ప్రజాభూమి

జనరల్ 17

శుక్రవారం 05 ,డిసెంబర్ 2025


## సైదాపురంలో పొంగిపొర్లుతున్న వాగులు...నిలిచిపోయిన రాపోకలు...



**పొదలకూరు –సైదాపురం –గూడూరు నిలిచిన రాకపోకలు**

**60 టీఎంసీల నీటి సామర్థ్యంను దాటిన కండలేరు జలాశయం**

**కండలేరు జలాశయం నుండి కిన్నెరు వాగు కి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన అధికారులు**

**రోడ్డుపై ఉప్పొంగుతున్న కిన్నెరు,కుంటి,మారేడు వాగులు**

**ప్రజాభూమి ప్రతినిధి –సైదాపురం**

మండలం పరిధిలో దిత్వా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఇందులో భాగంగా ఊటుకూరు వద్ద మారాడు వాగు,అనంతమడుగు– పాలూరు మధ్యగల కుంటి కాలువ, పిన్నేరు వాగు నీటి ప్రవాహం ఎక్కువ గా ఉండడంతో రహదారిపై నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో పాటుగా కండలేరు జలాశయం నీటిమట్టం 60 టీఎంసీలు సామర్థ్యంను టడంతో ఇన్ఫో ఎక్కువగా ఉన్నందున పిన్నేరు వాగుకు 2000 క్యూసెక్కుల నీటిని గురువారం అధికారులు విడుదల చేయడంతో పిన్నేరు వాగు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున పోలీస్,రెవిన్యూ,ఇతర శాఖల అధికారులు పలు శాఖల అధికారులు రోడ్లను నిర్బంధించి. భద్రత దృశ్య సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో పొదలకూరు–సైదాపురం–గూడూరు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా ఎస్.ఐ కాంతి కుమార్ మాట్లాడుతూ తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున కురుస్తున్న భారీ వర్షాల వలన మండలంలో అన్ని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి. అత్యవసరం అయితే మినహా ఇళ్లలో నుంచి బయటికి రావద్దన్నారు.అలాగే వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

## జనసేన నాయకులు అధ్వర్యంలో అన్నదానం

**ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటరూరల్**



సూళ్లూరుపేట మండలంలో దిత్య తుఫాన్ కారణంగా మన్నారుపోలూరులో చిన్న గిరిజన కాలనీ నందు ఐదు రోజుల నుంచి వర్షం కారణంగా పేదలు ఆకలితో అలమటిస్తున్నారని సమాచారం అందుకున్న జనసేన నాయకులు ఆకలి తీర్చడానికి పవన్ కళ్యాణ్ స్పూర్తితో జనసేన పార్టీ సూళ్లూరుపేట ఆధ్వర్యంలో శంకు సురేష్ సహకారంతో అన్నదాన కార్యక్రమం సుమారు 200 మంది అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శంఖు సురేష్, కయ్యాల కోటి, ఆవుల దాస్, శంఖు ఉషా, శంకు శ్రీనివాసులు, సాగి హరి,జీలగా భాస్కర్, ప్రసాద్,తెలుగుదేశం పార్టీ పిండి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు

## రాజధానిలో గవర్నర్ నివాసం లోక్ భవన్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం



**రూ.7380 కోట్ల నాబార్డు రుణ స్వీకరణకు అంగీకారం**

**తెలుగు వైభవంగా నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం**

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**


రాజధాని అమరావతిని ఓ క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కనిపంచే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సీఎం స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. సీఆర్డీఏ, ఏడీసీ ప్రతిపాదించిన కొన్ని అంశాలకు ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్ లో గవర్నర్ నివాస సముదాయం లోక్ భవన్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఏపీ జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే 2024–25 వార్షిక గణాంకాల నివేదికలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డు నుంచి రూ. 7,380 కోట్ల రుణాన్ని తీసుకునేందుకు సీఎం అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ఇ–3 సీడ్ యాక్సెస్ రహదారిని ఎన్ హెచ్ 16 జాతీయ రహదారితో అనుసంధానించేందుకు రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అథారిటి ఆమోదాన్ని తెలియచేసింది.

**తెలుగు ప్రజల ప్రాజెక్టుగా ఎన్టీఆర్ విగ్రహం**

రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్, ఎల్పీఎస్ ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో చేపట్టిన నిర్మాణాల్లో 85 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ భవనాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, జడ్జిలు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన లాంటి వేర్వేరు పనులు వేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యతపై ఎక్కడా రాజీ వద్దని తేల్చి చెప్పారు. నిర్దేశిత గడువు కంటే ముందే భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో బ్యూటిఫికేషన్ పనులు కూడా చేపట్టాలని సీఆర్డీఏను ఆదేశించారు. తెలుగు ఆత్మగౌరవానికి, వైభవానికి ప్రతీకగా నీరుకొండ వద్ద ఎన్టీఆర్ విగ్రహం నిర్మించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న వేర్వేరు ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని అన్నారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి, పొట్టిశ్రీరాములు లాంటి విశిష్ట వ్యక్తుల జీవిత విశేషాలు, రాష్ట్రానికి ఉన్న వనరులు, స్ఫూర్తిదాయక, చారిత్రక కట్టడంగా విగ్రహాన్ని నిర్మించాలన్నారు. తెలుగు ప్రజలందరి భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టాలని సీఎం సూచనలిచ్చారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు హాజరయ్యారు.

## దేదీప్యమానంగా కనక దుర్గమ్మ కలశ జ్యోతి ఊరేగింపు

**ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి**



భవానీ, భావనాగమ్యా, భవారణ్య కుఠారికా భద్రప్రియా, భద్రమూర్తిః, భక్తసౌభాగ్య దాయినీ... అని లలితా సహస్ర నామములో కీర్తించిన రీతిగా భవుడైన శివుని సతీమణి భవానీ.ఆ భవానీని ధ్యానిస్తూ, కీర్తిస్తూ, పూజిస్తూ చేసే దీక్షే భవానీ దీక్ష.ఇంద్రకీలాద్రి పై కొలువున్న దుర్గా అమ్మవారిని నియమబద్ధ దీక్షతో పూజించి, అమ్మ అనుగ్రహం పొందటానికి గానూ కంచి కామకోటి పీఠాధిపతుల ఆదేశానుసారం 1981 నుండి భవానీ దీక్షలు ప్రారంభం కాగా మొదటిసారి కలశ జ్యోతి ఊరేగింపు ప్రారంభం అయింది 1981 లోనే. ఈరోజు జరిగిన జ్యోతి ఊరేగింపు 44వదని ఆలయ పండితులు పేర్కొన్నారు.ఆనవాయితి ప్రకారం సత్యనారాయణపురం రామకోటి ప్రాంగణం నుండి సాయంత్రం 6 గంటలకు దేవస్థానం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆది దంపతులు ప్రత్యేకంగా అలంకరించిన రథం పై అధిరోహించగా,ఊరేగిం పులో సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమా మహేశ్వర రావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వి. కె. శీనా నాయక్, ధర్మకర్తలమండలి సభ్యులు బడేటి ధర్మారావు, పి. రాఘవ రాజు, గూడపాటి సరోజినీ దేవి, అవ్వారు శ్రీనివాసరావు, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకర బాబు, ఆలయఅర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.ధర్మ ప్రచార కార్యక్రమములైన కోలాటాలు,నృత్యాలు వంటి సంప్రదాయ కళాకారుల ప్రదర్శనల మధ్య వివిధ ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా విచ్చేసిన భవానీ భక్తులు కలశ జ్యోతులను చేత పట్టుకొని జై జై దుర్గా నామ స్మరణతో ముందుకు సాగారు.భక్తులు తెచ్చిన జ్యోతులను అమ్మవారి ఆలయప్రాంగణంలో ఉంచి, అందరికి ఉచిత దర్శనం, ప్రసాదం అందిస్తున్నట్లు ఆలయ ఈవో శీనానాయక్ తెలిపారు.





## జోరు వానలో భారీ ర్యాలీ

**తిరుపతి జిల్లా వద్దు...నెల్లూరు జిల్లా ముద్దు...**

**స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజానీకం**

**ఉరకలేస్తున్న యువత ఉత్సాహం**

**ప్రజాభూమి ప్రతినిధి–రాపూరు**

మండల కేంద్రం లో ప్రజలు అందరూ కలిసి సిద్ధలయ్య దేవాలయం సెంటర్ నుండి తహసిల్దార్ వరకు ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల ప్రజలు రాపూరు పట్టణ ప్రజలు ప్రజాసంఘాలు పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు దుకాణాదారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి ర్యాలీ కదిలి వచ్చారు.ముఖ్యంగా రాపూరు మండల ప్రజలు మాట్లాడుతూ రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలు అక్కడి నుండి తిరుపతి సుమారు 100 కిలోమీటర్ల పై ఉంటుందని అవసరాల రీత్యా కలెక్టర్ ఆఫీసు గానీ ఎస్పి ఆఫీస్ కి గాని వెళ్లాల్సివస్తే ప్రయాణం చాలా కష్టమవుతుందని అదే కాకుండా ఇక్కడ కండలేరు డ్యాము పెంచలకోన పుణ్యక్షేత్రం ఉన్నందునా రాబోయే తరాలకు నీటి సరఫరాల కొరకు మరియు రెవెన్యూ పరమైన సమస్యలు కూడా తలెత్తుతాయని ఇక్కడి యువత మండలానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు తెలియజేశారు.రాపూరు కలువాయి సైదాపురం మండలాలను గతంలో ఉన్న విధంగానే యధావిధిగా నెల్లూరు జిల్లాలోనే ఉండేలా చూడాలని కోరారు.ప్రభుత్వం ప్రజా పాలనకై ప్రజల అభిప్రాయాన్ని కూడా పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు. తదుపరి తహసిల్దార్ నరసింహా కి వినతి పత్రం అందజేశారు.

## లోతట్టు ప్రాంతాలు పరిశీలన చెన్ను అశోక్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు**



:మండల పరిధిలో దిత్వా తుఫాను ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నందున ప్రాంతాలలో గురువారం వాగులలు, కాలువలతో పాటుగా లోతట్టు ప్రాంత వాసులను,వారి పరిస్థితిలను వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను,నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగింపు చర్యలపై తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి జోరు వానలో పలుచోట్ల పరిశీలించారు.

## చిట్టమూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

**మండల పార్టీ అధ్యక్షులు ఘనపర్తి కిషోర్ నాయుడు**

**ప్రజా భూమి ప్రతినిధి – చిట్టమూరు**



దిత్వా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలు దృష్ట్యా కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చిట్టమూరు మండలం లో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పర్యటించారు.ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ దిత్వ తుఫాను ప్రభావంతో చిట్టమూరు మండలంలో అధిక వర్షపాతం నమోదయిందని మండలంలోని మొలకలపూడి రోడ్, మల్లాం టు నాయుడుపేట రొయ్యల వాగు,తడిమేడు, కొగిలి కాలుజును పరిశీలించారు.ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని చూసించారు. అదేవిధంగా మండలంలో ఎటువంటి సమస్యలుకంట్రోల్ రూమ్ నెంబర్ కు తలెత్తిన వెంటనే మండల కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ కు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ మల్లి నరేష్, ఆర్ అండ్ బి ఏ ఈ, ఎంపీడీవో ఉమ మహేశ్వరావు, మండల పార్ట్ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, చిన్నరావు, జనార్దన్ రెడ్డి, సునిల్ రెడ్డి, ఎస్సై చిన్న బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ డే "మిడ్ డే మీల్స్" సిబ్బందికి భారం కాకూడదు సిపిఎం

**ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం**






రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్న టీచర్స్, పేరెంట్స్, స్టూడెంట్స్ తో సంయుక్త%శీ% గానిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే సందర్భంగా మధ్యాహ్నం భోజనం వంట కార్మికులకు భారం కాకూడదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు %ఐ% సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని 7 మండలాల్లో ఉన్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఇప్పటికే మధ్యాహ్న భోజన కార్మికులకు మెనూ బాగా ఉండాలని రోజు వండే దానికంటే అదనంగా స్వీట్లు ఆకుకూరలు గుడ్డు అదనంగా పప్పు వేసి చక్కగా రుచిగా వండి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని, ఖర్చు మీరే భరించుకోవాలని హుకుం జారీ చేయడం దారుణమన్నారు. ఇప్పటికే మధ్యాహ్నం భోజనం కార్మికులు తమ సొంత నిధుల నుండి అప్పో,సప్పో చేసి వంట చేసి పిల్లలకు పెట్టి ప్రభుత్వం దయా దాక్షిణ్యాల మీద ఇచ్చినప్పుడు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో ప్రతి నెల తూచా తప్పకుండా వేతనాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు ఇలా మధ్యాహ్న భోజన కార్మికులపై హుకుం జారీ చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఈ అదనపు ఖర్చుకు చెల్లిస్తుందో లేదో చెప్పలేని పరిస్థితులలో మండల విద్యాశాఖ అధికారులు ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులు మాత్రం అధికారుల మెప్పు కోసం వంట బాగా వండాలి అని వారిపై ఒత్తిడి తీసుకురావడం మంచి పద్ధతి కాదు అని హితవు పలికారు. ఉపాధ్యాయులు అంతగా ఆరాటపడి బాగా వండాలి అనుకుంటే వారి సొంత డబ్బులు వెచ్చించి మంచి వంటలు చేయించి తదుపరి ప్రభుత్వం ఇచ్చిన తర్వాత వారు తీసుకోవడం మంచిదని జనార్ధన్ తెలిపారు. వేలల్లో జీతాలు తీసుకునే ఉపాధ్యాయులు, ఎప్పుడో ప్రభుత్వం దయ తలసి వంట వారికి వండిన ఆహార పదార్థాలకు బిల్లులు కానీ వారి వేతనాలు కానీ చెల్లించినప్పుడు తీసుకుంటున్న తరుణంలో ఇలా ఉపాధ్యాయులు వారిపై ఒత్తిడి తీసుకురావడం మంచిది కాదని జనార్ధన్ తెలిపారు.ఎక్కడైనా బలవంతంగా ఉపాధ్యాయులు ఒత్తిడి తీసుకువస్తే జిల్లా కలెక్టర్ ,డీఈవో, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి పైన తగు చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని ఈ సందర్భంగా తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లైవ్‌స్ట్రీమ్

**వీడియో కాన్ఫరెన్స్ అధికారులతో సమీక్ష సమావేశం**

**ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ**



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలోని మండల మీటింగ్ హాల్ లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి లైవ్ స్ట్రీమ్ ద్వారా ప్రజా పరిపాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విభాగాధిపతులు, తహసిల్దార్ శ్రీదేవి, ఎంఈఓలు, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, పంచాయతీ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై నేరుగా అధికారులతో మాట్లాడి ప్రజలకు చేరవలసిన సేవల పై స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. మండలంలో జరుగుతున్న సంక్షేమ పథకాల పురోగతిపై వివరాలు వెల్లడిస్తూ.. లబ్ధిదారులకు ప్రయోజనాలు ఎలాంటి అంతరాయం లేకుండా చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు తమ తమ విభాగాల పనితీరును సమగ్రంగా వివరించారు. ప్రత్యేకంగా విద్య, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, మౌలిక వసతులపై తీసుకుంటున్న చర్యలను డిప్యూటీ సీఎం సమీక్షిస్తూ పథకాల అమలు వేగం పెంచాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉందని పారదర్శకతతో పనిచేస్తామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.

## లోతట్టు ప్రాంతాలు పరిశీలన అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు

**ప్రజాభూమిప్రతినిధి – సైదాపురం**



మండల పరిధిలో దిత్వా తుఫాను ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నందున ప్రాంతాలలో గురువారం లోతట్టు ప్రాంత వాసులను,వారి పరిస్థితిలను వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను,నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగింపు చర్యలపై సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు జోరు వానలో పలుచోట్ల పరిశీలించారు

## రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ కాపాడటంలో మంత్రి సుభాష్ వైఫల్యం



**ప్రజల విన్నపాలను ప్రభుత్వానికి వినిపిస్తాం**

**ఈనెల 12న సంతకాల సేకరణ.**

**వైఎస్ఆర్ సీపీ కోఆ ర్డినేటర్ సూర్యప్రకాశ్.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

కూటమి ప్రభుత్వం చేస్తున్న జిల్లాల పునర్విభజనతో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ పూర్తిగా కనుమరుగు అయ్యే అవకాశలు కళ్లేదుటే కనిపిస్తున్నా స్థానిక రాష్ట్ర మంత్రి సుభాష్‌కు కనీసం సీమ కుట్టినట్లు కూడా లేదని, రెవిన్యూ డివిజన్‌ను యధాతథంగా ఉండే ప్రయత్నం కూడా చేయకుండా దున్నపోతు మీద వర్షం కురిసినట్లు వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని వైఎస్ఆర్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ విమర్శించారు. పట్టణంలోని గాంధీపేటలో గురువారం పార్టీకార్యాలయంలో నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. పక్కన ఉన్న మండపేట నియోజకవర్గంలోని టీడీపీకి చెందిన ఎమ్మెల్యే ఆయన నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లి దానికి సానుకూల నిర్ణయాన్ని ప్రభుత్వం వద్ద నుంచి ప్రకటించుకునే విధంగా సఫలీకృతం అయ్యారని, కానీ రామచంద్రపురం నియోజకవర్గంలో తనను గెలిపించిన ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ వారి ఆంక్షాలకు వ్యతిరేకంగా మంత్రి సుభాస్ ఉన్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే మంత్రిమండలిలో ఉన్న మంత్రి సుభాష్ రెవిన్యూ డివిజన్‌ను కాపాడటంతో ఎందుకు నోరు మెదపటంలేదన్నారు. ఇప్పటివరకు ఆయన అభిప్రాయాన్ని ప్రభుత్వానికి గాని ఇటు ప్రజలకు గానీ చెప్పకుండా మౌనంగా ఉండటం దారుణమన్నారు. మండపేట నియోజకవర్గంలో రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట మండలాలు రాజమండ్రి డివిజన్‌లో విలీనం అయితే రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ కేవలం రెండు మండలాలకే పరిమితం అవుతుందని దీంతో రెవిన్యూ డివిజన్‌ను కూడా ఎత్తివేసే పరిస్థితి వస్తుందన్నారు. మండపేట నియోజకవర్గంలోని మూడు మండలాలను రాజమండ్రి రెవిన్యూ డివిజన్‌లో కలుపుతూ ప్రభుత్వం కేవలం గెజిట్ నోటిఫికేషన్‌ను మాత్రమే విడుదలచేసిందన్నారు. ఈనెల 30 వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న సమయంలో ప్రజల తరుపున ప్రతిపక్ష హోదాలో వైఎస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే ప్రజలనుసమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా ఉండటం నియోజకవర్గ దౌర్భాగ్యమన్నారు.రెవిన్యూ డివిజన్‌ను కాపాడేందుకు ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి విన్నినవించేందుకు ప్రజల వద్ద నుంచి విన్నపాలను స్వీకరించి ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. అందులో భాగంగా ఈనెల 12వ తేదీన పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద రెవిన్యూ డివిజన్‌ను యధాతథంగా ఉంచాలని ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూర్యప్రకాశ్ ప్రకటించారు. దీనికి నియోజకవర్గంలోని మేధావులు, ప్రజలు, రైతులు, విద్యార్థులు ప్రతీ ఒక్కరూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్‌ను యధతథంగా ఉంచాలని కోరుతూ సంతకాలు చేసి తమ మద్దతును తెలపాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి వనుము సుబ్బారావు, మండల కన్వీనర్లు పోలినాటి వరప్రసాద్, పెట్టా శ్రీను, పిల్లి కృష్ణమూర్తి, పట్టణ కన్వీనర్ గాదం శెట్టి శ్రీధర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీలు అంబటి భవానీ మరియు పంపన నాగమణి సుబ్బారావు, వైస్ ఎంపీపీ శాఖా బాబి, ,వాసంశెట్టి శ్యామ్ , సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు నియోజకవర్గంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్–టీచర్ సమావేశాలు

**– డి ఈ వో వాసు దేవరావు**

**రాజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

తూర్పు గోదావరి జిల్లాలో డిసెంబర్ 5 వ తేదీ శుక్రవారం రోజున మెగా పేరెంట్%–%టీచర్ మీటింగ్‌ను విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లూ జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె వాసు దేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. జిల్లాలో 7నియోజక వర్గాలు, 02 రెవెన్యూ డివిజన్లు, 19 మండలాల్లో కలిపి 1,570 పాఠశాలల్లో ఈ సమావేశాలు జరుగు తున్నాయన్నారు. వీటిలో 984 ప్రభుత్వ పాఠశాలలు , 586 ప్రైవేట్ పాఠశాలలు లలో 2,37,754 మంది విద్యార్థులతో, వారి తల్లితండ్రుల, సంరక్షకుల తో కలిసి మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు %–% 93,399, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు %–% 1,44,355 మంది పాల్గొన నున్నారన్నారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వ్యక్తిగత వికాసం పట్ల తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ సమావేశాలను చేపట్టినట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె. వాసు దేవరావు తెలిపారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ, విద్యార్థుల ప్రదర్శనలు, వ్యక్తిగత అంచనాలు, పాఠశాల%–%సమాజ అనుసంధానాన్ని బలోపేతం చేసే అంశాలతో కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, %ూవీజ% సభ్యులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## భూసారాన్ని బట్టి ఎరువులు వాడండి... నేల ఆరోగ్యాన్ని కాపాడండి

**డాక్టర్ సౌభాగ్య లక్ష్మి**

**ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం**



రైతులందరూ భూసార పరీక్షలు చేసుకొని భూ సారాన్ని ఆధారంగా తీసుకొని తగిన మోతాదులోనే పంట సాగుకు ఎరువులు వాడుకొని నేల ఆరోగ్యాన్ని కాపాడండని జిల్లా వరలకేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి అన్నారు. గురువారం రామచంద్రాపురం మండలంలోని సొరకాయలపాళ్యం రైతు సేవా కేంద్రంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తద్వారా ఆహార భద్రత, ఆరోగ్య భద్రత పొందపచ్చన్నారు. వ్యవసాయ అధికారిణి మమత మాట్లాడుతూ రైతులందరూ తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకుని భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని కోరారు. ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువులను వాడాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం వ్యవసాయ అధికారులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

**ప్రజాభూమి ప్రతినిధి విజయపురం**



మండలంలోని జగన్నాథపురం అంగన్వాడీ కేంద్రాన్ని నగరి ఆర్డీవో అనుపమ శుక్రవారం పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని కాలసిన మౌఖిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, కరెంటు, మరుగుదొ డ్ల వంటి అంశాలను ప్రభుత్వానికి నివేధిక సమర్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, అంగన్వాడీ కార్యకర్త చాముండేశ్వరి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు